చెన్నుపాటి స్మారకసంచిక

# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 3 ★ సంచిక 12 డిసెంబరు, 1977



'ఓ అమరజీవీ.....చెన్నుపాటి!
అమలాశయ ఘనాపాటీ!
ఆదర్శనేతా....ఆశాజ్యోతీ
నీ ఆశయసాధనలో
నీవు తీర్చిన బాటలో
నీ అడుగుజాడలో....వడివడిగా
తడబడకుండా నడుస్తామని
ఉక్కుపిడికిలి బిగిస్తున్నాము!
చెక్కుచెదరని ప్రతిన చేస్తున్నాము!!!

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార ప

*The ... ational Mont*

పాఠక

## ఉత్తరాలు

## ఒకవైపు టార్గెట్ల బెదిరింపు.. మరొకవైపు గురుపూజా టిక్కెట్లు!

మహబూబ్‌నగర్ జిల్లాలో పబ్లిక్ పరీక్షఫలితాలకు ఉపాధ్యాయుల్ని బాధ్యుల్నిగాచేసి, టార్గెట్లు నిర్ణయించి. ఈయేడు వాటిని చేరుకోలేకపోతే ప్రధానోపాధ్యాయుల, ఆయా సబ్జక్టు టీచర్ల ఇంక్రిమెంట్లు కట్‌చేస్తామనీ, వచ్చేసంవత్సరం మరింత తక్కువ ఫలితాలు వస్తే సస్పెండు చేస్తామని విద్యాసంబంధ అధికారులు ... నిర్ణయించారు. మరోవైపు పాఠశాలల పనివేళలు ... పౌరుగూళ్ళకు పోవుటకు విద్యార్థులు ... ఇంకోవైపు 'తద్దినం' కొనితెచ్చుకున్నట్లు ఉపాధ్యాయు... ...ది టిక్కెట్లు అంటగట్టి, వాటిని అమ్మి డబ్బు పంపాలనీ, ...తే చెక్కులు ఆపివేస్తామని ఆదేశాలు పంపుతున్నారు. పరీక్షా ఫలితాలకు కేవలం ఉపాధ్యాయులే ఎలా బాధ్యులౌతారో... అలానే ...బలవంతంగా టిక్కెట్లు అంటగట్టటంవలన సమాజంలో వారి ... ఏమవుతుందో ఆలోచించకుండా ఈవిధమైన ఆర్డర్లు జారీ ...టం విద్యాభివృద్ధికి దోహదపడదని వాటిని వెంటనే ఉపసంహరించి ప్రశాంత పరిస్థితి కల్పించవలసిందిగా అధికారుల్ని కోరుతున్నాను.

— డి. వెంకటరెడ్డి, శక్రటరీ
కొల్లాపూర్ శాఖ, మహబూబ్‌నగర్ జిల్లా.

## చచ్చిపోయిన తర్వాతా ఎరియర్సువచ్చేది? పల్లపట్ల సమితిలో రిటైర్డు టీచర్ల గోడు

గుంటూరుజిల్లా, పల్లపట్ల సమితిలో టీచర్లకు జి.ఓ ఎం.ఎస్. 11 తేది 24-6-59 ప్రకారం రావలసిన ఫిక్సేషన్ ఎరియర్సు 1-58 నుండి 31-3-68వరకు ప్రభుత్వ షేరు తాలూకు ఎరియర్సు ... లక్షరవై ఒక్క వేల రూపాయలు రావలసియున్నది. ...68 నుండి 1976 మే నెలవరకు మాత్రం యల్. యఫ్. ...లున్నవారు ఇవ్వవలసిన భాగం ఇచ్చారు. అప్పటినుండి ... విడుదలకాలేదు. ఆ గ్రాంట్సుకొరకు యల్.యఫ్. ఆఫీసు ...డి.పి ఐ.గార్కి రిపోర్టుకూడా ఇంతవరకు పోలేదని తెలుస్తు... ఆ రికార్డు ప్రతి ఆఫీసులోను నెలలతరబడి నిల్వ ఉంటూ... ఆ ఎరియర్సుకు చెందిన 240 మందిలో దాదాపు 60మంది ... దయనీయ స్థితిలోఉన్నారు. తాము బ్రతికి ఉండగా ... అందుకోగలమా అని నిరాశ నిస్పృహలపాలై దిక్కుతోచలేక ఉన్నారు. 77 జూన్‌నెలలో వారిలో కొందరు కలెక్టరు ...పోస్టులో అర్జీకూడా పంపుకొన్నారు. కాని ఎట్టిజవాబు ... ...ఎల్.యఫ్. ఎగ్జామినర్ ఆ... ...కు ఎస్.ఆర్ ...ఓ గార్కి ఆపిగేరట, 1-4-68 ... ఎరియర్సు

కరీటి సందర్భంలో ఒకసారి ఆడిట్ జరిగింది. మళ్ళీ ఇదిఎందుకో? తాత్సారంకోసంతప్ప దీనికి మరే కారణం కనిపించటంలేదు. కాన ఇప్పటికైనా అధికారులు పూనుకొని దయనీయస్థితిలోవున్న అభాగ్య ఉపాధ్యాయులకు వెంటనే పై ఎరియర్సు ఇప్పించి వారి జీవితం ప్రశాంతంగా నడుపుటకు తోడ్పడగోరుచున్నాను.

— కె. వి. యస్. పి. రావు, రిటైర్డుటీచరు,
పల్లపట్లసమితి.

## హిందీ ట్రయినింగా? లేక ఇంగ్లీషు ట్రయినింగా? ఆంధ్రప్రదేశ్‌లో హిందీ లెక్చరర్లే కరువయ్యారా?

నెల్లూరులోవున్న గవర్నమెంటు సీనియర్ హిందీ పండిట్స్ ట్రయినింగు కాలేజీలో వుండవలసిన ఉపాధ్యాయుల సంఖ్య ఆయిదు. కానీ కాలేజీ ప్రారంభించినప్పటినుండి 1975-76 విద్యా సంవత్సరమువరకు ఇద్దరు అధ్యాపకులు పని చేయుచుండిరి. 1976-77 విద్యాసంవత్సరమునకు కేవలం ఒక్క హిందీ అధ్యాపకులే మొత్తం సబ్జక్టులు బోధించారు కానీ ఈ విద్యాసంవత్సరమునకు ఆ ఒక్కరుకూడాలేరు. కాలేజీ ఆగస్టు నెలలో ప్రారంభమై 44 విద్యార్థులను చేర్చుకొన్నారు. కాలేజీ ప్రారంభమయిననాటి నుండి బి.యిడి. కాలేజి ఉపాధ్యాయులను వీరి తరగతులకు పంపుచున్నారు. వారు ఫిలాసఫి, సైకాలజి మొదలైన సబ్జక్టులను ఇంగ్లీషులో బోధిస్తున్నారు. ఇంగ్లీషులో నోట్సు చెప్తున్నారు. మొదటి నుండి హిందీ చదివి. హిందీ పండిట్స్ శిక్షణ కొరకు వచ్చిన ఈ విద్యార్థులు రేపు హిందీ మాష్టర్లవుతారో లేక ఇంగ్లీషు మాష్టర్లవుతారో పాపం ఆ విద్యార్థులకే తెలియటం లేదు. ఈవిధంగా శిక్షణపొందిన వీరు రేపు పబ్లిక్ పరీక్షలలో హిందీలోవ్రాసి ఉత్తీర్ణులవమంటే ఎలా కాగలరు? కాన ఇకనైనా ప్రభుత్వమువారు సదరు కాలేజీ ప్రిన్సిపాల్‌గారు వెంటనే తగు శ్రద్ధవహించి హిందీ అధ్యాపకులను నియమించి హిందీపండిట్స్ శిక్షణ విద్యార్థులకు తగు న్యాయం చేకూర్చగలరని కోరుచున్నాను.

— షేక్ సాహెబ్, కార్యదర్శి
ఉపాధ్యాయసంఘం, కోట.

---

## చిత్తూరు సమితి కార్యవర్గం

అధ్యక్షులు శ్రీ జె కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సర్వశ్రీ కె మునిరత్నం, బి. కృష్ణయ్య, యమ్ సుబ్రహ్మణ్యం, కె. రామకృష్ణగార్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుస్వామినాయుడు, కార్యదర్శులు సర్వశ్రీ పి. బాలాజీ కె. చిన్నప్పాచారి, కె. సత్యమూర్తి, కె. తులసిరామిరెడ్డిగార్లు, ట్రెజరరు పి మునిరత్నం నాయుడు, కార్యవర్గసభ్యులుగా సర్వశ్రీ కె. పీరాస్వామి, ఆర్. కేశవులు, యమ్. గోవర్ధనం, కె. లక్ష్మీనరసింహమూర్తి, పి. గోపాలమొండాడి, బి. దిక్స్తినాథన్, ఆర్. దొరస్వామి, ఐ. శ్రీరాములు రెడ్డి, ఓ. యమ్. ... పేరన్, యమ్. రామయ్య, సి.యమ్.ఇస్మాయిల్ ఖాన్, యస్. లీలావతమ్మ, యస్. ...

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly " 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 డిశంబరు 1977 సంచిక 12

## సంపాదకీయం

# అమరజీవి లక్ష్మయ్య

ఉపాధ్యాయులు సంఘం పెట్టుకోటానికి వీలు లేని రోజులవి. సరయిన జీతాలుగాని, టైమ్ స్కేలుగాని లేక ఉపాధ్యాయులు దుర్భర జీవితం గడుపుతున్న దినాలవి.

రిటైరైన తర్వాత పెన్షన్‌కూడా లేక, దిక్కులేని దీనులుగా కాలం గడుపుతున్న సమయమది.

—ఈ గాథలు, బాధలు హృదయాన్ని కలచి వేయగా, అకుంఠిత దీక్షతో అధ్యాపకులకు అండగా నిల్చి, వారిని సమీకరించి మహోద్యమాన్ని నిర్మించి సంఘానికి అధ్యక్షుడుగా సమాజానికి మార్గదర్శకుడుగా నిల్చి, నిర్విరామ కృషిచేసిన మానవతావాది అమరజీవి శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య.

సమస్యల పరిష్కారంలో సవ్యసాచిలా, నిరంకుశ లంచగొండి ఉద్యోగుల నెదిరించు వజ్రాయుధంగా పనిచేసి, అనేక ఉద్యమాలు నడిపి ఉపాధ్యాయుల జీతాల పెంపు, హక్కుల రక్షణ, సంక్షేమం ఎన్నోమరెన్నో సాధించిన ధన్యజీవి ఆయన.

1907 లో జన్మించి, 1942 లో ఉద్యమంలో అడుగిడి, 1947లో రాష్ట్రవ్యాపిత సంఘం నిర్మించి, 1948 లో పత్రిక స్థాపించి, 1962 లో శాసనమండలి సభ్యుడిగా ఉండి, ఏమి చేసినా... ఎందున్నా సదా టీచర్ల సంక్షేమమే కోరిన మేటి చెన్నుపాటి!

నిరంతర సేవ, నిర్విరామకృషిలో ఆరోగ్యం దెబ్బతిన్నా, ఉద్యమంలో ఎడాపెడా ధోకాలు ఎదురైనా, నమ్మిన ఆశయానికి చివరిదాకా నిల్చి 1968 డిశంబరు 9న సంఘ కార్యాలయంలో కన్నుమూసిన అమరజీవి ఆయన.

ఆయన పేరు తలవని ఉపాధ్యాయుడు లేడు. ఆయన ఆశయాల్ని జపించని నాయకుడు లేడు. కాని ఉద్యమానికే సమస్తం అర్పించిన ఆ మహనీయుని పేరిట ఒక పవిత్ర చిహ్నం లేకపోవటం ఉపాధ్యాయ లోకానికే చిన్నతనం!

అందుకని ఈ వర్ధంతి సందర్భంగా ఆలోటు తీర్చి చెన్నుపాటి పేర విజయవాడలో స్మారక భవనం నిర్మించాలని యు. టి. యఫ్. ప్రతినబూనింది. ఖమ్మం మహాసభల్లో వేలాది ప్రతినిధులు దానికై కంకణధారు లయ్యారు. దానిని ప్రోద్బల పరుస్తూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ వర్గమంతా శక్తియుక్తులా విరాళాలిచ్చి స్మారకభవన నిర్మాణానికి తోడ్పడ వలసిందిగా వర్ధంతి సభల్లో పాల్గొని చెన్నుపాటి మహదాశయాలకు పునరంకితం కావలసిందిగా ఈ సందర్భంలో ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాం.

# వారసులం!

**—శ్రీ పి. శ్రీరాములు, పొట్టిపాడు**

అమరజీవి! చెన్నుపాటి!
అవని నీ కెవ్వరు సాటి?
మనిషికి మనిషికి మధ్య
అఘాతాలు సృష్టించే యీ వ్యవస్థలో...
చెట్టుకోకడు... పుట్టకోకడు
చెదిరి ఉన్న వ్యవస్థలో...
ఐక్యోద్యమం తప్ప రక్షింపలేదని
సంఘటిత శక్తి తప్ప శరణ్యం లేదని
ఆహరహం పాటుబడ్డావు నీవు!
ఆత్మతేజం గలిగించావు నీవు!
ఆ ప్రాంతం యీ ప్రాంతం అనే భావన
ఆనాడూ... యేనాడూ నీకు లేవు
నీ మార్గమే మా మార్గం!
నీ వారసత్వమే మా దుర్గం!
నీ దారే... మా దారి! రాదారి! వెలుగు దారి!

**డిసెంబరు 9 నుండి 18 వరకు**
**చెన్నుపాటి వర్ధంతి సభలు**
**దిగ్విజయం చేయండి**

# అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య

ఆది 1968 డిశంబరు 9

బడుగు బడిపంతుళ్ళ ఆశాజ్యోతి అస్తమించిన రోజది

తెలుగునాట ఉపాధ్యాయ ఉద్యమం ఓ ఆదర్శనేతను కోల్పోయిన రోజది.

ఎవరా ఆశాజ్యోతి ? ఎవరా ఆదర్శనేత ?

ఆయనే కీ.శే. చెన్నుపాటి లక్ష్మయ్య.

'ఉపాధ్యాయ' లక్ష్మయ్య !

'ఉద్యమ పితామహ' లక్ష్మయ్య !

కష్టాలకు జంకక, నష్టాలకు వదలిపోక, నమ్మిన విశ్వాసాన్ని తుదిశ్వాసదాకా ఆచరణలో పెట్టిన ధైర్య స్థైర్యాల చరిత్రే శ్రీ చెన్నుపాటి చరిత్ర.

ఒక్కమాటలో చెప్పాలంటే చెన్నుపాటిచరిత్ర ఉద్యమ చరిత్ర ! పీడితోపాధ్యాయుల్ల పెన్నిధి చరిత్ర!

అందుకే ఆయన 9వ వర్ధంతి సందర్భాన యు.టి.యఫ్. తరపున రాష్ట్ర వ్యాప్తంగా డిశంబరు 9 నుండి పదిరోజులపాటు వర్ధంతి సభలు జరుపుకొంటున్నాం. మన ప్రియతమ నాయకుని స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. చిరస్మరణీయంగా ఆయన పేర స్మారక భవన నిర్మాణానికి పూనుకొంటున్నాం.

• • • •

## ఉద్యమ బీజాలు

శ్రీ లక్ష్మయ్యగారిది గుంటూరుజిల్లా, నరసరావుపేట తాలూకా వేలూరు గ్రామం. జననం 1910.

పేద రైతుకుటుంబంలోపుట్టి స్వగ్రామంలోనే జిల్లాబోర్డు ప్రాథమికోపాధ్యాయుడుగా జీవితం ప్రారంభించాడాయన. పరతంత్ర పాలనలో నికృష్టంగా వున్న బడుగు బడిపంతుళ్ళ బాధామయగాథలు ఆయన్ని ఉద్యమంవైపు మరల్చినయ్. ఉపాధ్యాయ సంఘంతో దగ్గర సంబంధం పెట్టుకొనేట్టు చేసినయ్.

అప్పుడు జిల్లాబోర్డు ఉపాధ్యాయ సంఘం నామమాత్రంగా వుండేది. అధికారుల కనుసన్నల్లో మెలిగే జేబుసంస్థగా వుండేది 1942 లో దానిలో బాధ్యతాయుత స్థానం స్వీకరించి దాన్ని బలీయం చేయటానికి, నిజమైన ఉపాధ్యాయ సంఘంగా రూపొందించటానికి ప్రబల ప్రయత్నం చేశాడాయన.

దాని ఫలితంగా ఉపాధ్యాయులు తమ కాళ్ళ మీద తాము నిలబడి చైతన్య పూరితులు కాసాగేరు. దానితో అధికారులకు గంగవెర్రులెత్తింది. తమ చేతుల్లో నుండి సంఘం దాటిపోతున్నకొద్దీ ఉగ్రావతారాలు ధరించారు. బెదిరింపులు అదిలింపులు ప్రారంభమైనాయి. ఒత్తిడులు ఎక్కువైనాయి.

అయినా చలించలేదు లక్ష్మయ్య పంతులు. ఇంకా ఆత్మవిశ్వాసంతో తన ప్రయత్నాన్ని ద్విగుణీకృతంచేశారు. సంఘాన్ని సమరశీల శక్తిగా రూపొందించి సమస్యలపై పోరాటాలు ప్రారంభించారు.

అది రెండో ప్రపంచయుద్ధం ముగుస్తున్న రోజులు, దేశంలో జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినయ్. చక్కెర, కిరోసిన్ మొదలైన వాటికి ప్రభుత్వం రేషనింగు ప్రవేశపెట్టింది. కాని రెవెన్యూ అధికారులు, షాపుల యజమానులు ఉపాధ్యాయులకు రేషనింగు కార్డులు, ఇవ్వటానికి నిరాకరించారు. అస్తుబిస్తు వేతనాలతో అలమటిస్తున్న ఉపాధ్యాయులు అధిక ధరలు భరించలేక చీకటిబజారులో బియ్యం కొనలేక సతమతం కాసాగేరు.

ఆ పరిస్థితులలో కార్యరంగానికురికి ఆందోళనకు నాయకత్వం వహించారు శ్రీ లక్ష్మయ్య. సభలూ ... సమావేశాలూ ... ఊరేగింపులూ ... మహజరులూ ఆందోళనను తీవ్రస్థాయికి తీసుకువెళ్ళి చివరికి విజయం సాధించారు. ఉపాధ్యాయులకుకూడా రేషనింగ్ కార్డులు వచ్చేట్టు చేశాదు. దానితో ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం కలిగింది. లక్ష్మయ్యగారిలో ఉద్యమదీక్ష ఇంకా ద్విగుణీకృతమయింది.

మళ్ళీ ఆయన ఆలోచన ప్రారంభించారు. ఒక్క తాలూకాలోనో... లేక జిల్లాలోనో ఉద్యమం పరిమితం కాగూడదు. దాన్నియావదాంధ్రకు వ్యాపింపజేయాలి. దానికి ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు.

## ఉద్యమ విస్తరణ

ఆ రోజుల్లో ఒక్కొక్క మేనేజిమెంటుకు ఒక్కొక్క ఉపాధ్యాయ సంఘం ఉండేది. ఒకే వృత్తిచేస్తూ, ఒకేరకమైన సమస్యలతో సతమతమయ్యే ఉపాధ్యాయులు అలా వివిధ సంఘాలుగా చీలిఉండటం ఉద్యమ వ్యాప్తికి ప్రధానాటంకమని ఆయన గ్రహించారు. వారినందరిని ఒకే సంఘంలోకి తెచ్చి, ఒకే బాటలోనడిపించి ఐక్యోద్యమం నిర్మించాలని ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు.

1944లో తాలూకా బోర్డు ఉపాధ్యాయసంఘాన్ని పునర్నిర్మించి దానిలో బాధ్యతాయుత స్థానాన్ని స్వీకరించారు. 1946లో రాష్ట్రస్థాయిలో వివిధ సంఘాల కార్యకర్తలసంయుక్త సమావేశం గుంటూరులో ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలోనే వివిధ మేనేజిమెంట్ల క్రిందనున్న ప్రాథమికోపాధ్యాయులందరినీ ఒకే సంఘంగా ఏర్పాటు చెయ్యాలనే చారిత్రాత్మక నిర్ణయం జరిగింది. 1947 లో రాష్ట్ర మహాసభ జరపటం, ఆ సభలో "ఆంధ్రప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్" అవతరించటం,దానికి లక్ష్మయ్యగారు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టాలు.

లక్ష్మయ్యగారు అంతటితో ఆగలేదు. సంఘాన్ని విస్తృతపరిచి పటిష్టత చేకూర్చటానికి రాష్ట్రమంతటా శ్రీకాకుళం నుండి చిత్తూరు దాకా విధివిరామం లేకుండా పర్యటించారు. నూతన కార్యకర్తల్ని ఎందరినో ప్రోత్సహించి కార్యరంగంలోకి తెచ్చారు. సమస్యలపై సంఘటిత పోరాటాల ద్వారా చైతన్యపూరితుల్ని చేశారు. ఆ సమైక్య ఉద్యమాన్ని సమన్వయపరచటానికి అప్పుడే 'ఉపాధ్యాయ' పత్రిక స్థాపింపబడింది. 1948 నుండి 1955 దాకా ఆ పత్రికకు ఆయన ప్రధాన సంపాదకుడుగా వుంటూ దానికి ఉపాధ్యాయ వాణిగా, ఉద్యమ ప్రతిబింబంగా తీర్చిదిద్దేరు.

## బాలారిష్టాలు—ప్రతిఘటన

ప్రజలు చైతన్య పూరితులౌతుంటే దోపిడీ ప్రభుత్వం ఊరుకోదు. చేతనైన ఆటంకాలన్నీ కలిగిస్తుంది. 'ఉపాధ్యాయులకు సంఘ స్వాతంత్ర్యంలేద'ని ఓ విపరీత ఉత్తర్వు జారీ చేసింది ప్రభుత్వం. దాన్ని ప్రతిఘటించి హైకోర్టుదాకా వెళ్ళి సంఘస్వాతంత్ర్య నిషేధపు ఉత్తర్వు రద్దుచేయించారు లక్ష్మయ్యగారు.

అలాగే మరోవిజయంకూడా సాధించారు. 1952లో అనాటి మద్రాసు రాష్ట్రంలో శాసన మండలి ఎన్నికలు వచ్చినయ్. ఉపాధ్యాయులకుకూడా దానిలో స్థానాలు కల్పించ బడినయ్. ఆంధ్రప్రాంతంలో లక్ష్మయ్యగారు ఉద్యమ నిర్మాత లైనా, అందరికీ పరిచితులైనా తాము నిలబడకుండా కార్య కర్తల్ని ప్రోత్సహించి నాయకత్వ స్థానాల్లోకి తెచ్చేదృష్టితో శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారిని శాసనమండలి అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించారు. కాని అప్పటి మద్రాసు ప్రభుత్వం కుంటి కాలొకటి అడ్డం పెట్టింది. 'ఉపాధ్యాయుడుగావుంటూ శాసన మండలి సభ్యత్వం స్వీకరించ వీలులేదని ఓ విడ్డూరపు ఉత్తర్వు జారీచేసింది. దాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ లక్ష్మయ్య సంఘం తరఫున అవసరమైతే రిట్ దాఖలుచేసి 'రాజ్యాంగం ప్రకారం ఉపాధ్యాయుడుగావుంటూకూడా శాసన మండలి సభ్యుడుగా ఎన్నుకోబడవచ్చు' అనేతీర్పును సాధించగలమని నోటీసు ఇచ్చి ఆ హక్కును సాధించారు.

## శాసన సభారంగం—ఉద్యమ వ్యాప్తి

ఫెడరేషన్ బలపరిచిన అభ్యర్థి సెకండరీ రంగానికి చెందినఓటర్లనుండిఎన్నుకోబడటంతో ఉద్యమం క్రమక్రమంగా ఆ రంగానికి వ్యాపించింది. దానితో ఉద్యమం మరో మలుపు తిరిగి నూతన స్థాయినందుకొంది. సెకండరీ టీచర్లకు ప్రత్యేకంగా 'ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్ (ఎ.పి.టి.యు.) ఏర్పడి పనిచేయసాగింది. ఉభయ ఉద్యమ కార్యకర్తలు సమన్వయంగా సబ్‌కమిటీ ఏర్పరచుకొని ఉద్యమ ఐక్యతను సాధించసాగేరు. దానితో ప్రాథమిక సెకండరీ రంగాల్లో కలిసికట్టుగా కృషికొనసాగింది. సభల్లో సమావేశాల్లో అంతా కలిసి మెలసి పాల్గొనే వారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ పి. శ్రీరామమూర్తి ఆ తర్వాత ఎ. పి. టి. యు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఈ స్థితిలో 1962 లో మళ్ళీ శాసన మండలి ఎన్నికలు వచ్చినయ్. ప్రధాన కార్యకర్తలు శాసనసభారంగానికి కూడా విస్తరించి పనిచేయాల్సి వచ్చింది. బయట ఉద్యమానికి తోడు శాసనమండలి రంగాన్ని ఉపయోగించుకోవాలనే నిర్ణయానికి రావటం జరిగింది. ఆ స్థితిలో ఉద్యమ అభ్యర్థులు ఎన్నికలు వచ్చిన అన్నిచోట్ల పోటీలు చేశారు. ఎక్కువ స్థానాలలో విజయాలు సాధించారు.

ప్రాథమిక ఉపాధ్యాయ రంగంలో పనిచేస్తూ కూడా శ్రీ లక్ష్మయ్య గుంటూరు జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గం అభ్యర్థిగా శాసన మండలికి సెకండరీ టీచర్ల ఓట్లతో ఎన్నికయ్యారు. ఆ సందర్భంలో ఆయన ఎందరో సెకండరీ కార్యకర్తల్ని తయారు చేశారు. అనాటి ఆయన అనుచరులైన కార్యకర్తల్లో గణనీయభాగం ఆయన నెలకొల్పిన సాంప్రదాయాన్ని కాపాడటం కోసం నేడు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో ప్రధాన భాగస్వాములుగా వుండి కృషిసాగిస్తున్నారు. అవిధంగా సెకండరీ రంగానికి విస్తరించిన ఉద్యమప్రభావం కాలేజీలకు, యూనివర్సిటీలకు వ్యాపించి ఆ రంగంలో కూడా సంఘాల స్థాపనకు, సమస్యా పరిష్కార కృషికి దోహదపడింది.

మళ్ళీ 1968 లో శాసనమండలి ఎన్నికలు వచ్చినయ్. గుంటూరు నియోజక వర్గంలో తిరిగి శ్రీ లక్ష్మయ్య ఉద్యమ అభ్యర్థిగా నిల్చారు. కాని విచ్ఛిన్నకుల సైంధవ పాత్రతో ఆయన ఓడిపోయారు. దాని నాయన చిరునవ్వుతోనే స్వీకరించారు. "పోరాట రంగంలో జయాపజయాలు సర్వ సామాన్యాలు. జయం పొందినపుడు పొంగిపోవటం, అపజయం కలిగినపుడు కృంగిపోవటం కూడని పని. గుణపాఠాలు నేర్చుకొని ఉద్యమ చైతన్యంతో ముందుకు సాగటమే మన కర్తవ్యం!" అని ఆయన చేసిన ఉద్బోధ... కర్తవ్య నిష్ఠ కార్యకర్తలందరికీ శిరోధార్యాలు.

## పదవులూ—సేవా

ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉద్యమానికి శాసన సభా రంగాన్ని తోడుచేసి అయన శాసనమండలిలో నిర్విరామకృషి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోగల ఉపాధ్యాయుల వేతనాల సవరింపుకై వివిధ సంఘాల ఐక్యకార్యాచరణ సంఘ సభ్యుడిగా ఆయన హైస్కూలు ఎలిమెంటరీ ఉపాధ్యాయుల వేతనాల పెంపుకు తీవ్రంగా కృషి చేశారు.

అఖిలభారత ఉపాధ్యాయుల సమాఖ్య సభ్యుడిగావుంటూ ఆంధ్ర అధ్యాపకుల సమస్యల్ని అఖిలభారతదృష్టికి తెచ్చేందుకు ఆయన పాటుబడ్డారు.

రాష్ట్ర సంఘం స్థాపించబడిన 1947 నుండి చనిపోయే వరకు దాదాపు 21 సం.లు ఫెడరేషన్‌కు తిరుగులేని నాయకుడిగా వుండి అధ్యక్షుడిగా ఎన్నికవుతూ అమోఘ సేవచేశారు.

## నిస్వార్థ త్యాగ జీవితం

ఆయన వుద్యమంలో చేరినతర్వాత వున్న ఉద్యోగాన్ని వదులుకొని పూర్తి కార్యకర్తగా ముందుకువచ్చారు. పిత్రార్జితమైన కొద్దిఆస్తి కూడా ఉద్యమంలో హారతికర్పూరంలా హరించుకు పోయినా ఆయన దీక్ష విడువలేదు. చివరకి తన జీవిత భాగస్వామిని జబ్బులో పడితే మందులిప్పించే తాహతు లేక ఆమెను కూడా కోల్పోయారు. ఆమె మరణించిన రోజే రాష్ట్ర కౌన్సిల్‌లో ఏ మాత్రం చలించకుండా యథా ప్రకారం పాల్గొన్నారంటే ఆయన మన స్థైర్యం ఎటువంటిదో మన కర్థమవుతుంది. అలా ఆయన జీవితం ఉద్యమంతో పెన వేసుకొని అదే సర్వస్వం అయింది.

సమైక్య ఉద్యమాన్ని కాపాడటానికి ఆయన అపార చిత్తస్థైర్యాన్ని ప్రదర్శిస్తూ వుండేవారు. సంఘసమావేశాల్లో ఉత్పన్నమైన ఎంతటి జటిల సమస్యనైనా పరిష్కరించటానికి ఆయన సూచించే సూచనలు సామాన్యంగా అందరి ఆమోదాన్ని పొందుతూ వుండేవి. ఉద్యమం నిస్తబ్దతలో వున్నప్పుడు ఆయన కార్యకర్తల్ని వుత్సాహపరుస్తూ, స్వయంగా వారిని

కలుసుకొంటూ ఆర్థిక పరిస్థితుల్ని పరామర్శిస్తూ వారి కుటుంబాల్లో కలిసిపోయి వారిని ప్రాణాధికంగా కాపాడుకునేవారు. ఉద్యమం సజీవశక్తిగా పనిచేయటానికి తీసుకోవల్సిన జాగ్రత్తలన్నీ తీసుకొనేవారు.

సంఘ నిర్మాణంలో, కార్యకర్తల్ని తయారు చేసుకోవటంలో ఆయన ఎన్నో ఉత్తమ సాంప్రదాయాల్ని నెలకొల్పారు. సమైక్య ప్రజాసంఘంగా వివిధాభిప్రాయాలు గల వారిని ఇముడ్చుకొని దానిని ముందుకు నడిపించేవారు. పర్యటనకు వెళ్ళినా, ఆఫీసులో ఉన్నా విశ్రాంతి అందేదికాదు. ఆఫీసుకు వచ్చిన టీచర్లతో వారి వారి సమస్యలు చర్చించటం, సలహాలివ్వటం, డ్రాఫ్టులు వ్రాసి ఇవ్వటం, కరస్పాండెన్స్ జరపటం నిర్విరామంగా సాగించేవారు. ఇక పర్యటనకు బయలుదేరితే సభల్లో మాట్లాడటం, ఉపాధ్యాయుల్ని చైతన్య పూరితుల్ని చేయటం, పత్రికా వ్యాప్తికి పాటుబడటం, కార్యకర్తల మంచి చెడులు కనుక్కోవటం ఊపిరిసలపని కార్యక్రమాల్లో మునిగి తేలేవారు. ఇక ఆర్థిక విషయాలలో ఆయన నిప్పులావుండేవారు. శాసన మండలి సభ్యుడిగా తనకువచ్చే జీతాన్ని, అలవెన్సులను సంఘనిధికే జమకట్టేవారు. అత్యవసరమైన ఖర్చులకే దాన్ని వాడుకొనేవారు. ఎప్పటి కప్పుడు జమా ఖర్చులు చెప్తూ, ఆడిట్ చేయిస్తూ నిక్కచ్చిగా వుండేవారు, ఆయన బ్రతికి వుండగా ఆర్థిక అరాచకత్వానికి చెందిన ఒక్క ఆరోపణకూడా ఆయన మీదలేదంటే ఆయన నీతి, నిజాయితీ ఎంత ఉన్నత స్థాయికి చెందినవో మనకర్థం అవుతుంది.

## అంతిమ దినాలు

ఎన్నికల అనంతరం జలోదర వ్యాధికారణంగా శ్రీ చెన్నుపాటి ఆరోగ్యం మరింత క్షీణించింది. విజయవాడ ప్రజావైద్యశాలలో దాదాపు రెండు మాసాలు మృత్యువుతో పోరాడేరు. చివరికి మృత్యువాసన్న మయిందని తెలిసి తాను పెంచి పెద్దజేసిన సంఘ కార్యాలయంలోనే ప్రాణాలు విడవటానికి ఆయన నిశ్చయించుకొన్నారు. ఆ విధంగా చివరి శ్వాస దాకా ఆయన ఉద్యమాన్ని మరవలేదు. చివరికి 1968 డిశంబరు 9న సంఘ కార్యాలయంలో సహచరుల అశ్రుకర్పణాలమధ్య ఆయన కన్నుమూయటం జరిగింది. చిరస్మరణీయమైన ఆయన గంభీర భౌతిక విగ్రహం చితిలో కాలి భస్మమైనా వేలాది ఉపాధ్యాయుల హృదయాల్లో నిల్చి శాశ్వతత్వాన్ని కల్పించింది. అమరజీవిగా నిల్పింది.

## స్మారక భవనం

శ్రీ చెన్నుపాటి ఏ సమైక్యతకై తన జీవితాన్ని సమర్పించారో ఆ సమైక్యతను కాపాడి ప్రాంతీయ భేదాలు దాటి, కేటగిరీల మేనేజిమెంట్లు అవధులు అతిక్రమించి ఆంధ్రప్రదేశ్ అంతటికీ చెందిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపింపబడింది. ప్రాథమిక, సెకండరీ, జూనియర్ కాలేజీ రంగాలకు ఆచరణలో వుద్యమం విస్తరింపబడింది. రాజమండ్రి, ఖమ్మం మహాసభల్ని దిగ్విజయంగా జరుపుకొని ఆయన బాటలో పురోగమిస్తున్నది.

ఖమ్మం మహాసభలో ఆయన స్మారక భవనాన్ని నిర్మించాలని వేలాది ప్రతినిధులు తీర్మానించి దానికై ముందుకు పోతున్నారు.

# కవులు గేయాలు!

## అయ్యయ్యో.... పెనుతుపాను!

అయ్యయ్యో ... పెనుతుపాను (—రవి ... రత్నం.)

మా బతుకులపాలిటి ... మృత్యురక్కసై
అయ్యయ్యో ... పెనుతుపాను!
వందలవేలా తెలుగు బిడ్డలను
పొట్టన బెట్టుకు రొట్టడిచేసెను
కొంపలగూల్చి పంటలమింగి
దుంపనాశనముచేసి పోయెనూ ॥అయ్యయ్యో॥

రైతు : పగలూరేయీ చేసిన కష్టం
చేతికందగా కోతకొచ్చినా
పచ్చని పైరులు నీటగలిసెనూ
కన్నీరేయిక మాకుమిగిలెను ॥అయ్యయ్యో॥

కూలి : కాలేకడుపులు చేతబట్టుకొని
కూలి కోనసీమ గ్రామం వచ్చిన
వందమంది జలసమాధి కాగా
మిగిలితి నొంటరి మోడుగనేను ॥అయ్యయ్యో॥

అనాథ : నా మంగళసూత్రం మంట గలిసెను
నా సంసారం నాశనమాయెను
పాలు తాగు నా పసిపాపాయీ
ఉప్పెన పాలై ఏటి గలిసెనూ ॥ అయ్యయ్యో॥

బాలుడు : అమ్మా ... అయ్యా ... అన్నా ... చెల్లీ
అహుతైరి యీ ఉప్పెన పొంగుకు
దిక్కుతోచని దీనావస్థలో
చిక్కుకొంటి నీ చిన్న వయసులో ... ॥ అయ్యయ్యో॥

వృత్తిదారు : చట్టీ ముంతా సకలం పోయెను
సామానంతా ధ్వంసమ్మాయెను
మగ్గం ... పగ్గం ... కొడవలి ... గొడ్డలి
సకల వస్తువుల సంద్రం మింగెను ॥ అయ్యయ్యో॥

యువకుడు : అమ్మల్లారా! అయ్యల్లారా!
తల్లులారా! చెల్లెళ్ళారా!
మేమున్నామూ మీకూ అండగ
గుండె నిబ్బరం చేసుకొనండి ॥ అయ్యయ్యో॥

కడుపు మంటకూ పిడికెడు కూడు
ఒంటిని కప్పను జానెడు గుడ్డ
కరువై పోయీ కుమిలే వారల
కాపాడగనూ కదలిరండయా ॥ అయ్యయ్యో॥

రాజకీయ సిద్ధాంత భేదముల
సంకుచితత్వపు స్వార్థ చింతనల
పక్కకు నెట్టి అందరు ఒకటై
సాయం చేయగ పూనుకోండయా ॥ అయ్యయ్యో॥




# తుఫానులు

1864లో తుఫాను బందరు పట్టణాన్ని ముంచెత్తి 30,000 మందిని పొట్టన పెట్టుకొంది. మళ్ళీ 1977 నవంబరు 19న దివిసీమను ముంచెత్తి పదివేలమందిని బలిగొన్నది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో చాలా ప్రాంతాలకు తీవ్ర వినష్టాన్ని కల్గించింది.

మరి యీ తుఫానులకు మధ్య శతాబ్దం పైగా గడిచింది. ఈ మధ్యకాలంలో విజ్ఞానశాస్త్రం అనేక రంగాలలో అపూర్వ విజయం సాధించింది. అయితే తుఫానుల పరిస్థితి వచ్చేప్పటికి అపార ధన, ప్రాణనష్టాలకు గురవుతూ నిస్సహాయులంగా చూస్తూ వుండిపోతున్నాము.

వాతావరణ శాస్త్రజ్ఞులు కొన్నిగంటలు లేక రోజుల ముందుగా తుఫాను హెచ్చరికలు చేయగలుగుతున్నారు. అది కూడా నిర్దుష్టంగా ఫలానా ప్రాంతాన్ని తాకుతుందని చెప్ప లేక పోతున్నారు. రాకెట్లని చంద్రమండలంలోనూ ఇతర గ్రహాలలోనూ ఫలానాచోట దింపగల్గిన ఆధునిక విజ్ఞానం, తుఫాను, ఉప్పెన ఫలానా ప్రాంతాల్ని తాకుతాయని చెప్పలేక పోవటం ఎందుచేత ? తీరం పొడవునా రాడార్ యంత్రాలు లేకపోవటమే దీనికి కారణమా ? లేక ఆధునిక విజ్ఞానం ఆ స్థాయికి అందుకోలేదా ?

ఏది ఏమైనా తుఫానుల విషయంలో మాత్రం మన వైఫల్యాన్ని అంగీకరించాలి. ఆధునిక విజ్ఞానం ఆ మేరకు పెర గాలి ఆ వైపు తీవ్ర కృషి జరగాలి. మరింత ముందుకు పురోగ మించి ఉష్ణ, శీతల వాయువుల మధ్య వచ్చే ఘర్షణలు నివా రించి, తుఫానులను అదుపులో పెట్టాలి. కృత్రిమ వర్షాలు కురిపించినట్లే, అతివృష్టి నివారించే ఏర్పాట్లు కూడా చను కోవాలి.

ఇంతకీ తుఫానులంటే ఏమిటి ?

మనం సాధారణంగా అన్నిటినీ తుఫానులంటాము. కాని ఇందులో కొన్ని రకాలున్నాయి. నల్లని వాన మబ్బు నుండి నేల వరకు గాలి ఒక స్తంభంగా ఏర్పడి గరాటు ఆకారంలో 300 మైళ్ళ వేగంతో సుడి తిరుగుతుంది. దీని వ్యాసార్థం కొన్ని అడుగుల నుండి మైలు వరకు ఉండవచ్చు. ఇది గంటకు 30,40 మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తాయి. ఈ రకపు వాటిని 'టార్నాడో' లని అంటారు.

ఉష్ణమండలాల సముద్రాలమీద బయలుదేరు తుఫాను లను 'హారికేన్' అంటారు. ఇవి భూమధ్య రేఖ సమీపంలో పుట్టి 500 మైళ్ళ వ్యాసంగల్గి ఉత్తరార్థ గోళంలో 25 నుండి 30 అక్షాంశ రేఖలవరకు గంటకు 75 మైళ్ళ వేగంతో వయ నిస్తాయి.

శీతల ప్రదేశాలలో మంచుతో కూడిన తుఫానులను 'బ్లిజర్డ్' లంటారు. ఇవిగంటకు 45 మైళ్ళ వేగంతో మంచు విస్తారంగా కురుస్తూ వీస్తాయి.

సైక్లోను : ఉత్తర ధృవప్రాంతంలోని శీతలవాయు వులు దక్షిణాన ఉష్ణప్రాంతాలవైపు చొచ్చుకు రావటానికి ప్రయత్నిస్తాయి. ఉష్ణవాయువులు శీతల వాయువులను వెనక్కి నెడతాయి. ఈ ఘర్షణలో శీతలవాయువులు పశ్చిమానికి ఉష్ణ వాయువులు తూర్పువైపుకు తిరుగుతాయి. ఈ సమయంలో సుడిగుండాలు ఏర్పడుతాయి. ఆ తర్వాత అవిటూరుగా పైకి లేస్తాయి. నేలకుదగ్గరగావున్న గాలిలో తేమవుంటుంది. గాలి పైకి లేచినప్పుడు నీటి ఆవిరి త్వరితంగా చల్లబడి ఘనీభవించి మేఘాలు ఏర్పడతాయి. ఈ గాలులు 150 మైళ్ళ వేగంతో ప్రయాణంచేస్తాయి. వాటినే సైక్లోనులు' అంటాము. అప్పుడేర్ప డిన మేఘాల కారణంగా కుంభ వృష్టికురుస్తుంది.

ఈ తుఫానుల సందర్భంలో సముద్ర కెరటాలు చాల ఎత్తుగలేచి భూమివైపుకు ప్రయాణంచేస్తాయి. వీటి నే ఉప్పెనలు అంటాము. వీటి ఎత్తు 18 అడుగులుఉండవచ్చు ఫండే కథాతంలో ఇవి 53 అడుగుల ఎత్తుకూడా వస్తాయట! తుఫానుగాలి కంటే ఉప్పెనలు మహాప్రమాదకరమైనవి దివిసీమకు వచ్చిన ఉప్పెన 18 అడుగుల ఎత్తు ఉందంటారు. ఆ సందర్భంలో మంటలు చూశామని కొందరంటున్నారు. తుఫానువల్ల ఆవిర్భవించిన మహాశక్తి నీటిని ఉదజని, ప్రాణవాయువుగా విభజించి ఉండ వచ్చుని ఆ అరుణకాంతి అదేనని కొందరంటున్నారు ఉప్పు నీటిలో మనం రాత్రులు నడిచినపుడు తళతళమనే కాంతులు కన్పిస్తాయి. దానికి ఆ నీటిలోవున్న లోహాలుకారణంగావచ్చు. రాత్రులు ఉప్పెన మహావేగంతో వీచినపుడు పెద్దఎత్తున లేచిన కెరటాలలో ఆ కాంతి కనిపించటానికి కారణం అదేకావచ్చు.

గాలివేగం గంటకు మైలులోపు వుంటే ప్రశాంత వాతా వరణమని, 4 నుండి 7 మైళ్ళ వేగంగావుంటే ఆహ్లాదకర వాతా వరణమని, 25 నుండి 31 మైళ్ళ వేగంగా వుంటే బలమైన గాలులని 39నుండి 46వరకు ప్రభంజనమని, 73ఆపైన ప్రళయా నిలమని అంటారు.

## చెన్నుపాటి భవననిధి

| | |
|---|---|
| గత నెలవరకు అందినది | 25 938.00 |
| శ్రీ ఇ. అప్పారావు ఈమని, గుంటూరు | 66.00 |
| శ్రీ కె. సత్యనారాయణ సిద్ధాంతం వ గో. | 116.00 |
| | 26,120.00 |

**జీవిత చందాదారులు**

159. శ్రీ జి. వెంకటసూర్యరాజు, మోగల్లు, ప.గో.
160. శ్రీ డి. వి. యన్. రామకృష్ణ, రాజమండ్రి, తూ. గో.
161. శ్రీమతి కె. ఎలిజబెత్, అమలాపురం, తూ గో.

# వార్తా ప్రపంచం

## ఈ శతాబ్దావిదే దారుణమైన తుఫాను బీభత్సం

1864 తర్వాత కోస్తా ఆంధ్రప్రాంతాన్ని తీవ్రనష్టం కల్గించి, పదివేల నిండుప్రాణాలు, లక్షలాది పశువులు, ఇళ్ళు, కోట్ల విలువచేసే పంటలు సర్వనాశనంచేసిన పెనుతుపానుఇది. ఆంధ్రప్రదేశ్‌నే దుఃఖసముద్రంలోముంచి, జాతినే కలచివేసిన ఈ దారుణమైన తుపాను 1977 నవంబరు 19న విజృంభించి కృష్ణా, గుంటూరు జిల్లాలలో కొన్నిప్రాంతాలను ఉప్పెనలో ముంచివేసింది.

## ఆరని కన్నీరు....తీరని కష్టాలు!

తుఫాను కారణంగా గుంటూరు జిల్లాలో గుంటూరు, బాపట్ల, రేపల్లె, తెనాలి ప్రాంతాలు ప్రకాశం జిల్లా చీరాల ప్రాంతం పంట, ఇళ్లు, చెట్లు, పశువులు విపరీతంగా నష్టపడ్డాయి వరసగా మూడు సంవత్సరాలు అతివృష్టి దెబ్బతిసిన రైతులు ఇప్పట్లో కోలుకోటానికి సాధ్యంగాని దుస్థితి ఏర్పడింది. ఇక నష్టపడిన పరిశ్రమలకు, పొగాకు కంపెనీలకు అంతేలేదు.

కృష్ణా జిల్లా దివిసీమను, బందరు ప్రాంతాన్ని తాకిన ఉప్పెన బీభత్సం అతిభయంకరంగా వుంది. 50 మైళ్ళ వెడల్పు 10 మైళ్ళ పొడవు, 18 మీటర్ల ఎత్తుగల్గి, గంటకు 150 కిలో మీటర్ల వేగంతో వచ్చిన సముద్ర కెరటాలు మనుషుల్ని జంతువుల్ని, గుడిసెల్ని బంతుల్లాగా విసిరివేసి, మూడు దఫాలుగా ముంచి పదివేలమందిని పొట్టనబెట్టుకొని 90 నిమిషాలు ప్రళయ తాండవం చేశాయి. అపారధన. ప్రాణ నష్టాన్ని కలిగించాయి.

## మరో ఐదు సంవత్సరాలు మరు భూమి

తలలు విరిగిన తాటితోపులు, కూకటివేళ్ళతో పెల్లగిల్లిన మహావృక్షాలు, మొవ్వలుచెదిరి వ్రేలబడిన కొబ్బరితోటలు పనికిరాకుండా పోయిన ఫలవృక్షాలు ప్రకృతి బీభత్సంగా తయారయింది. ఉప్పురికిన లక్షలాది ఎకరాల పంటచేలు కొన్ని సంవత్సరాల వరకు పంటకు పనికిరాని స్థితిలో ఉన్నాయి. వీటిపై సరయిన పరిశోధనలు జరిపి, రైతులకు తగు సహాయ సహకారాలందించక పోతే మరో ఐదేళ్ళు మరుభూమిగా ఈ ప్రాంతం ఉండిపోతుంది.

## 20 రోజులైనా శవజాగరణే

నవంబరు 19 న వచ్చిన తుపాను తర్వాత డిశంబరు 8వ తేదీకి కూడ మనుషుల శవాలు, పశుకళేబరాలు బాటలప్రక్క, చేలలో, చెరువుల్లో ఇంకా కన్పిస్తున్నాయి. పాతినవి పైపైన ఉన్నందున కుక్కలులాగి వేయుటం కన్పిస్తున్నది. కాల్చినవి పై చర్మంతప్ప మిగిలిన భాగమంతా అలాగేమిగిలిపోయుంది.

సింగరేణి కార్మికులు, విద్యార్థి (యస్. యఫ్. ఐ.) యువజన సంఘ కార్యకర్తలు కొన్ని సేవాసంస్థలు యీ శవ ఖనన కార్యక్రమంలో క్రమపద్ధతిలో అపూర్వ కృషిసాగిస్తున్నాయి. సకాలంలో మిలటరీ, పోలీసు బలగాలను ఉపయోగించి తక్షణచర్యలు గైకొనకపోవటం ప్రభుత్వపు చేతగానితనం, నిర్లక్ష్యవైఖరి పై విషయంలో స్పష్టంగాకన్పిస్తున్నవి.

## సహాయక చర్యలు

ప్రభుత్వ పక్షాన తుపాను బాధితులకు చేస్తున్న సహాయ చర్యలు నామమాత్రంగావున్నాయి. కట్టెలు, బియ్యం, బట్టలు దళారీల చేతుల్లోబడి కొన్ని అదృశ్యమౌతున్నాయి. శవాలను పీక్కుతినే రాబందులకు బదులు బతికివున్న వారిని పీక్కుతినే రాబందులు తయారయ్యాయి. ఇదిగుర్తించినకొందరు స్వయంగా తాము తెచ్చిన వస్తువుల్ని ప్రజారక్షణ దళాలద్వారా బాధితులకు అందించటం జరుగుతున్నది. శిబిరాలలోవున్న వారిని వారిగ్రామాలలో తలదాచుకోటానికి ఇల్లు, వండుకొనటానికి పాత్రలు, కట్టుకోటానికి బట్టలు, త్రాగటానికి మంచినీరు, ఏవిధమైన ఏర్పాట్లు లేకున్నా తరలించటానికి అధికారులు పూనుకుంటున్నారు. కొన్నిబియ్యం, రు. 150/-లు మాత్రం యిచ్చి బలవంతంగా శిబిరాలను ఖాళీచేయిస్తున్నారు. దిక్కులేని దీనావస్థకు గురిచేయబడుతున్నారు.

## ప్రజల సానుభూతి

12 వేలమందివరకు మరణించి, పశువులు, పంటలు సర్వం కోల్పోయి నిరాధారంగా మిగిలిన వారిపట్ల జాతియావత్తూ సానుభూతి ప్రకటించింది పార్టీలు, ప్రజాసంఘాలు రంగంలోకి దిగాయి. ప్రజలు ఉదారంగా శక్తికి మించి విరాళాలిస్తున్నారు. డబ్బు, బియ్యం, బట్టలు, పాత్రసామగ్రి సమస్తం అందిస్తున్నారు. బాధితుల కన్నీరు తుడవటానికి ప్రయత్నిస్తున్నారు. కాని అందించే దానిలో సమన్వయం లేకపోవటంతో అందిన వాళ్ళకే అంది అందని వాళ్ళకు అసలందక పోవటం జరుగుతున్నది.

## వైద్య ఏర్పాట్లు

చనిపోయినవారు చనిపోగా. మిగిలినవారు కలరా మొదలగు అంటువ్యాధులకు పాల్పడి అదుకోవటం ముఖ్యమైన విధి. ఈ కృషిలో ప్రభుత్వ సహకారం నామమాత్రంగావుంది. అదికూడా మారుమూల గ్రామాలకు పోవటం లేదు.

ప్రజావైద్యశాల తరపున డా॥ యు. రామారావుగారి నాయకత్వాన నాగాయలంకలో ఒక శిబిరం పదిమంది డాక్టర్లతో, వలంటీర్లతో ఏర్పడి కృషి చేస్తున్నది. అలాగే డా॥ కె భాస్కరరావుగారి ఆధ్వర్యాన కోడూరులో పదిమంది డాక్టర్లతో వాలంటీర్లతో ఏర్పడి సేవ చేస్తున్నది. రెండు దళాలతోపాటు సింగరేణికాలరీ వైద్యదళం గణనీయకృషి చేస్తున్నది. ఈదళాలు రొమ్ముల లోతు నీళ్ళలో మైళ్ళదూరం నడిచి మారుమూల గ్రామాలలో కలరా నిరోధక ఇంజక్షన్లు చేశారు. వైద్య సౌకర్యాలు అందించారు. ఒక్కొక్క శిబిరంలో ఇప్పటికీ రోజూ వేలాదిమంది వైద్య సాయం పొందడం జరుగుతున్నది ఈసందర్భంలో నాగాయలంకలో ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో అపరేషన్ ప్రారంభించి మధ్యలో డాక్టర్లు నిస్సహాయ స్థితిలో వదిలి

వేసినపుడు డా॥ రామారావు, డా॥జోసి ర్యాతితెల్లవార్లు జేటరీ లైట్ల సాయంతో ఆపరేషన్ పూర్తిచేసి ఆ రోగిని బ్రతికించటం జరిగింది. ఇంతకీ ఆ రోగి ఓ ఉపాధ్యాయుడు.

## యు.టి.యఫ్. నాయకుల పర్యటన

యు. టి. యఫ్. కృష్ణాజిల్లా శాఖ కార్యదర్శి శ్రీ వి. సోమయ్య ఉప్పెనతాకిన ప్రాంతమంతా పర్యటించి ఉపాధ్యాయుల సాధకబాధకాలను అధికారుల దృష్టికి తేవటం జరిగింది. అలాగే నాగాయలంకలో ప్రజారక్షణ దళాలకు తోడ్పడుతూ సేవా కార్యక్రమం నిర్విరామంగా సాగిస్తున్నారు.

యు. టి. యఫ్. రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. స్వామి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడు శ్రీ మైనేని వెంకటరత్నం తుపాను సందర్భంలో చిత్తూరు ఏరియాలో చిక్కుకుపోయి తిరుగు ప్రయాణ సందర్భంలో ఒంగోలు, చిలకలూరిపేట, గుంటూరు, మంగళగిరి, విజయవాడలవరకు తుపానువలన కలిగిన విపరీత నష్టాన్ని తిలకించి ఆయా సందర్భాలలో విజయవాడవచ్చిన అధికారులకు, మంత్రులకు మెమోరాండాలివ్వటం జరిగింది.

తిరిగి వారిద్దరు దివిసీమ, బందరు తాలూకాలు పర్యటించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలను పరామర్శించటం, వారివివరాల్ని శ్రీ వి. సోమయ్యగారి సహకారంతో సేకరించటం జరిగింది. తక్షణ సహాయాలపై జిల్లాకలెక్టర్‌కు, రాష్ట్ర అధికారులకు బడుల పరిస్థితిని, ప్రజలందరితోపాటు ఉపాధ్యాయుల్ని ఆదుకోవాల్సిన పరిస్థితిని తెలియజేయటం జరిగింది.

ఉప్పెన సందర్భంగా అందిన మేరకు అవనిగడ్డ సమితి ఏరియాలో 7గురు టీచర్లు, బందరు సమితిలో ముగ్గురు, తాడికొండ సమితిలో ఇద్దరు చనిపోయినట్లు తెలిసింది. మరో ఆరుగురు ఉపాధ్యాయులు కుటుంబ సభ్యుల్ని కోల్పోయారు. మరొక 31మంది వుప్పెనవల్ల సర్వం కోల్పోయి ఏకాకులుగా మిగిలేరు. గట్టి భవనాలున్న హైస్కూళ్లు, కాలేజీలు తప్ప, మిగిలిన పాఠశాలలన్నీ నామరూపాలు లేకుండా నాశనమయ్యాయి. వరదల్లో కొట్టుకుపోయిన బడిపిల్లలకు అంతేలేదు. బ్రతికిన బిడ్డలకైనా సరయిన ఆధారంలేక, గోచిపాతల్తో పుస్తకాలన్నీ నీళ్ళపాలయి నిస్సహాయ స్థితిలో వున్నారు.

## కష్టాలకడగళ్ళు ....కన్నీటిగాథలు

ఉప్పెన ప్రాంతంలో పర్యటించేటప్పుడు గుండెతరుక్కుపోయే విషాద గాథలెన్నో విన్పించాయి.

ఓ బిడ్డ 'అమ్మా! జారిపోతున్నా!' అన్నాడు ఆధారంగా ఉన్న తాటిదూలం పట్టుకుదరక. దీనంగా చూసింది ఆ తల్లి బిడ్డవైపు. మరుక్షణం కన్న బిడ్డ కళ్ళముందే గంగపాలయ్యాడు.

ఉప్పెన రాకగ్రహించి భార్యాభర్తలు నల్గురుపిల్లలతో మొలలోతు నీళ్ళలో బయలు దేరారట. అంతదూరంలో తాడిచెట్టుదాపుకు చేరుకున్నారు. క్షణంలో ఉప్పెన తరంగం ముంచెత్తింది. కళ్ళుమూసి తెరిచేసరికి భర్తచేతిలో ఉన్న బిడ్డతప్ప మిగిలిన ముగ్గురూ కొట్టుకుపోయారు. ప్రాణాల మీది ఆశతో ఆ తాటి చెట్టువదలి ముందుకు పోదామన్నాడు భర్త. అంతలో మళ్ళీ కెరటం. భర్త మిగిలిన బిడ్డతో కొన ఊపిరితో బయటపడగా భార్య తాటిచెట్టుకు చీరచుట్టుకుపోయి అక్కడే ఉప్పెనపాలయింది. ఇది ఆ టీచర్ చెప్పిన మరో మృత్యువుతో పోరాడిన విషాదగాథ.

మరో ఉపాధ్యాయుడు పిల్లల్తో చెట్టుపైవుండగా కెరటాలలో ఓ పిల్లవాడు కొట్టుకుపోయాడు. మిగిలిన బిడ్డ తుపాను తాకిడికి బిగుసుకుపోయి చేతుల్లోనే ప్రాణాలు వదిలేడు వరద తగ్గాక కొట్టుకుపోయిన ఇంటిప్రక్క పిల్లవానిని పాతిపెట్టారు. ఆ మట్టిగుట్ట చూపి నోట మాటరాక భోరుమన్నాడు ఆ అభాగ్యుడు.

ఉప్పెనలో ఎక్కిన డాబా మునిగిపోగా భార్యాబిడ్డల్లో పైఊచలు పట్టుకొని ఎలాగో బ్రతికి బయటపడ్డాడు ఓ ఉపాధ్యాయుడు

--వేదనాభరితమైన ఆ విషాద గాథలు వింటుంటే, వాటిననుభవించినవారి నైరాశ్యాన్ని చూస్తుంటే, కన్నీరు ఉప్పెనతో పాటు ఇగిరిపోయి శూన్య దృక్కులతో చూస్తుంటే ఎంత రాతిగుండె అయినా కరిగిపోక తప్పదు.

నాగాయిలంక ప్రాంతంలో ఇటువంటి విషాద గాథలు, అనుభవాలు ఎన్నోవిన్పించినయ్. కోడూరు ఏరియా పర్యటించినప్పుడు ఉల్లిపాలెం, భవానీపురంలంక, కమ్మవారిచెరువుగట్టు, పెదతుమ్మల్లి ఏరియాలలో ప్రజలనుభవిస్తున్న నిస్సహాయస్థితి కళ్ళారా చూడటం జరిగింది. భవానీపురంలంకలో ఇప్పటికీ పశుశవాలు, మానవ మృతదేహాలువున్నయ్. కమ్మవారి చెరువుగట్టులో ఒకేఒక చీరతో 20రోజులనుండి కాలం గడుపుతున్న రైతు స్త్రీలున్నారు. ఏటిపాయ అడ్డం ఉండటంతో సహాయం చేయటానికి వచ్చినవారు ఇటువైపే పంచటం జరుగుతున్నది.

ఈ పర్యటనలో తెనాలినుండి వచ్చిన శ్రీ వేణుగోపాల మిల్స్‌స్టోర్సువారు, కొమారెన్ పేట యువజన సంఘంవారు 200 అన్నం గిన్నెలు, ప్లేట్లు, రగ్గులు తెచ్చి ప్రజారక్షణ దళం సాయంతో అసలు అందని ఆ ప్రాంతంలో కుటుంబానికి సెట్టు చొప్పున అందజేశారు. అలాగే అనేకులు ఇచ్చిన బట్టలు బియ్యం పంచారు.

## పాఠశాలల దుస్థితి

ఈ స్థితిలో పాఠశాలలు తెరవమని అధికారులు ఆర్డరుజారీచేశారు. శవాల్ని తొక్కుకుంటూ బీభత్సంగా వున్న పాఠశాలల్ని చేరుకోవాల్సి వస్తున్నది. బడి పాక లేదు. చెట్టూ చేమా శూన్యం. చుట్టూ శవాలగవులు. ఏ రక్షణాలేని మారుమూల గ్రామాల్లో ఈ బళ్ళల్లో పనిచేయటం ఎలాగా అని బ్రతికి వున్న టీచర్లు భయాందోళనలు వెల్లడించారు. తాము చూచిన దృశ్యాల్ని వర్ణిస్తూ భయం కంపితులౌతున్నారు. ఆగ్రామాల్లో వున్న ఎయిడెడ్ టీచర్లకు పదిహేను రోజులు గడిచినా జీతభత్యాలుగాని, ఎడ్వాన్స్‌పేగాని ఏదీ అందలేదు. ఇళ్ళుకోల్పోయి-కుటుంబాల్ని కోల్పోయి, ఆత్మీయుల్ని కోల్పోయిన ఆ ఉపాధ్యాయులు బడి పెట్టడానికి ఏ విధంగానూ వీల్లేని ప్రదేశాల్లో కూడా డ్యూటీకి వెళ్ళాల్సి వస్తున్నది.

## అధికారులకు విజ్ఞప్తి

పై విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ యు.టి.యఫ్. 7-12-77న యీ క్రింది విజ్ఞప్తి చేసింది.

కృష్ణా, గుంటూరు జిల్లాలో ముఖ్యంగా దివి, బందరు ప్రాంతాలు, బాపట్ల, పొన్నూరు ఏరియాలలో పాఠశాలలు నామరూపాలు లేకుండా పోయాయి. ఫర్నిచర్, రికార్డు పాడైపోయాయి. పిల్లలు, వారితల్లిదండ్రులు రక్షణ శిబిరాలలోనూ, ఇళ్ళు, తిండి, మంచినీళ్ళూ లేని దిక్కూ మొక్కూ లేని స్థితిలో కాలం గడుపుతున్నారు. ఈ సందర్భంలో కొందరు అధికారులు ఉపాధ్యాయుల్ని పాఠశాలలు తెరిచి పనిచేయమని అర్డర్లు జారీ చేశారు. ఇది దారుణమైన విషయం విద్యాశాఖ క్రింది విషయాలు పరిశీలించి తగుచర్యలు తీసుకోవ గోరుతున్నాము.

(1) తుపాను బీభత్సానికి, ఉప్పెన తాకిడికి గురయిన ప్రాంతాలకు డిశంబరు నెలాఖరువరకు శలవుల్ని ప్రకటించాలి. (2) పాఠశాలల్ని వెంటనే నిర్మింపజేసి రికార్డులు, ఫర్నిచర్ సప్లై చేసి విద్యాభ్యాసానికి, బోధనకు వీలయిన పరిస్థితి కల్పించాలి. (3) సమస్తం కోల్పోయిన పిల్లలకు పలకలు, పుస్తకాలు బట్టలు వెంటనే సప్లై చేయాలి (4) మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు కుటుంబ సంక్షేమనిధి, ఇతరసహాకారాలు వెంటనే అందజేయాలి. (5) కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన ఉపాధ్యాయులకు టీచర్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఆర్థికసహాకారం ఇతర సహాకారాలు అందించాలి. (6) సమస్తం కోల్పోయిన ఉపాధ్యాయ కుటుంబాల్ని వెంటనే ఆదుకోవాలి. (7) తుపాను బాధిత ప్రాంతాలలో అన్ని మేనేజిమెంట్లకు చెందిన టీచర్లకు అడ్వాన్సు, సి.డి సొమ్ము వెంటనే చెల్లించాలి.

### ఉప్పెన ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుల పేర్లు

అందిన సమాచారంవరకు ప్రకటిస్తున్నాము. కార్యకర్తలు ఇంకా మిగిలిన సమాచారం సేకరించి వెంటనే పత్రికా కార్యాలయానికి తెల్పగోరుతున్నాము —సం.

అవనిగడ్డ సమితి: (1) శ్రీమతి యం. ప్రేమలీల పాలకాయతిప్ప (2) శ్రీమతి దేవినేని బేబీసరోజిని, (కుమారునితోసహా) శ్రీరామపురం. (3) దోవారి సరస్వతి (భార్యతోసహా) పాతయేడాలి.

అర్. సి. యమ్ స్కూళ్లు (4) శ్రీ కారె అంథోనిరాజు,మందపాకల (ముగ్గురు పిల్లలతోసహా) (5) శ్రీమతి మేడికొండ సులోచనమ్మ, పెదగుడుమోటు

సి. బి. సి. యస్. సి. స్కూళ్లు (6) యమ్. ఇ. డి. సుగుణాబాయి, గుడుమోటు (7) వై. హెచ్. హేమలత (ముగ్గురు పిల్లలతో) భావదేవరపల్లి (8) యూన్సీ ష్మి, హిందీపండిట్, విజయవాడ.

### కుటుంబ సభ్యుల్ని పోగొట్టుకున్నవారు

(అవనిగడ్డ సమితి)

1. శ్రీ కె. రాఘవయ్య (నాలి) కుమారుడు, ఇద్దరు కుమార్తెలు.
2. శ్రీ వి. లక్ష్మయ్య (చింతమళ్ళ) తల్లి,భార్య, బిడ్డలు, సోదరులు మొత్తం 9 మంది.
3. శ్రీ బి. యల్. బసవపున్నయ్య (భావదేవరపల్లి) భార్య, కుమార్తె, కుమారుడు.
4. శ్రీ యన్. కాంతారావు (కమ్మనమోలు) కుమారుడు
5. శ్రీ డి. కోటేశ్వరరావు (కె. పాలెం) సోదరుడు
6. శ్రీ వి. జోసఫ్, (కొత్త తుమ్మలపల్లి) బందరు సమితి, ఇద్దరు కొడుకులు

అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘ (ఎ.బి టి ఎ)

## సానుతాప సందేశం

యు టి.యఫ్. ప్రధాన కార్యదర్శిగార్కి,

తుపాను, ఉప్పెన భీభత్సాలవల్ల మీ రాష్ట్రంలో జరిగిన ధన, ప్రాణ నష్టానికి మేము చాలా వ్యథ పొందుతున్నాము. తమ ప్రియతమ బంధువులను, ఆత్మీయులను పోగొట్టుకొన్న ఆంధ్రప్రజలకు మీతోపాటు మేముకూడ భాగస్వాములమై మరణించిన వారికి మా గాఢ సంతాప సానుభూతుల్ని తెలియజేస్తున్నాము. మీ రాష్ట్రంలో జరిగిన నష్టాలను గూర్చి వివరంగా తెలుపగోరుచున్నాము.

ఇట్లు

అనిలాదేవి, ప్రధానకార్యదర్శి

ఎ. బి టి. ఎ:

## బదిలీలు కావాలా?

(చాలామంది ఉపాధ్యాయులు కుటుంబాలకు దూరంగా ఇతర జిల్లాలలో సంవత్సరాలతరబడి కష్టనష్టాలకు గురిఅవుతూ కాలం గడుపుతున్నారు. వారికి తోడ్పడాలనే దృష్టితో ఈ కొత్త శీర్షిక ప్రారంభించాము మీ వివరాలు తెచ్చిన యీ శీర్షిక క్రింద ప్రకటింపగలం —సం॥)

పశ్చిమ గోదావరి జిల్లాకు: షేక్ నూరా సాహెబ్, సెకండరీ గ్రేడు సింగిల్ టీచరే, యస్.యి యస్, సిలరేవు,పల్లాం పోస్టు, ముమ్మిడివరం తాలూకా, తూ.గో.జిల్లా.

గుంటూరుజిల్లాకు: టి ఉమా శంకర ప్రసాద్, ఎం.ఏ బి యిడి, సోషల్ స్టడీస్ అసిస్టెంట్, జడ్.పి హైస్కూలు, గొట్లగట్టు, పొదిలి తాలూకా, ప్రకాశం జిల్లా-523246

నల్గొండజిల్లా మిర్యాలగూడసమితికి: యన్. శ్రీధరరావు, అసిస్టెంటు అప్పర్ ప్రైమరీస్కూలు, రెడ్డవాడ, నర్సంపేట తాలూకా, వరంగల్ జిల్లా.

కరీంనగర్ జిల్లాకు: కె దామోదర రెడ్డి, తెలుగు పండిట్ అప్పర్ గ్రేడుII ప్రైమరీ స్కూలు, యాచారం, హైదరాబాదుజిల్లా - 501509.

ప్రకాశంజిల్లాకు: యమ్. దేవసహాయం, సెకండరీ గ్రేడుజడ్.పి.హైస్కూలు, తూర్పు కంభంపాడు, నెల్లూరుజిల్లా.

# విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాస్వామిక పద్ధతులు

(హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజీలో 1-10-77 న జరిగిన తెలంగాణా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం పదవ వార్షిక సభలో జస్టిస్ ఓ. చిన్నపరెడ్డి చేసిన అధ్యక్షోపన్యాసాన్ని ప్రచురిస్తున్నాం —సం॥)

ఇది ఒక ప్రత్యేకతగల కళాశాల అధ్యాపకుల సమావేశం. ఈ సందర్భంగా సమాజ నిర్మాతలలో ఇంతమందిని కలుసుకొనేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు సభానిర్వాహకులకు ముందుగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను.

సామాజిక, ఆర్థిక, రాజకీయన్యాయం, భావనలో, భావవ్యక్తీకరణలో, విశ్వాసం విషయంలో స్వేచ్ఛ,ప్రతిపత్తి, అవకాశాల విషయంలో సమానత్వం, వ్యక్తిగౌరవం - ప్రాతిపదికగా ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వ రూపంగాను, సామాజిక జీవన విధానంగానూకూడా భారత ప్రజలు చేపట్టారు. ఈ ఆశాభావ వ్యక్తీకరణలు; మన ప్రజలు ఎంతో విలువయినవిగా పరిగణించి ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ విలువలూ మన రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. విజ్ఞానాన్ని, వున్నత విలువలను సంపాదించుటకు, విస్తరించటం వ్యాప్తి గావించడం అనేదే విద్యయొక్క లక్ష్యం.

విశ్వవిద్యాలయం ఒక సంస్థ. విద్య గరపడం దాని ప్రధానమైన విధి. అందువల్ల తమ విలువలను అందుకొనటానికి, తమ లక్ష్యాలను సాధించుకొనటానికిగాను తామెంచుకున్న గమ్యం వైపుకు భారత ప్రజలను నడిపించడం, మేధో సంబంధమైన నాయకత్వం వహించటం భారతీయ విశ్వ విద్యాలయాల ప్రధానమైన విధులలో ఒకటి. అదొక మహోదాత్తమైన విధి. మరోవైపున అగ్నిపరీక్ష. అందుకు ముమ్మరమైన బహుముఖ సన్నాహం, దానితోపాటే సాహసం, వివేచన కూడా అవసరం. భారత ప్రజలను తమ గమ్యంవైపుకు నడిపించటమనే కర్తవ్యంలో విశ్వవిద్యాలయానికి యింకొక్క విధి కూడా వుంది. రాజ్యాంగం అలా వుండగానే ప్రజాస్వామ్య ప్రబోధం జరుగుతుండగానే, 'అధికారం', 'శాస్త్రీయ పద్ధతిలో బీభత్సకాండ నిర్వహించడం' ప్రాతిపదికగా అధికారాన్ని చెలాయించటం- ప్రజాస్వామ్యాన్ని కూలద్రోయగలవని ప్రొఫెసర్ బాక్షి చెప్పాడు.ఆవిషయాన్ని ప్రపంచదేశాలచరిత్ర,మన రిపబ్లిక్ చరిత్ర రుజువు చేశాయి. గతంలో ఆ విధంగా కూలదోయడం జరిగింది. భవిష్యత్తులోనూ జరుగుతుంది. అదిఎల్లెడలా జరిగింది. ఎక్కడయినా సంభవమే. స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయ యంత్రాంగం ప్రజాస్వామ్యానికి కావలి కుక్కగా పనిచేస్తుంది. దాన్ని కూలదోయకుండా నివారించుతుంది. వర్తమాన సంఘటనలపైన, ధోరణులపైన విమర్శకుడుగా విశ్వవిద్యాలయం వ్యవహరించాలి. ప్రజాస్వామ్యాన్ని హరించకుండా నివారించేందుకు తగిన విధంగా ప్రజాభిప్రాయాన్ని అది తీర్చిదిద్దాలి. స్వతంత్ర ప్రతిపత్తి లేకుండా, ప్రభుత్వాధికారాన్నే అంటిపట్టుకుని ప్రేళ్లాడుతుండే విశ్వవిద్యాలయానికి సిసలయిన విద్యాబోధనా స్వాతంత్ర్యం వుండదు. ప్రజాసామ్యం హరించబడకుండా నివారించే శక్తిగా ఎంతమాత్రం ఉండజాలదు. ఎందుకంటే, తనకు స్వతంత్ర ప్రతిపత్తి లేకపోవటంలోనే, అది ప్రజాస్వామ్యాన్ని కూలదోయటానికి రూపొందించబడే యంత్రాంగంలో అంతర్భాగంగా తయారయ్యే ప్రమాదం వుంది. అంతేకాదు, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడని విశ్వవిద్యాలయానికి పటిష్టమైననాయకత్వాన్ని అందించటానికి అవసరమైన విశాల ప్రాతపదిక వుండదు. మేధో సంబంధమైన నాయకత్వాన్ని సమకూర్చటమనే పాత్రను నిర్వర్తించగల స్థితిలోనూ వుండదు.

విశ్వ విద్యాలయం స్వతంత్ర ప్రతిపత్తి అంటే, జాతీయ జీవన ప్రధాన వాహినినుండి విశ్వ విద్యాలయాన్ని దూరంగా ఉంచటంకాదు. అలా వుంచితే రాజ్యంలోపలనే మరొక 'వున్నత వర్గపురాజ్యాన్ని'ఏర్పరచటమే అవుతుంది.అదికాదు కావలసింది. విశ్వ విద్యాలయ యంత్రాంగాన్ని ఒక ప్రజా స్వామ్య శక్తిగా విషయ పరిజ్ఞానంపొందిన ప్రజాభిప్రాయకర్తగా విశ్వ విద్యాలయ యంత్రాంగాన్ని తీర్చిదిద్దడానికి స్వతంత్ర ప్రతిపత్తి అవసరం. అత్యున్నత రాజకీయాధికారాన్ని ప్రజలు తమ చేతుల్లోనే వుంచుకోవడం అవసరం. తద్వారానే వారు దీర్ఘకాల దృష్ట్యా తమకు ఎలాంటి సంస్థలు అవసరమో, తమకోసం అవి ఎలా పనిచేయాలో నిర్ణయించుకుంటారు. అయితే ప్రజాస్వామిక సమాజంలో పౌరుల హక్కులను సంరక్షించటానికి వారి సంక్షేమాన్ని సమకూర్చటానికి ఆ సమాజానికి సంబంధించిన సంస్థలు పనిచేయటం కూడా అవసరం.

విశ్వవిద్యాలయానికి స్వరూపాన్ని కల్పించడం, ధనాన్ని మంజూరు చేయటం ప్రభుత్వం వంతు. అంతమాత్రాన విశ్వ విద్యాలయ నిర్వహణపై ఆధిపత్యాన్ని తన పిడికిట బిగించుకోవాలనికాదు, విశ్వవిద్యాలయాన్నినిరంకుశాధికారయంత్రాంగంలో ఒక అంగంగా మార్చే హక్కు ప్రభుత్వానికిలేదు. విశ్వ విద్యాలయాన్ని సవ్యమైన పథంలో పెట్టేందుకుగాను, విశ్వ విద్యాలయాల లక్ష్యాలను, విధానాలను శాసన సభలే నిర్దేశించవచ్చు. ఇక ఆ తర్వాత, దానిని అమలు జరపడంలో పూర్తిస్వేచ్ఛ విశ్వవిద్యాలయానికే వుండాలి. ఆతర్వాత విశ్వ విద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తిలో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని జోక్యం వుండరాదు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన నిర్ణయాలుచేసే సెనేటు, సిండికేటు, అకాడమిక్ కౌన్సిల్ వంటి సంస్థలలో నిరంకుశ అధికార శక్తులకు స్థానం లేకుండా తొలగించడం ద్వారానే దీనిని సాధించటం సాధ్యమవుతుంది. అయితే, విశ్వవిద్యాలయ విద్యకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రభుత్వ వైఖరిని వివరించటానికి, ఆర్థిక తదితర విషయాలపై సలహాఇచ్చేందుకుగాను ఈసంస్థలో ప్రభుత్వ ప్రతినిధులు కొందరుండడం అవసరమే. కాని, అలాంటిప్రభుత్వ ప్రతినిధులకు ఓటింగుహక్కు వుండరాదు. సెనేట్,సిండికేట్, అకాడమిక్ కౌన్సిల్ సభ్యత్వాలు ఎన్నికలద్వారా మాత్రమే రావాలి, సభ్యులను నామినేట్ చేయటమనేదే వుండరాదు. 'ప్రసిద్ధ ప్రొఫెసర్లు' అనే పేరుతో నామినేట్ చేసే సందర్భంలో, వారి వారి ప్రాముఖ్యతను నిర్ణయించేది ప్రభుత్వాధికారం చేతుల్లో

వున్న వారికి వారు ఎంత మేరకు లోబడివుంటారు అనే దాన్ని బట్టి నిర్ణయించటం జరుగుతుంటుంది. ఇతర జీవన రంగాలలో 'ప్రముఖ పౌరులు' అనే వారిని నిర్ణయించే సందర్భంలోనూ సాధారణంగా అధికారంలోవున్న రాజకీయ పార్టీతో వారికిగల అనుబంధాన్ని బట్టే వారి ప్రాముఖ్యతను నిర్ణయించుతుంటారు. అందువల్ల 'ప్రసిద్ధ ప్రొఫెసర్లు', 'ప్రసిద్ధపౌరులు' అనే పేరుతో సయితం నామినేట్ చేయడం తగదు.

పరిపాలనా క్రమంలో పాలకులు అత్యున్నత స్థాయివరకు పాల్గొనడం జరగాలనే నిజమైన ప్రజాస్వామ్యం ఆకాంక్షించుతుంది. తమ జీవిత సర్వస్వాన్ని సంస్థలో పెట్టుబడిగా పెట్టిన ఉపాధ్యాయులు, తమ భవిష్యత్తునంతా ఆ సంస్థలపైనే పెట్టుకున్న విద్యార్థుల అభిప్రాయానికి పాటింపు వుండటం అవసరం. నిజానికి ఆ సంస్థల నిర్వహణలో వారిదే పైచేయిగా వుండాలి. విశ్వ విద్యాలయంపట్ల ఆసక్తిగలిగిన ప్రధానమైన యితర శక్తులకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించవచ్చు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ఇతర ప్రతినిధులు ఎంతెంతమంది వుండాలి అనేది ఏ విశ్వవిద్యాలయానికి ఆ విశ్వవిద్యాలయం వేరువేరుగా నిర్ణయించుకోవచ్చు.

తమ ప్రతిపత్తికి, తమవుద్యోగానికి భద్రత లేకపోవటం కారణంగా ఉపాధ్యాయులలో అత్యధిక సంఖ్యాకులు నిరాశా నిస్పృహలు అలముకున్న స్థితిలో వుండగా, విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాతంత్ర పద్ధతులనుకు గూర్చి మాట్లాడటం నిష్ప్రయోజనమని నేను స్పష్టం చేయదలచాను. పలువురు ఉపాధ్యాయుల ప్రతిపత్తికి చట్టబద్ధమైన రక్షణలేదు. విశ్వవిద్యాలయానికి - అధ్యాపకునికి మధ్య సంబంధం తరచు 'యజమాని - సేవక సంబంధం' మాత్రమే. విశ్వవిద్యాలయ నిర్వహణను ప్రజాస్వామ్య పద్ధతిలో జరపాలంటే దీనికి స్వస్తి చెప్పాలి. విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాస్వామ్యపద్ధతులు ప్రవేశ పెట్టటాన్నిగూర్చి మాట్లాడేముందు అధ్యాపకుల ప్రతిపత్తికి చట్టబద్ధమైన రక్షణ, వారి వుద్యోగానికి భద్రత కల్పించడం ఆవశ్యకం.

విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాస్వామిక పద్ధతి ప్రవేశ పెట్టడం అంటే - (1) విశ్వవిద్యాలయం స్వతంత్రప్రతిపత్తి కలదిగావుండాలి. నిరంకుశాధికారవర్గపు బెడదలేకుండా వుండాలి. (2) విశ్వవిద్యాలయ విద్యతో సరాసరి సంబంధం కలవారిచే నిర్ణయాలుచేసే సంస్థలకు ఎన్నుకోబడాలి. (3) యజమాని - సేవక సంబంధపు భద్రతారాహిత్యం నుండి అధ్యాపకులకు విముక్తి లభించాలి. ఇవి మౌలిక అవసరాలు- అవి లేనిదే విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాస్వామ్యం నెలకొనదు. విశ్వవిద్యాలయ నిర్వహణలో ప్రజాస్వామ్య పద్ధతులు నెలకొననిదే విద్యారంగంలో స్వేచ్ఛ వుండజాలదు. ఇతర జడ్జీలు గతంలో చెప్పిన మాటలను వుదహరించే అనవాయితీ మా జడ్జీలకు వుంది. విద్యారంగంలో స్వాతంత్ర్యాన్ని గూర్చి అమెరికన్ సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ వారెన్ చెప్పిన మాటలనుదహరించటం కంటే మిన్నగా నేను చెప్పగలిగింది లేదు.

ఆయన యిలా చెప్పాడు :

"ప్రజాస్వామ్య వ్యవస్థలో మన యువజనులకు మార్గదర్శకులుగా వుంటూ, శిక్షణ గరపేవారు నిర్వర్తించే కీలక పాత్రను ఎవ్వరూ తక్కువ అంచనా వేయరాదు. మన కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పనిచేసే మేధావులపై దేనినయినా బలవంతాన రుద్దేటయితే మన జాతి భవిష్యత్తుకే హాని కలుగుతుంది. ఇంకా కనిపెట్టవలసిన క్రొత్త విషయాలేవీ లేవనేటంతగా మానవుడు విద్యలోని ఏ రంగాన్నీ ఆకళింపు చేసుకోవటం జరగలేదు. సామాజికశాస్త్రం విషయంలో యిది మరింత వాస్తవం. తిరుగులేనివిగా అంగీకరించబడిన సూత్రాలంటూ అందులో ఏమయినావున్నా అవి బహుస్వల్పం, అనుమానం, అపనమ్మకాలతోకూడిన వాతావరణంలో పాండిత్యం, ప్రవర్ధమానం కాజాలదు విషయసేకరణకు, అధ్యయనానికి అంచనాకు రావటానికి, నూతన పరిణతిని, అవగాహనను పొందటానికిగాను ఉపాధ్యాయులకు విద్యార్థులకు సదా స్వేచ్ఛ వుండాలి. అదిలేకపోతే మన నాగరికత స్థబ్దతకు లోనవుతుంది. అంతరించిపోతుంది

నేనిప్పుడు చెప్పినదంతా ప్రాథమికసత్యం. ఆవిషయాలు ఈవరకే మీకు బాగా తెలిసినవే. అవన్నీ మీకు సువిదితమైనవే. వాటిని మీముందు తిరిగి చెప్పటంద్వారా నేను చేసింది సింగరేణికి బొగ్గు చేరవేయటమే. అయితే నన్ను ఇచ్చటికి ఆహ్వానించడంద్వారా నన్ను ఆ పని చేయమన్నది మీరే. అందువల్ల నేరం నామీదలేదు. తెలంగాణా ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం పదవ వార్షిక మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించుతున్నాను.

ఈ సభను మీరు జయప్రదంచేసి, మంటల గంటలను మ్రోగిస్తూ, మహోదయ ద్వారాలు ఇంకా ఎన్నో తెరుస్తారని ఆశిస్తూ, శాసిస్తూ ముగిస్తున్నాను.

## తుఫాను బాధితుల్ని ఆదుకోవటంలో కాకినాడ ఉపాధ్యాయుని ఆదర్శ కృషి

కాకినాడ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీ జి. చెన్నబసవయ్యగారు తుఫాను వచ్చిన రోజున ఫ్రేజరు పేటలో నున్న జాలరి కుటుంబాలవారు ఇళ్ళు మునిగి పోయి దీనావస్థలో నున్న సమయాన స్వయంగా వారందరిని తమ యింటికి తీసుకెళ్ళి కుటుంబానికి ఒక కేజీ చొప్పున దాదాపు 350 కుటుంబాలకు బియ్యం ఇచ్చి భోజన వసతి కల్పించారు. ఆర్తుల్ని ఆదుకోటానికి రు 600/- ఖర్చు పెట్టటమేగాక, యు. టి. యఫ్. కు రు. 10/-లు కానుక కూడా ఇచ్చారు. వారికి మా ధన్యవాదాలు!

## వివాహ కానుక

డా. రూపకుమార్, (యం.బి.బి.యస్.) చి॥ సౌ॥ రత్నవాణి (బి ఏ.) వివాహ సందర్భాన 21-10-76 న వరుని తండ్రి, రిటైర్డ్ టీచర్, కృష్ణాజిల్లా ముదినేపల్లి నివాసి శ్రీ అడుసుమిల్లి వీరరాఘవయ్య యు.టి.యఫ్. కిచ్చిన కానుక రు. 116/- — వధూవరులకు మా శుభాకాంక్షలు!

# మనమూ - మన ఆరోగ్యం

## గాయాలు

డా. యమ్. రామారావు (యం.బి.బి.యస్.)
ప్రజా వైద్యశాల, విజయవాడ.

ఏదైనా దెబ్బ తగిలినపుడు లేక కోసుకొన్నప్పుడు శరీరంలోని కొన్ని కణాలకు జరిగే నష్టాన్ని గాయాలంటారు. ఇవి ముఖ్యంగా రెండురకాలు (1) కనిపించేవి. (2) కన్పించనివి

**కన్పించే గాయాలు :** కన్పించేవానిలో బ్లేడు లాంటి పదునైన సాధనంవల్ల ఏర్పడ్డ గాయాలు ఒకరకం. వాని నుండి రక్తం హెచ్చుగాపోతుంది కోసేటప్పుడేగాని ఆ తర్వాత నొప్పి తక్కువగావుంటుంది. ఆపరేషన్లప్పుడు ఏర్పడే గాయాలన్నీ ఈ రకానికి చెందినవి

రోడ్డు ప్రమాదాలవల్లగాని, కర్రదెబ్బలవల్లగాని ఏర్పడే గాయాల అంచులు కమిలి వుంటాయి. గాయానికి చుట్టూ ఉన్న కొంతభాగం కూడా దెబ్బ తింటుంది. రోడ్డు ప్రమాదాలవల్ల గాయాలు ఏర్పడినపుడు దుమ్ము ధూళీ చేరి ప్రమాదకరమైన క్రిములకు స్థావరంగా మారవచ్చు. ఈ రకం గాయాలలో రక్తస్రావం తక్కువగా ఉంటుంది. నొప్పి ఎక్కువగా ఉంటుంది.

కత్తులు, మేకులు, సూదులు, తుపాకీగుళ్లు మొదలైన వాటివల్ల ఏర్పడే గాయాలు మరోరకం. ఈ గాయాలు పైకి చిన్నవిగా కనిపించినా ఎక్కువ ప్రమాదకరమైనవి. వీటివల్ల లోపలి అవయవాలు, రక్తనాళాలు, నరాలు దెబ్బతినే అవకాశం వుంది. క్రిములు లోపలి అవయవాలకు చేరటంవలన చీము వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ధనుర్వాతం లాంటి ప్రమాదకరమైన జబ్బులకు దారి తీయవచ్చు.

క్రిమి కీటకాలు కుట్టటంవల్ల, పాముకాటువల్ల, పిచ్చి కుక్కలు కరవడంవల్ల ఏర్పడే గాయాలు మరోరకం. ఇవి విష గాయాలు. కీటకాలు కుట్టినపుడు వాపు, దురద, ఎర్రపడటం వుంటుంది. ప్రతి పాముకాటు ప్రమాదకరమైనది కాదు. చాలా రకాల పాముల్లో విషం ఉండదు. పాముకాటు మంత్రాలతో నయమైనదని చెప్పుకొనేవన్నీ ఇలాంటి పాములకు చెందినవే. త్రాచుపాము లాంటి కొన్నిమాత్రమే ప్రమాదకరమైనవి. అలాగే కుక్క కరిచినంత మాత్రాన భయపడనక్కరలేదు. పిచ్చికుక్క అయితేనే ప్రమాదం. పిచ్చెక్కిన కుక్కలు పదిరోజుల కంటే ఎక్కువ బ్రతకవు. కాబట్టి కరిచిన కుక్క 10 రోజుల తర్వాత బ్రతికివుంటే దాన్ని మంచికుక్కగా లెక్కించవచ్చు పిచ్చికుక్క కాటుకు వెంటనే Anti Rabis ఇంజక్షన్ చేయించుకోవాలి.

కాలటంవల్ల, వేడి ద్రవాలు పడటంవల్ల ఏర్పడే గాయాలు మరోరకం. వీటివల్ల చుట్టూ ఉన్న శరీరం కూడా దెబ్బతింటుంది.

**కనిపించని గాయాలు :** కొన్ని సందర్భాలలో కొన్ని చిన్న చిన్న దెబ్బలు తగిలినప్పుడు పైచర్మం బాగానే ఉన్నట్టు కన్పించవచ్చు. కాని లోపలి కండరాల నుండి రక్తం చిమ్మిర్చి వాపు, నొప్పి కలగవచ్చు అలా చిమ్మిర్చిన రక్తం హెచ్చుగా ఉన్నప్పుడు చర్మం కమలటం, నల్లబడటం జరగవచ్చు.

చర్మం బాగానేవున్నా లోపలి రక్తనాళాలేవైనా చిట్లినప్పుడు రక్తం గూడుకడుతుంది. వాపునొప్పి వుంటుంది. కొద్దిపాటి రక్తం గూడు కట్టినపుడు Ebsarb అయిపోవచ్చు. కొన్నిసందర్భాలలో క్రిములుచేరి చీముపట్టవచ్చు.

కీళ్ళదగ్గర దెబ్బతగిలినప్పుడుకీలును చుట్టివుండేCapsule చిరిగి నొప్పి, వాపు ఏర్పడవచ్చు.

**చికిత్స :** ఇదిముఖ్యంగా రెండురకాలు 1. దెబ్బకు చేయవలసిన చికిత్స. 2. రోగి ఆరోగ్యాన్నిపెంచి గాయం త్వరగామానేందుకు ఉపకరించే చికిత్స. పొరగాయంమీద దుమ్ము,బాక్టీరియాలాంటిక్రిములు చేరి కలుషితంచేయకుండాను గాయం అంచుల దగ్గరగావుంచి త్వరగా మానేందుకు కట్లు గడతాము.

నెత్తురుగానీ, చీముగానీ, రసిగానీ గాయంనుండి హెచ్చుగావచ్చే అవకాశం వున్నప్పుడు అవిలోపల గూడు కట్టకుండా బయటికి వచ్చేందుకు త్రోవవుంచటం అవసరం. ఇందుకోసం Sterile చేయబడిన రబ్బరు ముక్కలుగాని గాజు గుడ్డగాని ఉపయోగిస్తారు.

గాయాలపై కట్టినకట్లు పొడిగా ఉన్నంతకాలంక్రిములు గాయాన్ని చేరకుండా నిరోధిస్తాయి. రక్తంతోగాని, రసితో గాని తడిచినపుడు క్రిములు ప్రవేశించటానికి సాధనాలు అవుతాయి.

కట్లువీలయినన్ని తక్కువసార్లు మార్చటం మంచిది. ఉదాహరణకు కుట్లు వేసినపుడు అవివిప్పేవరకు మార్చవలసిన అవసరంలేదు. కానికట్లుతడిచినా, కట్లుదగ్గర హెచ్చునొప్పిగా వున్నా, జ్వరం వచ్చినా (Infectionవలన) కట్టుమార్చటం అవసరమవుతుంది.

ప్రమాదవశాత్తు గాయాలు తగిలినపుడు, దుమ్ము దానితోపాటు సూక్ష్మక్రిములు వాటిల్లో ప్రవేశిస్తాయి. అందువల్ల గాయాన్ని శుభ్రంగా కడగడం అవసరం, ఇందుకోసం 'నార్మల్ సలైన్' వాడటం ఉత్తమం. డిస్టిల్డ్ వాటర్ గాని, మరగబెట్టి చల్లార్చిన నీరుగాని వాడవచ్చు. తరువాత foregn bodies ఏవైనా ఉంటే తీసివేయాలి. చనిపోయిన లేక చనిపోవడానికి సిద్ధంగాఉన్న కండరభాగాలను కత్తిరించి తీసి వేయాలి. తర్వాత గాయాన్ని మరోసారి కడగాలి. గాయపు అంచులు దగ్గరగా ఉన్నట్లయితే కుట్లువేయాలి. దానివల్ల గాయం త్వరగా మానుతుంది. తర్వాత ఏర్పడే మచ్చకూడా చిన్నదిగా ఉంటుంది. కుట్లువేయడానికి వీలులేనంత పెద్ద గాయం ఉన్నప్పుడు వీలయినంత త్వరలో వేరే దగ్గర చర్మం తీసి ఆ గాయానికి వేయడంద్వారా (Skin grafting) గాయం త్వరగా మానుతుంది.

కట్టు కట్టేటప్పుడు గమనించవలసిన విషయాలు: కట్టు ఊడదీసేటపుడు క్రింది పుండుకు అంటుకొని వుంటే దానిపై డిస్టిల్డ్ వాటర్ పోసి కొంచెంసేపు ఆగితే ఆ కట్టు సులభంగా వస్తుంది. దానివల్ల రోగికి బాధ తగ్గటమేగాక అప్పుడే పెరుగుతున్న 'granulaion tissue' దెబ్బ తినకుండా వుంటుంది.

గాయాన్ని వేరుగా, ప్రక్కనున్న చర్మాన్ని వేరుగా శుభ్రం చేయాలి. ప్రక్కనున్న చర్మాన్ని శుభ్రం చేయటానికి ఉపయోగించిన దూదిని గాయం మీద ఉంచరాదు. సూక్ష్మ క్రిములు సర్వాంతర్యాములు. చర్మం మీది సూక్ష్మక్రిములు గాయంలో ప్రవేశించటంవల్ల దానికి చీము పడుతుంది. పప్పు తినటంవల్ల, మజ్జిగ తాగటంవల్ల చీము పడుతుందన్న దురవగాహన మన ప్రజల్లో వుంది. అది నిజంగాదు. గాయంలోకి లేక శరీరంలోకి సూక్ష్మజీవులు ప్రవేశించినపుడు వాటిని శరీరం నిరోధిస్తుంది. రక్తంలోని తెల్లకణాలు, ఫాగోసైట్స్ మొదలైనవి వాటితో హోరాహోరి యుద్ధం చేస్తాయి. ఆ యుద్ధంలో మరణించిన కణాలు, సూక్ష్మజీవులు అక్కడ ఊరిన ద్రవ పదార్థం(సీరం)తో కలిసి చీముగా ఏర్పడతాయి.

గాయాన్నిముందు తడిదూదితో తుడిచిన తర్వాత, పొడి గాజుగుడ్డతో తుడవటం మంచిది. గాయం చుట్టూతా పొడిగా వుండటం వలన రోగికి చిరాకు వుండదు. క్రిములు ప్రవేశించే అవకాశంకూడా తగ్గుతుంది. గాయంపైన Sterial Goze వేసి అది జారిపోకుండా పైన కట్టుకడతారు. (గాజ్ ముక్కలను 120 °C వద్ద 15 నిముషాలు వేడిచేస్తే దానిమీద వున్న క్రిములన్నీ చనిపోతాయి. దానినే 'Sterial Goze' అంటారు.) గాయాలపై ఈగాజ్‌ను ఉపయోగించటం అవసరం.

కట్టుకట్టడానికి ఏదిపడితే అది ఉపయోగిస్తే దానిపైనున్న క్రిములుకూడా గాయంలో ప్రవేశించి గాయం మానటం మరింత ఆలస్యమవుతుంది. కొంతమంది 'ఉత్తగుడ్డ కట్టేరండీ.... మందేమీ వేయలేదు' అనివాపోతారు మామూలుగా గాయంపై మందులేవీ వాడనవసరంలేదు. వాడకుండటమే మంచిది. గాయానికి గాజ్ వేసి అంటుకుపోయి తీసినపుడల్లా రక్తం వస్తున్న సందర్భాలలోను, చీము హెచ్చుగావున్న సందర్భాలలోను క్రిమి సంహారకాలైన పూతమందులు వాడవచ్చు

గాయం లోతుగా ఉన్నప్పుడు లోపలివరకు గాజ్ పెట్టవలసివుంటుంది. దీనివల్ల గాయం లోపలినుండి మానుకు రావటానికి అవకాశముంటుంది. చీము లాంటిది ఏర్పడితే అది బయటికి రావటానికి అవకాశముంటుంది. రక్తస్రావాన్ని అపవలసి వచ్చినప్పుడు మినహా ఈ గాజ్ గట్టిగా కూరరాదు.

గాయం మానటం ముఖ్యంగా రెండు విధాలు. గాయం అంచు ఒకదాని కొకటి అంటుకొని ఉన్నపుడు చాలా కొద్దిగా మాత్రమే కొత్తకణాలు ఏర్పడితే సరిపోతుంది. ఇలాంటి గాయాలు త్వరగానూ, శుభ్రంగానూ మానతాయి. అందువలనే కుట్లువేసిన గాయాలు త్వరగా మానటం. ఇది మొదటి రకం.

గాయంయొక్క అంచులు దూరంగా వున్నప్పుడు ఎక్కువగా కొత్తకణాలు ఏర్పడవలసి వుంటుంది. అంచుల మధ్యనవున్న ఖాళీని కొత్తకణాలు నింపవలసివుంటుంది. అందువల్ల హెచ్చుకాలం పడుతుంది. పైనఏర్పడిన మచ్చ పెద్దదిగా ఉంటుంది. దానిలో స్వేదగ్రంథులుగాని, వెంట్రుకలునిగా వుండవు. ఇదిరెండో రకం.

**ఆహారం :** గాయం త్వరగా మానటానికి మాంసకృత్తులు, విటమిన్ 'సి' గల ఆహారపదార్థాలు తినటం అవసరం. నీరుకూడా హెచ్చుగా త్రాగటంద్వారా గాయంవలన ఏర్పడిన విషపదార్థాలు త్వరగా విసర్జింపబడతాయి.

**విశ్రాంతి :** రోగికి, గాయం తగిలిన భాగానికి కూడా విశ్రాంతి అవసరం. కీళ్ళ మీద గాయాలైనపుడు ఆ కీళ్ళను అపుడపుడూ కదిలించటం అవసరం.

## చందాదారులకు - కార్యకర్తలకు

1. పత్రిక మీకుచేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్కగల చందా నెంబరు డైరీలో నోట్‌చేసుకోండి.

2. అడ్రసు మార్పులుగాని, పత్రికఅందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా **చందా నెంబరు** తెలుపండి. లేనిచో పరిశీలించబడవు.

3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.

4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిస్టులు పంపిన, నంబర్లుయిచ్చి ఒకటి పంపగలం.

5. పత్రిక సొమ్ము యం. వో. చేయువారు, ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి. యం. ఒ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.

6. సంఘంసొమ్ము యం.ఒ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి.

7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు "IKYAUPADHYAYA" పేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపవచ్చు.

8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు "A. P. United teacher's federation" పేరట ఏ బ్యాంకునుండి అయినా క్రాసుచేసి పంపండి.

9. చెన్నుపాటి భవన నిధికి యం. ఒ చేయువారు ప్రధానకార్యదర్శి పేరను,బ్యాంకు డ్రాఫ్టు ద్వారాఅయిన "A. P. U. T. F. CHENNUPATI BUILDING FUND" అనుపేర ఏ బ్యాంకునుండి అయినా క్రాసుచేసి పంపించండి

10. పత్రికకు గాని, సంఘమునకు గాని, భవన నిధికి గానిసొమ్ముపంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేరపంపరాదు.

11. జీవిత చందాదారులు తమ ఫొటోలు పంపించినచాలు, నెగెటివ్‌లు అక్కరలేదు.

# చెన్నుపాటి స్మృతులు

# అమరజీవి శ్రీ చెన్నుపాటి

— యన్.వి. బసవయ్య

'నాన్నగారూ! తాతయ్య చనిపోయాడు!' మా వాడు పరుగెత్తుకొంటూ స్కూలుకు వచ్చి ఆందోళనగా చెప్పాడు.

"ఏ తాతయ్య?' అడిగేను ఆతురతగా.

"రేడియోలో చెప్పారు. బెజవాడ తాతయ్య! లక్ష్మయ్య తాతయ్య!"

— ఆ వివరం వినగానే పిడుగుపాటు పడినట్టు నిర్ఘాంతపోయ్యాను.

శ్రీ లక్ష్మయ్యగారితో మా వాడికి ఒక్క రాత్రే పరిచయం ఆ కొద్ది పరిచయంతోనే ఆయన "తాతయ్య" అయ్యాడు.

అలా పసివాళ్ళని కూడా ఆకర్షించగల మనస్తత్వం ఆయనది.

## కార్యకర్తల ఆత్మబంధువు

ఉద్యమ భవిష్యత్తు కార్యకర్తలపై ఆధారపడి వుంటుంది. కార్యకర్తల పట్టుదల, మనస్థైర్యం కుటుంబ పరిస్థితుల వలన కుంటుపడరాదు. అందుకని శ్రీ లక్ష్మయ్య కార్యకర్తల కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ చూపేవాడు. అలాంటి అనుభవం నాకు కలిగింది. నేనారోజు ఇంటివద్దలేను. లక్ష్మయ్యగారు వంటయింటిలోకి వెళ్ళి కొత్తమనిషిని చూసి చాటుకు పోతున్న మా శ్రీమతిని చూసి 'నేను లక్ష్మయ్యను. ఉపాధ్యాయ సంఘాలలో కార్యకర్తను' అంటూ మొదలిడి బిడ్డల క్షేమం కుటుంబ ఆర్థిక స్థితి అన్నీ అడిగారట! నా కుమారునిపిల్చి వడిలో కూర్చోబెట్టుకొని లాలించాడట! ఆ పరిచయంతోనే మా వాడికి తాత — మాయింటికి ఆత్మీయుడూ అయ్యారాయన. ఆతర్వాత ఇల్లుపట్టకుండా ఉద్యమంలో తిరిగే నాకు మా ఆవిడి సహకారం కూడా లభించింది. ఆయన బోధ ప్రభావం అటువంటిది.! అందువలనే కార్యకర్తల కుటుంబాలకు ఆయన ఆత్మబంధువు.

## ఆరోగ్యంకంటె కార్యక్రమం ముందు

ఎన్నికల సమయమది. శ్రీ లక్ష్మయ్య రేపల్లెలో కార్యకర్తల సమావేశానికి హాజరుకావల్సి వుంది. నర్సరావుపేట నుండి ప్రయాణం. నీళ్ళవిరోచనాలతో బాధపడుతునే బయల్దేరేరు బస్సు ఆపించుకొంటూ.... బాధతీర్చుకొంటూ విపరీత నీరసంతో వచ్చారు సమావేశానికి. 'నాకేం ఫరవాలేదు.... ముందు కార్యక్రమం సాగనీయండంటూ' కార్యకర్తల్ని ప్రోత్సహించి ఆ సమావేశాన్ని దిగ్విజయం చేశారు. అనారోగ్యం విషమించి అప్పుడు రేపల్లె హాస్పిటల్‌లో 4 రోజులు వుండవలసి వచ్చింది. ఇలా ఆయన శక్తి వున్నంత వరకు కార్యక్రమం ఫెయిల్ కానిచ్చేవారు కాదు.



**నిరాడంబరజీవి:** శ్రీ లక్ష్మయ్య గుంటూరుజిల్లాలో ఉపాధ్యాయ యం. యల్. సి. గా రెండుసార్లు పోటీచేశారు. 62 ఎన్నికలలో ఇంకో మహానాయకుని వెంట ప్రచారానికి వెళ్ళాను. ఆయన మకాంలు ట్రావెలర్స్ బంగాళాలు... సౌకర్యాలుండే హోటల్ రూములూ... ఆ తర్వాత లక్ష్మయ్యగారి వెంట ప్రచారానికి వెళ్ళి చీరాలలో ఓ రాత్రిగడపాల్సివచ్చింది. అక్కడికి చేరేసరికి హోటళ్ళలో భోజనంలేదు మజ్జిగ మాత్రం తాగాము. లోగడ అనుభవం గుర్తుకువచ్చి ట్రావెలర్స్ బంగాళాకి వెళ్దామన్నాను. అప్పుడాయన "మనదగ్గరున్న డబ్బు ఉపాధ్యాయుల రక్తబిందువులు. చాల జాగ్రత్తగా వాడాలి!" అంటూ ఓ పేద ఉపాధ్యాయుడింటికి తీసుకెళ్ళాడు. ఆయనిచ్చిన ఈతచాపల మీద ఆ రాత్రి గడిపాము. మహానాయకుల భోజులు కొడుతూ లాడ్జింగుల్లో సంఘం డబ్బు నీళ్ళలా ఖర్చుపెట్టేవాళ్ళని నేనెరుగుదును. ఆ వినాయకులే లక్ష్మయ్యగారి మీద ఆ తర్వాత అభాండాలు వేశారు. ఆర్థిక అరాచకత్వం ఆరోపించి విష ప్రచారం చేశారు.

**పరేంగిత అవగాహి:** ఇతరుల స్వభావాన్ని, వారి ఆలోచనను అంచనా వేయటంలో శ్రీలక్ష్మయ్య కడుదిట్ట. ఎన్నికలలో తిరిగేటప్పుడు ఆ రీడింగ్ అతి స్పష్టంగా ఉండేది. ఒంగోలు దగ్గర ఓస్కూల్లో ఇంటింటికీ తిరిగి టీచర్ల ఓట్లు నర్థించాము. అందరూ వాగ్దానం చేశారు. ఆప్యాయత కనపరిచారు. అందరి ఓట్లూ రావచ్చని భావించాను. ఒకాయన మాత్రం ప్రత్యేకంగా ఇంటికి తీసుకువెళ్ళి తన బాధలూ గాథలూ అరగంట చెప్పేడు. తిరిగి వచ్చేటప్పుడు "ఇక్కడ మనకొక్క ఓటు రాదు. ఆ ఇంటికి తీసుకువెళ్ళినాయన మాత్రం సెకండ్ ఓటు మాత్రం వేస్తాడు!" అంటూ తన అంచనాకుగల కారణాలు వివరించారు. నాకప్పుడర్థమయింది ఆయన ఎంత లోతుగా ఆలోచిస్తారో!

ఇలా ఆయన వ్యక్తిత్వం, ఓర్పు, నిగర్వం, త్యాగశీలత ఎందరో కార్యకర్తల్ని ప్రభావితుల్ని చేసింది. అందుకనే ఆయన "అమరజీవి లక్ష్మయ్య" ఉపాధ్యాయ లక్ష్మయ్య. ఉద్యమ పితామహ లక్ష్మయ్య!

## కండక్టు9న్‌లకు (కంటింజెన్సీ సిబ్బందికి) జీతభత్యాల చెల్లింపుపై వివరణ

శ్రీ ఎ. సూర్యారావు, సామర్లకోట.

కండక్టు9న్‌లకు ఒక్కొక్క సమితిలో ఒక్కొక్క విధంగా జీతభత్యాలు చెల్లించటంతో కొన్ని సమితులలో వారికి అన్యాయం జరుగుతున్నది. కాన కార్యకర్తల అవగాహన కొరకు జి ఓ ల మేరకు వివరణ యిస్తున్నాను.

(1) జి ఓ.యం.యస్. నెం 418 ఫైనాన్స్ డిపార్టుమెంటు తేదీ 11-11-70 ప్రకారం కండక్టు9న్‌లకు జీతం రు. 45/-లను పెంచుతూ 1-4-70 నుండి చెల్లింపవలసిందిగా ఆదేశించియున్నారు.

జి. ఓ. యం. యస్. నెం. 190 ఫైనాన్స్‌డిపార్టుమెంటు తేదీ 31-7-75 ప్రకారం వారి స్కేలు రివైజు చేస్తూ 1-5-75 నుండి రు 135/- గా నిర్ణయించారు. దానిపై జి.ఓ.యం.యస్. నెం. 8 ఫైనాన్స్ డిపార్టుమెంట్ 11-1-75 అర్డరు ప్రకారం పెర్సంటేజ్ అఫ్ డి. ఏ కు అర్హులని తెలిసింది. అనగా రు. 135/- పై 24 శాతం అనంతరం 43 శాతం, అతర్వాత 50 శాతం అయా తేదీల నుండి వర్తించుతాయి.

కాని చాలా సమితులలో పై జి. ఓ. లు వర్తింపజేయనందువల్ల కంటెంజెన్సీ స్టేఫ్‌కు అన్యాయం జరిగింది. ఉదాహరణకు తూర్పుగోదావరిజిల్లాలో జీతభత్యాలు చెల్లించిన తీరును వివరిస్తాను.

జి. ఓ. 418 ప్రకారం కంటెంజెన్సీ స్టాఫ్‌కు 1-4-70 నుండి రు. 45/-లు పెంచవలసిందిగా జిల్లాశాఖ 73 అక్టోబరులో జిల్లా కలెక్టరుకు రిప్రజెంట్ చేసింది. దానిపై అయన రు 45/-ల జీతం చెల్లించవలసిందిగా 11-10-73 న జిల్లాలోని అన్ని సమితి మేనేజిమెంట్లుకు ఆదేశాలిచ్చారు. కాని దానిలో ఏ తేదీ నుండి అనిగాని, జి. ఓ. ప్రకారం అనిగాని సూచించి యుండలేదు. దానిని అలుసుగా తీసుకొని 73 నవంబరు నుండి రు. 15/-లు జీతాన్ని, రు. 45/-లుకి పెంచుతూ అప్పటికి వున్న డి. ఎ. రు 91/- ల నుండి రు 71/- కి తగ్గిస్తూ సమితి అధికారులు (సామర్లకోట మొ॥) అర్డర్లు జారీ చెశారు. 1-4-70 నాటికి డి.ఏ. రు 71/-గా ఉన్నమాట నిజమే. కాని జి. ఓ. 418 లో జీతం పెంచుతూ, డి.ఏ. చెల్లించుటలో మార్పు లేదని తెలిపారు. వాస్తవంగా జి. ఓ. అమలు జరుగు నాటికి అనగా 1-11-73 కు డి ఏ. 91/-లు దీనికి విరుద్ధంగా 1-4-70 నాడున్న డి.ఎ అమలు చేశారు.

ఇక 1-4-70 నుండి 1-10-73 వరకుగల జీతం వ్యత్యాసాన్ని (రు 45-15) రు 30ల చొప్పున రావల్సిన ఎరియర్స్‌ను చెల్లించి యుండలేదు. కొన్ని సమితులలో అరియర్స్ బిల్లు చేయమనికూడ కోరియుండలేదు. అదేరీతిగ డి ఏ. వ్యత్యాసము 1-11-73 నుండి రావలసిన (రు 91-71) రు 20 చొ॥న ఏప్రిల్ 75 వరకు చెల్లింపవలసివున్నది. ఇక 1-5-75 నుండి జీతం + అడ్‌హాక్ డి. ఏ. చెల్లింప వలసివున్నది. ఇది తూ.గో. జిల్లాలో పాక్షికంగా అమలు జరిపారు. న్యాయంగా వారికి ఇప్పటిజీతం రు 135 లు, ఎ డి.ఎ. రు 67-50 మొత్తం రు 202-50 చెల్లించాల్సి వుంది.

కాన అసలే తక్కువ జీతం తీసుకొనే కంటింజెన్సీస్టేఫ్‌కు జి.ఓ. ప్రకారం న్యాయమైన జీతం ఇప్పించేందుకు మనం కృషి చేయాలి. జి ఓ. 190 అమలు జరువుటకు మనం పూనుకోవాలి. ఆ అవగాహనకు కంటింజెన్సీ స్టేఫ్ జీతభత్యాల పెంపుదల పట్టిక యీ క్రింద ఇస్తున్నాను.

### 1967 నుండి పెరిగిన కరువుభత్యము జీతము తెలుపు పట్టిక

| సీ. నెం. | పే లిమిట్ | జి ఓ యమ్.యస్. నెం. ఫైనాన్సు తేది | అప్పటికిఉన్న డి ఎ. రేటు | పెరిగిన డి.ఎ. | అమలులోనికి వచ్చు తేది | రివైజ్డు రేటు | ఎడెక్ డి ఎ. | జీతము + భత్యము మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | రు. 83 లోపు | 20 తేది 30-1-67 | రు. 35 | రు. 6 | 1-1-67 | రు. 41 | | రు. 86 |
| 2 | డిటో | డిటో | 41 | రు. 6 | 1-4-67 | రు. 47 | | రు. 92 |
| 3 | రు. 90 ,, | 4 తేది 6-1-68 | 47 | రు. 12 | 1-1-68 | రు. 59 | | రు. 104 |
| 4 | రు. 90 ,, | 145 తేది 8-6-68 | 59 | రు. 6 | 1-6-68 | రు. 65 | | రు. 110 |
| 5 | రు. 90 ,, | 17 తేది 20-1-69 | 65 | రు. 6 | 1-2-69 | రు. 71 | | రు. 116 |
| 6 | రు. 90 ,, | 204 తేది 23-6-71 | 71 | రు. 6 | 23-6-71 | రు. 77 | | రు. 122 |
| 7 | రు. 90 ,, | 120 తేది 10-3-72 | 77 | రు. 7 | 1-10-71 | రు. 84 | | రు. 129 |
| 8 | రు. 85 ,, | 89 తేది 31-3-73 | 84 | రు. 7 | 1-8-72 | రు. 91 | | రు. 136 |
| 1 | | 320 తేదీ 27-12-73 | | రు. 12% | 1-1-74 | రు. 91 | 16-30 | రు. 152-30 |
| 2 | | 8 తేది 11-1-75 | | రు. 24% | 1-1-75 | రు. 91 | 32-60 | రు. 168-60 |
| 3 | | 370 తేది 16-12-75 | | రు. 43% | 1-1-76 | | 58-00 | రు. 193-00 |
| 4 | | 428 తేది 29-9-76 | | రు. 50% | 1-10-76 | | 67-50 | రు. 202-50 |

గమనిక : 1. ఏప్రియల్ 75 వరకు జీతము రు. 45 లు గను, 1-5-75 నుండి డి.ఎ. మెర్జడు వేతనము రు. 135 లు గను గుర్తించవలెను.

2. ఎ.డి.ఎ జీతము భత్యము మొత్తముపై పర్సంటేజి అయా తేదీల నుండి కట్టవలెను.




## తాత్కాలిక తొలగింపు

(సస్పెన్షన్)

శ్రీ బి. వరసింహారావు

ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు నిరంకుశోద్యోగుల దురహంకారానికి గురియై సస్పెండ్ చేయబడటం మనం చూస్తుంటాం. అందువల్ల దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకోవటం అవసరం.

సస్పెన్షన్‌ను గురించిన నియమాలు యఫ్.ఆర్. 53, 54 లలో పొందుపరుపబడ్డాయి. సస్పెన్షన్ అంటే తాత్కాలిక తొలగింపు అంతేతప్ప అది నేరనిరూపణకాదు ... శిక్షకాదు. అంటే సస్పెన్షన్ పిరియడ్‌లో ఉద్యోగి ఉద్యోగంలో కొనసాగుతాడు. కాని ఉద్యోగ బాధ్యతలు మాత్రం నిర్వహించడు.

**తాత్కాలిక తొలగింపు-రకాలు :** దీనిలో మూడు రకాలున్నాయి. **1. విచారణకాలంలో తాత్కాలిక తొలగింపు** (సస్పెన్షన్ పెండింగ్ ఎంక్వయిరీ) : ఒక ఉద్యోగి తీవ్రనేరం చేసినట్టు ప్రాథమిక సాక్ష్యం ఉన్నపుడు పై అధికారులు అతనిని తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగించి అతనిపై విచారణ జరుపుతారు. పూర్తిగా విచారణ జరిగిన తర్వాత ఉద్యోగి నేరం నిరూపింపబడినప్పుడే అతను నేరం చేసినట్టు లెక్కింపబడుతుంది. విచారణకు వీలుకలిగించేందుకు మాత్రమే ఈ రకమైన తాత్కాలిక తొలగింపు చర్యతీసుకోబడుతుంది.

**2. శిక్షగా లెక్కింపబడే తాత్కాలిక తొలగింపు** (ప్యూనిటివ్ సస్పెన్షన్) : విచారణ తర్వాత ఉద్యోగి నేరం నిరూపింపబడినప్పుడు అతనికి తగిన శిక్షవిధింపబడుతుంది. కొన్నిసందర్భాలలో ఉద్యోగి నేరానికి వేరేశిక్షవిధింపకుండా తాత్కాలిక తొలగింపునే శిక్షగా అధికారి నిర్ణయింపవచ్చు. అలాజరిగినపుడు అదిప్యూనిటివ్ సస్పెన్షన్ అవుతుంది. ఈ రకమైన తాత్కాలిక తొలగింపు చర్య విచారణతర్వాత తప్ప ముందు తీసుకొనే అవకాశంలేదు.

**3. ఉద్యోగి అరెస్ట్ ఫలితంగా తీసుకోబడే తాత్కాలిక తొలగింపు** (సస్పెన్షన్ కాన్సిక్వెంట్ ఆన్ అరెస్ట్) ఉద్యోగి ఏదైనా నేరారోపణతో అరెస్టయి, అరెస్టు కాలం 48 గంటలకు మించితే అతను తాత్కాలిక తొలగింపులో వున్నట్టు లెక్కింపబడుతుంది. ఉద్యోగి 48 గంటలకు మించి డిటెయిన్ అయినప్పుడు కూడా తాత్కాలిక తొలగింపు క్రిందికి వస్తుంది. (అత్యయిక పరిస్థితి కాలంలో ఈరకమైన సందర్భాలు కోకొల్లలు.)

### తాత్కాలిక తొలగింపు—జీతం

తాత్కాలిక తొలగింపు కాలంలో ఉద్యోగికి అర్హతఉన్న జీతంరాదు. అతనికి జీవనభత్యం సబ్సిస్టెన్స్ అలవెన్స్ మాత్రమే వస్తుంది. అది అర్థవేతనం, దానికి తగిన కరువుభత్యం కలిపిన మొత్తానికి సమానంగా ఉంటుంది.

తాత్కాలిక తొలగింపుకాలం ఆరునెలలను మించినప్పుడు ఉద్యోగి జీవన భత్యంలో పెంపుదలకు, తగ్గింపుకు అవకాశం ఉంది. ఉద్యోగి బాధ్యతగాని, తగు కారణంగాని లేకుండా సస్పెన్షన్ కొనసాగినప్పుడు అతని జీవనభత్యం పెంచబడుతుంది. బాధ్యత, తగు కారణం ఉన్నప్పుడు అది తగ్గింపబడుతుంది. అయితే ఈ పెంపుదలగాని, తగ్గింపుగాని ఉద్యోగి పొందే జీవన భత్యంలో సగానికి మించకుండా ఉండాలి.

తాత్కాలిక తొలగింపు కాలంలో ఉద్యోగి ఏ యితర ఉద్యోగంగాని వృత్తిగాని వ్యాపారంగాని చేయనప్పుడే అంటే ఏ ఇతర ఆదాయం రానప్పుడే అతనికి జీవనభత్యం లభిస్తుంది. ఏదైనా ఇతర ఆదాయం లభించి అది జీవన భత్యానికన్నా తక్కువైనపుడు ఆ ఆదాయం పోగా మిగిలిన మొత్తమే అతనికి జీవన భత్యంగావస్తుంది. అది జీవనభత్యానికన్నా ఎక్కువైతే అతనికి జీవన భత్యంరాదు.

### తాత్కాలిక తొలగింపు—ఇంక్రిమెంట్లు

తాత్కాలిక తొలగింపు కాలంలోకూడా ఉద్యోగికి ఇంక్రిమెంటుకు అర్హత వుంటుంది. ఈ కాలంలో ఉద్యోగి ఇంక్రిమెంటు తేదీవస్తే ఆ తేదీకి అతని ఇంక్రిమెంటు మంజూరు చేయబడాలి. పెరిగిన వేతనానికి అనుగుణంగా జీవన భత్యం పెంచబడాలి.

### తాత్కాలిక తొలగింపు కాలంపై తుదినిర్ణయం

ఉద్యోగి సస్పెన్షన్ పీరియడ్ ఏవిధంగా లెక్కింపవలసింది విచారణ తర్వాత నిర్ణయించబడుతుంది. నేరం నిరూపింపబడి అతనికి శిక్షవిధింపబడినప్పుడు తాత్కాలిక తొలగింపు కాలం ఎలాలెక్కింపవలసిందికూడా నిర్ణయించబడుతుంది.

1. సస్పెన్షన్ పీరియడ్ శిక్షగా లెక్కింపబడవచ్చు.
2. ఈ పీరియడు పూర్తిజీతంరాని ఇతర విధంగా నిర్ణయింపబడవచ్చు.
3. ఉద్యోగి కోరినపుడు ఈ పీరియడ్ అతనికి అర్హత ఉన్నశెలవుగా మార్చబడవచ్చు.

విచారణ తర్వాత నిర్దోషిగా నిర్ణయింపబడినప్పుడు సస్పెన్షన్‌కాలం మొత్తం డ్యూటీగా లెక్కింపబడి పూర్తిజీతం వస్తుంది.

ఉద్యోగి అరెస్టయిన ఫలితంగా తాత్కాలిక తొలగింపులో వున్నప్పుడు కోర్టుతీర్పు వచ్చిన తర్వాత ఆ కాలంపై నిర్ణయం తీసుకోబడుతుంది.

ఉద్యోగికి శిక్షపడినపుడు పడిన శిక్షనుబట్టి అతనిపై తీసు

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ కె. రాములు, గౌరీదేవిపేట - ఖమ్మంజిల్లా**

ప్రశ్న : అన్ని మేనేజిమెంట్ల క్రింద పనిచేసిన సెకండరీ గ్రేడ్ మరియు బి.యిడి. క్యాడర్లకు, సెలక్షన్ గ్రేడ్‌కు ప్రమోషను పొందుటకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందా? ఏ ప్రాతిపధికమీద?

జవాబు : అవును జారీ చేసింది. గవర్నమెంటు సర్వీసులోని సెకండరీ గ్రేడులకు మొత్తము స్ట్రెన్తులో 25 శాతము బి.యిడి. లకు $\frac{1}{3}$ భాగముల ప్రాతిపదికల మీదను, నాన్‌గవర్నమెంటు సర్వీసులలోని సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల విషయములో "25% posts of Secondary Grade Teachers who are in the revised scale of Rs. 96-200 at the rate of 5% every year. Commencing from 1-4-74 shall be in the Selection Grade in the revised scale Rs. 200-10-240 in Schools under Local Bodies and Aided management" అని జి.ఓ.యం.యస్. నెం. 1196 ఎడ్యుకేషన్ తేది 30-11-73లో జారీచేసిన ఆదేశము ప్రాతిపదికమీదను బి.యిడి. ఉపాధ్యాయుల విషయములో One third of the Permanent posts of B.Ed. Assistants in the Pre revised scale Rs. 130-250 revised to Rs. 150-300 in Non Government Schools shall be in the revised scale of Rs. 230-480 (Grade I) subject to a maximum of 500 Posts put together under all managements each year Comencing from 1-4-74 till the total comes 1/3 of the Permanent Posts of B.Ed. Assistant, under each management అని జి.ఓ.యం.యస్.నెం. 968 ఎడ్యుకేషన్ తే 8-10-1973లో జారీచేసిన ఆదేశము ప్రాతిపదికమీదను ప్రతి సంవత్సరము పోస్టులు సృష్టించబడి, యీ క్యాడర్లు ప్రమోషన్ చేయబడుదురు

**శ్రీ టి. రామమూర్తిగుప్త, మిర్యాలగూడెం, నల్గొండజిల్లా**

ప్రశ్న : ఈసంవత్సరం జనవరి నెల పత్రికలో 'నియమ నిబంధనల' శీర్షిక క్రింద జి.ఓ.యం.యస్. నెం. 115 ఫైనాన్సు డిపార్టుమెంటు తే 18-3-1976 ననుసరించి వెకేషను డిపార్టుమెంటు వారికి సంపాదిత శలవు యుండునని తెలిపారు. అది గవర్నమెంటు నాన్‌గవర్నమెంటు ఉపాధ్యాయులకువర్తించునా? ఉపాధ్యాయులకు ఉపయోగపడే ముఖ్యమైన ఈ జి. ఓ. ను పత్రికలో ప్రచురికచకపోవుట చాలా విచారకరం. వెంటనే ప్రచురించాలని కోరుతున్నారు.

జవాబు : అవును - వర్తించును - లభ్యముగాని స్థితిలో వెంటనే ప్రచురించలేక పోయినందులకు మేముగూడా విచారపడుతున్నాము. అయితే ఆ జి ఓ.ద్వారా అదివ్వబడిన తేదీ 18-3-1976 నుండి మాత్రమే అమలులోనికి వచ్చిన సంపాదిత శలవు సదుపాయమును "Retrespective offect" లో తేదీ 1-11-1956 నుండి అమలులోనికి వచ్చునట్లుగా పొడిగిస్తూ జారీచేసిన మరియొక జి.ఓ. యమ్.యస్. నెం. 221 ఫైనాన్సు అండ్ ప్లానింగు డిపార్టుమెంటు తేది30-6-1977ను ఈసంవత్సర సెప్టెంబరు నెల సంచికలో ప్రచురించాం-పరిశీలించండి.

**శ్రీ కె. ఎ. ప్రసాద్, హైదరాబాద్**

ప్రశ్న : నేను ప్రస్తుతం హైస్కూలులో సెకండరీ గ్రేడు పోస్టులో పనిచేస్తున్నాను. నా స్కేలు రూ. 250-10-430 నేను యం.ఎ. (తెలుగు) సెకండ్ క్లాసులో ప్యాసైనాను. నాకు వేరేస్కేలు ఏమైనా యున్నదా? లేక అడ్వాన్సు యింక్రిమెంట్లు మంజూరు చేయుదురా? జి ఓ.తోసహా వివరించండి.

జవాబు; ఉన్నత యోగ్యతలతో సెకండరీ గ్రేడుపోస్టులో పనిచేస్తున్న మీకు ప్రత్యేక స్కేలు యేదియును లేదు. అయితే పోస్టుగ్రాడ్యుయేటుయైన మీకు సెకండరీ గ్రేడు స్కేలురూ.250-10-430 లో రెండు అడ్వాన్సు యింక్రిమెంట్లు జి. ఓ. యమ్. యస్. నెం. 928 ఎడ్యుకేషన్ తే 13-9-1977 నాటి ఆదేశముల మేరకు మంజూరు చేయబడుటకు అవకాశముంది. ఈ జి ఓ ను యీ సంవత్సరం సెప్టెంబరు నెల సంచికలో ప్రచురించాము. పరిశీలించండి.

---

కోవలసిన డిపార్ట్‌మెంట్ యాక్షన్‌ను అధికారులు నిర్ణయిస్తారు దానిలో భాగంగానే సస్పెన్షన్ పీరియడ్‌పై కూడ నిర్ణయం వుంటుంది.

ఉద్యోగి నిర్దోషిగా విడుదలయినపుడు ఆ కాలమంతా డ్యూటీగా పరిగణింపబడి పూర్తిజీతం ఇవ్వబడుతుంది.

ఉద్యోగిని డిటెయిన్ చేసిన ఫలితంగా అతను తాత్కాలిక తొలగింపులో వుంటే ఆ కాలం మొత్తం అతడు విడుదల అయిన తర్వాత డ్యూటీగా లెక్కింపబడి పూర్తిజీతం ఇవ్వబడుతుంది. దీనికి కారణం ఊహించటం పెద్ద కష్టంగాదు. ఏ కోర్టులోను విచారణకు పెట్టేందుకు వీలున్న ఏనేరమూ చేయనప్పుడు మాత్రమే ఒక వ్యక్తిని ప్రభుత్వం డిటెయిన్ చేస్తుంది.

తాత్కాలిక తొలగింపు కాలంపై నిర్ణయం తీసుకోబడ్డాక ఉద్యోగి పొందేజీతం అతనుపొందిన జీవనభత్యంకన్న ఎక్కువైన అందులో నుండి జీవనభత్యం మొత్తం మినహాయింపబడుతుంది. మిగిలిన మొత్తంమాత్రమే ఉద్యోగికి చెల్లింపబడుతుంది.

తాత్కాలిక తొలగింపులోనున్న ఉద్యోగికి అధికారుల విచారణగాని, కోర్టు విచారణగాని పూర్తిగాక ముందే మరణిస్తే అతని మరణంవరకు ఉన్న మొత్తం సస్పెన్షన్‌కాలం డ్యూటీగా లెక్కింపబడుతుంది. ఆ కాలానికి ఉద్యోగి కుటుంబం పూర్తిజీతం పొందుతుంది.

## సస్పెన్షన్ కాలంలో కోల్పోయినహక్కులపునరుద్ధరణ

నిర్దోషిగా నిర్ణయింపబడిన ఉద్యోగికి అతను సస్పెన్షన్ కాలంలో కోల్పోయిన హక్కులన్నీ పునరుద్ధరింపబడతాయి. అతను పొందిన నష్టాలు భర్తీ చేయబడతాయి.

ఈ కాలంలో అతనికన్న జూనియర్లు ప్రమోషన్లుపొంది ఉన్నట్లయినా వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయబడినా అవి పునర్విచారణకు వస్తాయి. ఉద్యోగికి ప్రమోషన్,రెగ్యులరైజేషన్ ముందువచ్చి ఆ తర్వాత జూనియర్లు ఆ లాభాల్ని పొందటం జరుగుతుంది.



## ప్రతి గ్రామానికి ఒక గట్టి పాఠశాల భవనం కట్టించాలి

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన తుఫాను సందర్భంగా పదివేల మంది జనం మరణించారు. పంటలు, పశువులు, ఇండ్లు సర్వ నాశనమైనాయి. కోట్ల విలువచేయు పంటలు నాశనమయ్యాయి. కొందరు ఉపాధ్యాయులు కూడా మరణించారు. మరెందరో నిరాశ్రయులయ్యారు.

పరిస్థితులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వెంటనే భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి, జిల్లా అధికారులకు విజ్ఞప్తులు అందించింది. అందు యీ క్రింది విషయాలు గలవు.

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మీనమేషాల లెక్క పెట్టక వెంటనే యుద్ధ ప్రాతిపదికపై బాధితులను ఆదుకోవాలని, వైద్యసౌకర్యాలు కల్పించాలని, తిండి, బట్ట, వసతి సౌకర్యాలు కల్పించాలని

2) రైతుకు శిస్తు రెమిషన్‌తో సహా, వ్యవసాయ అవసరాలన్నీ సమకూర్చి, స్వల్పకాలిక ఋణాలు మంజూరుచేయాలని

3) తిరిగి పనులు లభించేవరకు పేదలకు ఒక నెలరోజులు వరకు ఉచితంగా బియ్యం, ఇతరాలు అందించాలని.

4) అఖిలపక్ష కమిటీలు ఏర్పాటుచేసి, ప్రభుత్వం ఇచ్చు సొమ్ము మధ్యదళారీలపాలు కాకుండా చూడాలని.

5) మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని.

6) నిరాశ్రయులైన ఉపాధ్యాయులకు రెండు నెలల జీతము ఎక్స్‌గ్రేషియాగాను, మరి రెండు నెలల జీతము అడ్వాన్సుగాను యివ్వాలని.

7) ప్రతి గ్రామములో తుఫాను, వరదలనుండి రక్షణకు ఒకగట్టి పాఠశాల భవనము నిర్మించాలని.

8) కూలిపోయిన పాఠశాల భవనాలు వెంటనే పునర్నిర్మాణం చేయాలని రిప్రజెంట్ చేయబడిది.

ఈ అన్నింటిలో ప్రతి గ్రామానికి ఒక గట్టి పాఠశాల భవనం నిర్మించాలనే మన సూచన అందరి ప్రశంసలందింది. ప్రభుత్వం నుండి అందుకు హామీ లభించింది.

## అడ్వాన్సు, సి.డి. చెల్లింపు ఇతర జిల్లాలకు కూడా ఇవ్వాలి

ప్రభుత్వం ఒక నెలజీతం అడ్వాన్సుగాను, నిల్వవున్న మొత్తం సి. డి. చెల్లింపుకుగాను, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల ఉద్యోగులకు మాత్రం ఉత్తర్వులు ఇచ్చివున్నారు.

యు.టి.యఫ్. పక్షాన డిసెంబరు 1 వ తేదీన, ముఖ్యమంత్రి, పాఠశాలల విద్యా డైరెక్టరు, విద్యాశాఖ కార్యదర్శిగార్లకు లెటర్లు వ్రాస్తూ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖ, ఖమ్మం జిల్లాలలో తుపాను, వరద దెబ్బలకు గురయిన ప్రాంతాల యందలి అందరు ఉద్యోగులకు అడ్వాన్సు, సి.డి. చెల్లింపు వర్తించేలా తిరిగి ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుట జరిగింది.

## ఉత్సాహపూరిత వాతావరణంలో వడిగూడెం సమావేశం

ది 3-10-77న నల్గొండజిల్లా కోదాడ, హుజూర్‌నగర్ సమితుల ప్రాంతీయ సమావేశం వడిగూడెంలో శ్రీ యం.వీరారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. దాదాపు 80 మంది కార్యకర్తలు నలుమూలలనుండి హాజరయినారు. శ్రీ యం. గోపాలరావుగారి స్వాగతోపన్యాసం తర్వాత శ్రీ వి. వెంకటరెడ్డి కోదాడనుండి, శ్రీ బి. రోశయ్య హుజూర్‌నగర్ సమితినుండి శాఖా రిపోర్టులు యిచ్చారు. దాదాపు 15 మంది చర్చలలో పాల్గొన్నారు. యు.టి.యఫ్. కార్యక్రమాలను, దాని పోరవను, లక్ష్యాల్ని అభినందిస్తూ స్థానిక యస్.టి.యు. కార్యదర్శి శ్రీ ఆర్. మధుసూదనరావుగారు మాట్లాడారు. శ్రీ రామకృష్ణారావుగారు పశ్చిమ బెంగాల్‌లో ఉపాధ్యాయులకుకూడా పూజా బోనసు యిచ్చినందుకు ఆ ప్రభుత్వాన్ని అభినందిస్తూ మన ప్రభుత్వం కూడా యిచ్చేందుకు ఉపాధ్యాయ సంఘాలన్నీ కృషి చేయాలని కోరారు.

తరువాత జిల్లా అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ, రాష్ట్రకార్యదర్శి శ్రీ ఆర్. రాఘవయ్యగార్లు యు.టి ఎఫ్ రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలోను చేపట్టిన కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో సహితం ప్రభుత్వ అశాస్త్రీయ నిర్ణయాలకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ సందేశాలిచ్చారు.

ఆ తర్వాత కోదాడ సమితికి అధ్యక్షులుగా శ్రీ యం. గోపాలరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. గోపాలరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీవి. వెంకటరెడ్డి, కార్యదర్శిగా శ్రీవి. పిచ్చయ్యగార్లు, హుజూరునగరు సమితికి అధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. వీరభద్రరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ వసువులేటి భిక్షం, ప్రధాన కార్యదర్శిగా శ్రీబి. రోశయ్య కార్యదర్శిగా శ్రీఆర్. సాంబయ్యగార్లు తాత్కాలికంగా ఎన్నుకోబడినారు.

తరువాత ఎయిడెడ్ పాఠశాలలోని సిబ్బందికి సెలక్షను గ్రేడులను వర్తింపజేయాలని, మునగాల పరగణా నల్లగొండ జిల్లాలో విలీకరణ ఫలితంగా ఉత్పన్నమయిన ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డ్రాయింగ్ మాస్టర్లకు గ్రేడు I పోస్టులను యివ్వాలని, జిల్లా కేంద్రాలలో డిగ్రీపరీక్షా కేంద్రాలను నెలకొల్పి ఉపాధ్యాయులకు వసతి కల్పించాలని, 1-4-70 నాటినుండి ప్రధానోపాధ్యాయుల పునర్నియామకం చేయాలని, జిల్లా పరిషత్తులో శలవుల మంజూరిలో జరుగుచున్న జాప్యాన్ని తొలగించాలని, యస్.జి.బి.టి. వారి సెలక్షన్ గ్రేడులను సత్వరంగా వెంటనే యివ్వాలని, అన్ని కేడరులలో అదనపు విద్యార్హతలున్నవారికి అదనపు యింక్రిమెంట్లు యివ్వాలని పశ్చిమ బెంగాలులోవలె ఉపాధ్యాయులకు కూడా రాష్ట్ర

ప్రభుత్వం బోనను యిప్పించాలని తీర్మానాలు ఆమోదింపబడినవి. శ్రీ జి. గోపాలరెడ్డిగారు చెన్నుపాటి భవన నిధికి రు. 50 లున, జీవితచందా రు. 116 లును, శ్రీ కె. యాదగిరి రావుగారు జీవిత చందా 116 లు వాగ్దానం చేశారు.

యు టి ఎఫ్. కార్యక్రమాలను జయప్రదం చేయాలని, దాని పతాకం క్రిందే అన్నివర్గాల ఉపాధ్యాయులకు రక్షణ వుంటని, డిశంబరులో జరిగే ఉద్యమ క్లాసులు జయప్రదం చేయాలనే ఉత్సాహపూరిత నిర్ణయాలు గైకొన్నారు. శ్రీ వి. వెంకటరెడ్డి గారి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం ముగిసింది.

**మోత్కూరు సమితి శాఖ :** నల్గొండ జిల్లా, మోత్కూరు సమితి యు.టి.యఫ్. శాఖ కౌన్సిల్ సమావేశం 30-10-77 న మోత్కూరులో శ్రీ కె. కృష్ణమూర్తి శర్మగారి అధ్యక్షతనజరిగింది. సమితిశాఖ ప్రధానకార్యదర్శిశ్రీ సి. హెచ్. పిచ్చిరెడ్డి సమర్పించిన కృషి నివేదికపై చర్చల్లో సర్వశ్రీ యం. మధుసూదనరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జి. రాజిరెడ్డి, జి. రాంరెడ్డి టి. ప్రతాపరెడ్డిగార్లు పాల్గొని సంఘాభివృద్ధికి తగు సూచనలు చేశారు. నివేదిక లామోదింపబడిన పిదప శ్రీ సి. హెచ్. మల్లయ్య సమితిశాఖ కార్యదర్శిగా ఎన్నికయ్యారు వివిధ క్యాంపెయిన్లు సాగించటానికి కార్యక్రమం తీసుకొన్న తర్వాత పండుగ అడ్వాన్సులు చెల్లించాలనీ, సి. డి. రెండవ వాయిదా పంపిణీ చేయాలని, ఇంక్రిమెంట్లు బకాయిలు టి.టి.ఎ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు.

**నకిరేకల్ సమితిశాఖ :** నలగొండజిల్లా నకిరేకల్ సమితి శాఖ కార్యవర్గ సమావేశం 2-10-77న శ్రీ కె. శివారెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి జానయ్య కృషి నివేదిక సమర్పించారు. జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. కృష్ణమూర్తి, శ్రీ పి. సత్యనారాయణ రాష్ట్ర, జిల్లా ఉద్యమ రిపోర్టు లిచ్చారు. భువనగిరి సమితి శాఖ కార్యదర్శి శ్రీ భాస్కరరాజు, సూర్యాపేట సమితి శాఖ కార్యదర్శి శ్రీ రవిశంకరశర్మ, శ్రీ వెంకటేశ్వర్లు తుంగమర్తి సమితి శాఖ కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి, నకిరేకల్‌లో సమితి శాఖకు చెందిన శ్రీ కె. సంజీవరడ్డి పై సమావేశానికి హాజరై సందేశాలిచ్చారు. పిదప 19 అంశాలకు చెందిన తీర్మానాలు ఆమోదించారు.

**బహూకరణ :** హైదరాబాద్, చీఫ్ ఇంజనీరింగ్ ఆఫీసుతో పనిచేస్తున్న శ్రీ జి. శ్రీరాములు (జూనియర్ ఇంజనీర్) హైదరాబాద్ నగర యు.టి.యఫ్. శాఖకు రు. 116/- విలువగల లెటర్ హెడ్స్, విజిటింగ్ కార్డులు, కవరు బహూకరించారు. వారికి నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. పుల్లారావు కృతజ్ఞతలు తెలియ జేశారు.

**కొత్తగూడెం కౌన్సిల్ :** ది. 6-11-77 న యు.టి.యఫ్. కొత్తగూడెం సమితి శాఖ కౌన్సిల్ సమావేశం జూనియర్ కళాశాలలో శ్రీ ఆర్. శ్రీరాములుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్యగారు ప్రత్యేక ఆహ్వానితులుగానూ, శ్రీ వి. రామకోటయ్యగారు ముఖ్య అతిధిగానూ పాల్గొన్నారు.

సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జానకిరామారావు కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. గత ఆరుమాసాలుగా సమితిలో ఉపాధ్యాయుల సమస్యలు ఎలాగ పేరుకుపోతున్నది, వాటిని పరిష్కరించేదుకు సంఘం చేసినప్రయత్నాలు ఎందువల్ల ఫలించకుండాపోతున్నదీ ప్రధాన కార్యదర్శి తమ నివేదికలో సమీక్షించారు.

సర్వశ్రీ సి. హెచ్. రోశయ్య, వి. రామకోటయ్య, పి. కృష్ణమూర్తి, ఎ. నరసయ్య పి. జనార్దనరావు, ఎం. రామమోహన్‌రావు, ఎన్. లక్ష్మయ్య, జి లక్ష్మీకాంతంగారలు తదితరులు చర్చల్లో పాల్గొని ఉపాధ్యాయ సమస్యల్ని పట్టించుకొనని కొత్తగూడెం సమితి మేనేజిమెంటును తీవ్రంగా నిరసించారు. అలాగే ఖమ్మం జిల్లా పరిషత్‌లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వుండిపోవడం పట్లకూడా వారు తమ ఆందోళనను వ్యక్తపరచారు. సమస్యా పరిష్కారానికి అన్ని సంఘాలవారిని కలుపుకొని సమిష్టిగా ప్రత్యక్షచర్య చేపట్టడం తప్పమార్గాంతరం లేదని చర్చల్లో పాల్గొన్నవారంతా ఏకగ్రీవాభిప్రాయాన్ని వెల్లడించారు. చర్చల అనంతరం రెండు నివేదికలు ఆమోదింపబడ్డాయి.

శ్రీ జి. లక్ష్మయ్యగారు తమ సందేశం వినిపిస్తూ మహాసభల అనంతరం యు.టి.ఎఫ్ రాష్ట్రంలో ఎలా తిరుగులేని శక్తిగా తయారైంది తెలిపి, ఖమ్మం జిల్లాశాఖ కృషిని, రాష్ట్ర స్థాయిలో సంఘం చేపట్టిన కార్యక్రమాలను సంగ్రహంగా వివరించారు. పిదప కార్యకర్తలు యూనిట్సు వారిగా సభ్యత్వం చేర్పించేందుకు తమ తమ కోటాలు తీసుకొని ఉత్సాహంగా కదలిపోయారు.

## హైదరాబాద్ నగరంలో
## ఎయిడెడ్ టీచర్ల రక్షణకైనిల్చిన యు.టి.యఫ్.

హైదరాబాద్, మలక్‌పేట, నైవహూ మెమోరియల్ హైస్కూల్లో పి.యి.టి. గా పనిచేస్తున్న శ్రీ వి. అంజనేయమూర్తిని ఆ మేనేజిమెంటు ఎట్టికారణాలు తెలియ జేయకుండా సంవత్సరం క్రితం తొలగించటం జరిగింది. ఆ సమస్యపై శ్రీ యం.జె మాణిక్యారావు (యమ్ యల్.సి.) శ్రీ శివరామరాజు, (యమ్.యల్ సి.) శ్రీ టి.పుల్లారావు నగరశాఖ ప్రధాన కార్యదర్శి) డి.యి ఓ. కార్యాలయానికి 30-8-77న రిప్రజెంటు చేసి ఆ టీచర్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనేట్టు చర్యలు గైకొనాలని, ఎట్టికారణాలు లేకుండా 'సర్వీసునుండి తొలగించటం 'ప్రయివేటు పాఠశాలలబిల్లు, అధికరణం (11) ని అతిక్రమించినట్టేనని వివరించారు. దానిపై శ్రీ డి.యి.ఓ. ఆ టీచర్‌ను చేర్చుకోవాలని మేనేజిమెంటుకు సెప్టెంబరు 2న ఉత్తర్వు జారీజేసి మూడు రోజుల లోపల రిమార్కులు పంపవలసిందిగా ఆదేశించారు. కాని మేనేజిమెంటు ఆ ఉత్తర్వులు ఖాతరు చేయలేదు. మళ్ళీ నగర డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంటనే చేర్చుకోవాలని ఆదేశించగా దాన్నికూడా లెక్క చేయలేదు.

దానిపై నగర యు. టి. యఫ్. శాఖ తరపున ప్రధాన

కార్యదర్శి ఆ అక్రమాన్ని ఖండిస్తూ, మేనేజిమెంటు సదరు టీచర్‌ను సెప్టెంబరు 17 లోపల తిరిగి సర్వీసులోకి తీసుకోక పోతే 19 నుండి హైస్కూలు ముందు నిరాహారదీక్ష సాగించగలమని మేనేజిమెంటుకు తెలియజేశారు. అదే సమయంలో మాలిక్‌పేటకాలనీ అసోసియేషన్ సెక్రటరీ కూడా మేనేజిమెంటుకు దాన్ని బలపరుస్తూ మెమోరాండం ఇచ్చారు.

ఇది ఇలా ఉండగా సెప్టెంబరు 17 న సదరు టీచర్ని మేనేజిమెంటు నిర్బంధించి అనాగరిక పద్ధతులలో బెదిరించి యు. టి. యఫ్. సభ్యుడిగా చేరినందుకు ఆయనతో క్షమాపణ పత్రం వ్రాయించుకొని 19 న సర్వీసులోకి తీసుకొన్నట్టు ప్రకటించారు.

ఈ కుట్రనంతా యు.టి యఫ్. కార్యదర్శి నగర విద్యా శాఖాధికారితో విశదీకరించగా ఆయన టీచర్ రక్షణకు దృఢ సంకల్పం ప్రకటించారు. ఈ విధంగా అధికారుల తోడ్పాటు, యు. టి. యఫ్. కృషి వలన శ్రీ ఆంజనేయమూర్తి తిరిగి ఉద్యోగంపొంది కంటిన్యూ అవుతున్నాడు.

విశేష మేమిటంటే యీ స్నేహా మెమోరియల్ హైస్కూల్, సెక్రటేరియట్ ఉద్యోగస్థులచే 1965 లో స్థాపింపబడింది. మేనేజిమెంటులో ప్రభుత్వోద్యోగులు గౌరవనీయమైనఉన్నతాధికారులున్నాయి. మరి వంచేచేను మేసినట్టు-బాధ్యతాయుత పదవుల్లోవుండి విద్యాశాఖాధికార్ల ఆర్డర్లను ధిక్కరించి స్వయం సామ్రాజ్యం జరపటం, నిరకుంశ పద్ధతుల్లో టీచర్ల వృత్తి భద్రతకు భంగం కలిగించటం, వారికే చెల్లు.

**వరంగల్ పట్టణ శాఖ:** 6-11-77న పట్టణకార్యవర్గ సమావేశం శ్రీ పి. చక్రపాణి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి కొమరయ్య సమర్పించిన కార్యదర్శి నివేదికపై పలువురు పాల్గొన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ యం. లక్ష్మీనారాయణ సందేశ మిచ్చారు. పిదప పట్టణ సభ్యత్వం 800 చేయాలని, ప్రతి కౌన్సిలర్ పత్రిక చందాదారుగ చేరాలని, భవన నిధి వసూలు చేయాలని నిర్ణయాలు తీసుకున్నారు. పిదప ఉస్మానియా యూనివర్సిటీలో బి ఇడి కరస్పాండెంట్ కోర్సు పెట్టాలని. ఎస్ జి.బి.టి. ఉత్తీర్ణులైన ఇ.జి.బి.టి. ఉపాధ్యాయులకు 12-12-66 నాటి స్కేలు ఇవ్వాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు. జి ఓ ఆర్ సి. నెం. 1655 తేదీ 3-11-77 ప్రకారం 76-77 సం. కొరకు గ్రాంటు రిలీజ్ చేయించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, ఎం.ఎల్.సి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**వరంగల్లుజిల్లాశాఖ రాయబారాలు:** 4-10-77న జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీ జె. కనకయ్య జడ్.పి. ఎడ్యుకేషనల్ ఆఫీసరుగార్నికలిసి గత అరునెలలనుండి పెండింగులోనున్న సప్లిమెంటరీ బిల్స్ పాసుచేయాలని, శ్రీ బి. ప్రొసెన్స్‌గార్ని సెలక్షన్‌గ్రేడ్ లిస్టులో చేర్చాలని. యి.ఓ బి.టి. పోస్టుల్లో పనిచేస్తూ యస్. జి బి.టి. పాసయిన టీచర్లకు అప్‌గ్రేడ్ ఇవ్వాలని, మ్యూచువల్ బదిలీలు జరపాలని రాయబారం జరిపారు. ఆ సమస్యల్ని వెంటనే పరిష్కరించగలమని అధికారులు హామీ ఇచ్చారు.

అలాగే డి,యి.ఓ,గార్ని కలిసి హెచ్.పి.సి. ఫిక్సేషన్ వెంటనే జరపాలనీ, ఎయిడెడ్ టీచర్ల జీతాలు వెంటనే ఇవ్వాలనికోరేరు. దానికై చర్యలు తీసుకోవటం జరిగింది.

శ్రీ జి. మల్లయ్య 13-10-77 నుండి మూడు రోజులపాటు జడ్ పి. లో అధికారులను కలసి 150 మంది పంచాయత్ టీచర్ల జి.పి.యఫ్. సరిచేయించి, అక్కౌంటు స్లిప్పులు విడుదల చేయించటం, అడ్వాన్సులు మంజూరు చేయించటం జరిగింది. ఫలితంగా 18-10-77న అందరికి చెక్కులు ఇవ్వబడినవి.

అలాగే 3-11-77న నర్సంపేట తహసీల్దార్‌ను కలసి 1977 మే, జూన్ నెలలలో ఓటర్ల జాబితాలు తయారు చేసిన టీచర్లకు డ్యూటీసర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా కోరారు. గతంలో చేసిన కృషిఫలితంగా వారికి టి ఎ; డి.ఎ. లు ఇవ్వబడుతున్నవి. ఆరోజే సమితి బి.డి.ఓ; స్పెషల్ ఆఫీసర్ గార్ల అధ్వర్యంలో జరిగిన సమన్వయ సమావేశంలో పాల్గొని గతంలో చేయబడిన నిర్ణయాలు అమలుపరచాలని డిమాండ్ చేయగా జి.పి.యఫ్. ఎమౌంట్లు డిల్లావరిషత్‌కు 15 రోజుల వ్యవధిలో సర్దుబాటు చేస్తామన్నారు.

**నర్సంపేట సమితి:** వరంగల్ జిల్లా, నర్సంపేట సమితిలో 3-11-77న స్పెషల్ఆఫీసర్‌గారి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. దానిలో సమితి అధికారులు, సిబ్బందితోపాటు సమితి యు.టి యఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ యం. సుందరయ్య, శ్రీ వి వీరాస్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ జి. మల్లయ్యగార్లు పాల్గొని చర్చించటం జరిగింది. ఫలితంగా జి.పి.యఫ్ మొత్తాలు వ్యక్తిగత స్లిప్పుల ద్వారా తెలియపరచగలమనీ, దరఖాస్తులు పెట్టుకొంటే జడ్. పికి పంపి లోన్‌పొందే అవకాశం కల్పించగలమనీ, 1-4-1974మరియు 1-4-75 బాపతు యస్.జి బి.టి సెలక్షన్ గ్రేడు 290-520 విషయంలో అర్హులైన వారికి వర్తింపజేయగలమనీ, 1977 మే, జూన్‌లలో ఓటర్ల జాబితాలు తయారు చేసిన వారికి లీవు క్రెడిట్ చేయగలమనీ, తెలంగాణా సేఫ్‌గార్డ్సు పేఫిక్సేషన్ గూర్చి డి యి.ఓ గారితో సంప్రదించి పరిష్కరించగలమనీ, యస్.జి.బి.టి పాసైన ఇ జి.బి.టి టీచర్లు దరఖాస్తు పెట్టుకొంటే ఆ తేదీనుండి ప్రమోషన్ ఇచ్చే ఏర్పాటు చేస్తామనీ, ఉపాధ్యాయులకు వీలుగా పే యూనిట్లు కల్పించగలమనీ అధికారులు హామీ యివ్వటం జరిగింది. అంతేగాక సప్లిమెంటరీ బిల్లులు, ఇంక్రిమెంట్లు, టీచింగ్ ఎయిడ్స్ మొదలగు వివిధ సమస్యల్ని అధికారులదృష్టికి తెచ్చి సత్వర పరిష్కారాల్ని కోరటం జరిగింది.

## మహబూబ్‌నగర్ జిల్లా కౌన్సిల్

జిల్లా యు. టి. యఫ్. కౌన్సిల్ శ్రీ కె. రాంరెడ్డిగారి అధ్యక్షతన బిజినాపల్లిలో 13-11-77 న జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. విజయకుమార్ కృషి రిపోర్టు సమర్పిస్తూ జిల్లాలో శాఖలన్నీ పటిష్టవంతంగా పనిచేయాలని, నిర్మాణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ క్యాంపెయిన్లను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. సభ్యులు చర్చలలో పాల్గొన్న పిదప నివేదిక ఆమోదించబడింది. పిదప అమనగల్లులో డిశంబరులో విద్యాగోష్టి జరపాలని నిర్ణయించారు.

**రాయబారాలు :** 14-11-77న జిల్లా పరిషత్, డి.యి.ఓ. కార్యాలయాలలో జిల్లాసంఘం తరపున రాయబారాలు జరుపబడ్డాయి. జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. విజయకుమార్, కార్యవర్గసభ్యులు శ్రీ జి. లక్ష్మారెడ్డి, అంజయ్యగారు ఆ రాయబారాల్లో పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లో ఖాళీగావున్న పోస్టుల్ని అర్హతగల ఇన్‌సర్వీస్ టీచరతో నింపాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిక్వెస్ట్ మ్యూచువల్ బదిలీలు జరపాలని, మూడు మాసాల కొకసారి సమన్వయ సమావేశం జరపాలని, తాత్కాలిక ఉపాధ్యాయుల్ని స్థిరపరచుటకు డి యస్.సి. నిర్వహించాలని ఇకసర్వీసువారి సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని, టి టి.ఎ.లు, ఇంక్రిమెంటల్ ఎరియర్స్, ఫిక్సేషన్ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని మొత్తం 19 సమస్యల్ని జడ్ పి;డి.యస్. గారికిచ్చి చర్చించారు. అలాగే జిల్లాశాసన్‌బోర్డు నిర్వహణలో అవకతవకలు నివారించాలని, ఉన్నత తరగతులను బోధిస్తున్న టీచర్ల స్పెషల్ పేమంజూరుచేయ టంలోజాప్యంనివారించాలని, సెమినార్ కార్యక్రమాలకు హాజరయ్యేవారికి టి.టి.ఎ.లు చెల్లించాలని మొత్తం 12 సమస్యలపై డి.యి.ఓ.గార్కి మెమొరాండం ఇచ్చారు. శ్రీ దొడ్డప్ప గ్రేడ్ II హింది పండిట్ విషయంలో చర్యతీసుకొన్నందుకు డి.యి.ఓ.గార్ని అభినందించారు.

**మంచిర్యాలపట్టణశాఖ:** ఆదిలాబాద్‌జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు తమ ఒకరోజు వేతనాన్ని తుపానుబాధితులకు ఇవ్వటానికి నిర్ణయించుకొన్నారు.

యు టి.యఫ్. రాయబార ఫలితంగా స్పెషల్ కేటగిరి స్కేళ్ళు, తెలంగాణా ప్రొటక్షన్ స్కేళ్ళు, ఇతర పెండింగు సమస్యలు శ్రీ డి.యి.ఓ.గారు పరిష్కరించినందున వారికి జిల్లాశాఖ తరపున ఉపాధ్యక్షులు శ్రీ యం. వీరారెడ్డి అభివందనాలు తెల్పుతున్నారు. అలాగే 1977లో ఎన్నికలజాబితాలు వ్రాసిన వారికి రెమ్యూనరేషన్, టి. ఏ. లు ఇచ్చినందున లక్సెట్టిపేట తహసీల్‌దారుగారికి, రేషన్‌కార్డులు ఇచ్చినందున ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ.గారికి కృతజ్ఞతలు తెల్పుతున్నారు.

**ప.గో. జిల్లా శాఖ :** సెప్టెంబరు 15 వ తేదీన పరిషత్ ఆఫీసులో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. సమావేశానికి శాసన సభ్యులు శ్రీ డి. శివరామరాజు యు.టి.యఫ్. తరఫున ఎస్. ఆర్. పోలిశెట్టి, వి. శ్రీరామమూర్తిగారలు వివిధ సంఘాల తరపున పలువురు పాల్గొనిరి.

హిందీ పండితులకు హయ్యరు ఫారమ్స్‌కు బోధిస్తున్నందుకు అదనపు అలవెన్స్ చెల్లించుట, సెలక్షన్ గ్రేడు లిస్టులు శాంక్షన్ చేయుట, పెండింగ్ పేఫిక్సేషన్స్, జూనియర్ ఇంక్రిమెంటు తేదీకి సీనియర్‌కు కూడా యింక్రిమెంటు శాంక్షన్ చేయుట, పి.యఫ్. మొత్తాలు వదిలివర్చడంలోని లోపాలు సవరించుట, నెంబరుఎల్లాట్‌చేయుట 50%,25% డి.ఏ. మొత్తాలు మొగల్తూరు, గణపవరం సమితుల నుండి సేకరించుట, సీనియారిటీ లిస్టులు తయారుచేసి ప్రచురించుట, తెలంగాణా నుండి బదిలీ అయి వచ్చినవారి సర్వీసు రెగ్యులరైజేషన్ ప్రొబేషన్ డిక్లరేషన్ అచ్చటు మినహాయించిన పి.యఫ్. 50%;25% డి.ఎ. భాగాలను రప్పించుట మొదలగు సమస్యలు చర్చించబడినవి.

తెలంగాణా నుండి బదిలీ చేయబడిన వారి సమస్యలు తీసుకొనుటకై అక్టోబరు 13, 14 తేదీలలో పరిషత్ ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేయుటకు మొత్తంగా సమస్యలు డిశంబరు నెలలో జరిగే కో-ఆర్డినేషన్ సమావేశం నాటికి పూర్తి చేయుటకు నిర్ణయించబడింది. కో-ఆర్డినేషన్‌కు యు.టి.యఫ్. తరపున చాలా నిర్దిష్టమైన సమస్యలను అజెండాకు పంపడమే గాక చర్చలలో నిర్ణయాత్మకమైన సూచనలనివ్వడం జరిగింది. గత కో-ఆర్డినేషన్ సమావేశాలకు కంటే ఈ సమావేశంలో చాలావరకు ఉపయోగకరమైన నిర్ణయాలు చేయబడినాయి.

15-9-77న శాసనమండలి సభ్యులు శ్రీ డి. శివరామరాజు అధ్యక్షతన ప॥గో॥ జిల్లాలోని వివిధ సంఘాల బాధ్యుల సమావేశం పరిషత్‌హాల్‌నందు జరిగింది. కోఆర్డినేషన్ సమావేశం ఎజెండాకు వివిధ శాఖలు పంపిన సమస్యలు. వివిధ సంఘాలు సాగించిన చర్చల సరళి గురించి శ్రీశివరామరాజుగారు సమీక్ష చేస్తూ ఈ సమావేశం కొంత లాభకరంగా జరిగిందని, యింకా కొన్ని గుణపాఠాలు తీసుకోవల్సివుందని, కోఆర్డినేషన్ సమావేశానికి ముందే అన్నిసంఘాల బాధ్యులు సమావేశమై చర్చించి తగిన జాగ్రత్తలుతీసుకొనుటఅవసరమని, యు టి.యఫ్ తరపున ఎస్. ఆర్. పోలిశెట్టి సూచించిన ప్రతిపాదన అనుసరణీయమని తెల్పిరి. ఇదుపరి జిల్లాకేంద్రంలో ఉపాధ్యాయ భవననిర్మాణ ఆవశ్యకత గురించి శ్రీ వి. శివరామరాజుగారు చర్చకు పెట్టగా జిల్లా శాఖ కార్యవర్గంతో చర్చించిన అనంతరం మాత్రమే అభిప్రాయం తెలుపగలమని శ్రీ పోలిశెట్టి తెలియజేసిరి.

## ప్రత్యక్ష చర్యకై మొగల్తూరు బి.డి.ఓ.కు నోటీసు

యు. టి. యఫ్. మొగల్తూరు సమితిశాఖ 12-10-1977 సబ్‌కమిటీ నిర్ణయాల మేరకు మొగల్తూరు సమితి బి. డి. ఓ. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపట్ల, బదిలీలపట్ల చూపుతున్న అనుచిత వైఖరికి, అశ్రద్ధకు, ఉదాసీనతకు వ్యతిరేకత చూపుతూ 3-12-1977 లోగా బి. డి. ఓ. తన అనుచిత వైఖరిని మార్చుకొని సమస్యలను పరిష్కరించి, అస్తవ్యస్త బదిలీలను సరిచేయనిచో, ఆందోళనా కార్యక్రమము చేపట్టుట మినహా మార్గాంతరము లేదని నోటీసును 19-11-77 న తేదీన జారీ చేశారు.

**పెనుమంట్ర సమితి :** సమితి యు. టి. యఫ్. విస్తృత కార్యవర్గసమావేశం రేలంగిలో శ్రీ జి.వి. సుబ్రమణ్యం గార్ని అధ్యక్షతన జరిగింది. దానికి 25 మంది దాకా కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లాకార్యదర్శి వి. శ్రీరామమూర్తి ప్రధాన అతిథిగాహాజరయ్యారు. సమితిప్రధానకార్యదర్శి శ్రీ పి. వెంకటావు సమర్పించినకృషి, ఆర్థిక నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. సమితిలో 400 సభ్యత్వం చేరిందని, పత్రికా, భవన క్యాంపెయిన్లు సాగుతున్నాయని వాటినిఇంకా తీవ్రతరంచేయాలని నిర్ణయించారు.

**పెరవలి సమితిశాఖ :** ప. గో. జిల్లా, పెరవలి సమితిశాఖ సమావేశం 20-11-77న శ్రీ వి.యల్. నారాయణ గారి అధ్యక్షతన పెరవలిలో జరిగింది. జిల్లాకార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి హాజరై రాష్ట్ర, జిల్లాసంఘ కృషి రిపోర్టు

లిచ్చారు. శ్రీయుతులు జి. వెంకట్రామరాజు, ఆర్. సుబ్రహ్మణ్యం, వి. సత్యనారాయణ సమితిలో సంఘ నిర్మాణానికి తగుసూచనలు చేశారు. పిదప శ్రీ గాదిరాజు వెంకట్రామరాజు కన్వీనర్‌గా సమితిలోని అన్ని సెంటర్లకు ప్రాతినిధ్యంగల 15 మందితో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది. సమస్యలపై రాయబారాలు జరపటానికి, శ్రీ వి. శ్రీరామమూర్తి అధ్వర్యాన సభ్యత్వ, పత్రికా క్యాంపెయిన్లు పూర్తిచేయాలని కార్యకర్తలు పనివిభజన చేసుకొన్నారు.

---

## కోరుకొల్లులో ఉపాధ్యాయునిపై దౌర్జన్యం

ప॥గో॥ జిల్లా కోరుకొల్లులోని శ్రీ యస్.డి.యన్.ఆర్. హైస్కూలు ఉపాధ్యాయులు యు.టి.యఫ్ నాయకత్వాన సంఘటితపడి తమకు జరుగుచున్న అన్యాయములను పై అధికారుల దృష్టికి తెచ్చి సక్రమంగానూ పూర్తిగాను జీతాలు పొందుచున్నారు. మరికొన్ని విషయాలపై ఎంక్వయిరీలు జరుగుతున్నాయి.

దీనితో తన అక్రమాలు సాగనందున కక్ష వహించిన కరస్పాండెంట్ తెలుగు పండిట్ యువకుడు చురుకైన కార్యకర్త అయిన శ్రీ యు.వి. గోపాలరావుపై నవంబరు 10వ తేదీన దౌర్జన్యం చేశారు.

అది తెలిసిన గ్రామస్థులు గ్రామ సర్పంచ్‌వద్దకు పిలిపించి మందలించగా తప్పు ఒప్పుకొని వ్రాత మూలకంగా క్షమార్పణ చెప్పటం జరిగింది.

---

# గణపవరం సమితికి యు.టి.యఫ్. విస్తరణ

### ఉద్యమోత్సాహంతో కార్యకర్తల కదలిక

పశ్చిమ గోదావరిజిల్లా, గణపవరం సమితికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పోలిశెట్టి పర్యవేక్షణలో 22-10-77 గణపవరంలో సమావేశమై ఉపాధ్యాయ సదస్సుపై నిర్విరామకృషి సాగిస్తున్న యు.టి.యఫ్ ను తమ సమితిలో కూడా విస్తరింప జేయుటకై అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసుకొన్నారు.

ఆకమిటీకి శ్రీ పి. బాబూరావు అధ్యక్షులుగా, శ్రీ డి.ఎన్ శర్మ ఉపాధ్యక్షులుగా, శ్రీ ఇ. సత్యనారాయణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ జి. నరసింహారావు కార్యదర్శిగా, సర్వశ్రీ పి.వి. సుబ్బారావు, ఎ. మాణిక్యాలరావు, వి. బంగార్రాజు, యన్.యస్.ఆర్. మూర్తి, యం.వి. రామరాజు, శ్రీమతి ఎ. కృపావతి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యకర్తలు విస్తృతంగా కదిలి ఉద్యమోత్సాహంతో అప్పుడే 200 సభ్యత్వం చేర్పించటంకూడా జరిగింది. ఉపాధ్యాయుల ఆదరాభిమానాలతో సమితిలో ఎదురులేనిసంఘంగా రూపొందించాలని కార్యకర్తలు నిర్విరామ కృషి సాగిస్తున్నారు.

## తూ.గో.జిల్లా కలెక్టర్‌గారికి ధర్నా నోటీసు

జిల్లా యు.టి.యఫ్. తరపున జడ్.పి, డి.యి ఓ, సోషల్ వెల్ఫేర్, ఆఫీసులలోను ఎల్. ఎఫ్, ఎ. ఇ. ప్రాజెక్టు, వివిధ సమితి, మునిసిపల్ ఆఫీసులలోను ఎన్నిసార్లు రాయబారాలు జరిపినా, మహజర్లు సమర్పించినా, సమన్వయ సమావేశాల్లో తీర్మానించినా దీర్ఘకాలంగా పరిష్కరింపబడనందున గత్యంతరం లేనిస్థితిలో ఆందోళనా కార్యక్రమంలో భాగంగా 21-11-77న దాదాపు 56 సమస్యలపై ధర్నా నోటీసు ఇవ్వబడింది డిశంబరు 15 లోగా సమస్యల్ని పరిష్కరింపనిచో పై ఆందోళనా కార్యక్రమం చేపట్టగలమను ఆ నోటీసులో పేర్కొనబడింది.

## చిత్తూరుసమితి యు.టి.ఎఫ్.శాఖప్రారంభోత్సవం

యు. టి. యఫ్. చిత్తూరు సమితిశాఖ ప్రారంభోత్సవం చిత్తూరు పి. సి. ఆర్. కళాశాలలో 20-11-77 న శ్రీ మైనేని (ఎడిటర్, ఐక్య ఉపాధ్యాయ) అధ్యక్షతన అతివైభవంగా జరిగింది కార్యకర్తలు ఉద్యమోత్సాహంతో ప్రత్యర్థులు ఎంత విషప్రచారంచేసినా ఎంతో శ్రమించి సభ్యత్వ క్యాంపెయిన్‌ని దిగ్విజయం చేశారు. సమితిలో మూడువంతుల టీచర్లను సంఘ సభ్యులుగా చేర్చారు. సంఘటితశక్తిద్వారా సమితిలోని అపరిష్కృత సమస్యల్ని సాధించుకోటానికి కంకణధారులయ్యారు. అత్యుత్సాహంతో ఉపాధ్యాయుల్ని సమీకరించి ప్రారంభోత్సవ సభను పెద్దఎత్తున జరిపారు.

అల్పాహారవిందు పిదప కన్వీనర్ శ్రీ కె. గురుస్వామి నాయుడు అతిథుల్ని వేదికపైకి అహ్వానించారు. శ్రీ లక్ష్మీనరసింహమూర్తి ప్రార్థనతో సభ ప్రారంభమయింది శ్రీయుతులు ఎ. వెంకటస్వామి (రాష్ట్రసంఘ ప్రధానకార్యదర్శి) సి. మహాదేవరెడ్డి (జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి) కె. వెంకటేశ్వర్లు (జిల్లాసంఘ కార్యదర్శి) డా॥ సి. వి. యల్. నారాయణ (న్యాయవాది) బి. గోవర్ధననాథ్ (పట్టణ ప్రముఖులు) కె. సభ (దేవదత్తం పత్రిక సంపాదకులు) శ్రీమతి పుష్పానాయుడు (జిల్లా సంఘ ఉపాధ్యక్షురాలు) వేదికనలంకరించారు.

శ్రీ మైనేని గేయ రూపంతో ఉపాధ్యాయుల స్థితిగతుల్ని ఐక్య వుద్యమ అవసరాన్ని ప్రబోధించారు. శ్రీ ఎ. వి. స్వామి యు.టి.యఫ్. ఏర్పడిన దాదిగా చేసిన కృషి, ప్రస్తుతం ఉపాధ్యాయవర్గం ఎదుర్కొంటున్న సమస్యల్ని విశదీకరించారు జిల్లాలో సమస్యా పరిష్కారానికి యు. టి. యఫ్ సాగించిన కృషిని శ్రీ మహాదేవరెడ్డి, శ్రీ వెంకటేశ్వర్లు వివరించారు.

పిదప డా॥ సి.వి.యల్. నారాయణ, శ్రీ బి. గోవర్ధనాథ్, శ్రీ కె. సభా ఉపాధ్యాయుల సాధకబాధకాలకు,సమాపురోగతిలో వారి పాత్రను తేటతెల్లం చేసి ఉద్యమానికి తమ అండదండల్ని తెలిపారు. తరువాత కార్యకర్తలు శ్రీయుతులు ఆర్. కృష్ణ, కె సి. హెచ్. ఆచారి, జె. కృష్ణారెడ్డి, కె గురుస్వామి నాయుడు సమితిలో తామెదుర్కొంటున్న సమస్యల్ని విశదీకరించారు. వాటి నెదుర్కొనటానికి సమితి సంఘం తీవ్ర కృషి చేయగలదని నొక్కి చెప్పారు.

తర్వాత జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ జె.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. గురుస్వామి నాయుడు కోశాధికారిగా శ్రీ మునిరత్నం నాయుడు అన్ని సెంటర్లనుం కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

# తుఫాను బాధితుల తోడ్పాటుకు
# కృష్ణాజిల్లా యు. టి. యఫ్. శాఖ విజ్ఞప్తి

కృష్ణాజిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ యన్. రామకోటేశ్వరరావు శ్రీ యం. ఏసురత్నం తుఫాను బాధితులకు తమగాఢ సంతాపాన్ని తెల్పుతూ అపార నష్టానికి గురియైన తుఫాను బాధితుల్ని వెంటనే ఆదుకోవాలని, వివిధ మేనేజిమెంట్లక్రింద పనిచేస్తూ తుఫానులో చనిపోయిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి రు. 1000 తక్కువగాని సాయం చేయాలని, వారిబిడ్డలను ఉచిత విద్యాసౌకర్యాలు కల్పించాలని, అలాగే ఇళ్ళు వాకిళ్ళు కోల్పోయి దీనావస్థలోనున్న టీచర్లకు రెండుమాసాల జీతం ఉచితంగాను, మరి రెండు మాసాల జీతంఅడ్వాన్స్‌గాను ఇవ్వాలని, ప్రతిఉపాధ్యాయుడు ఒకరోజు జీతం తగ్గకుండా విరాళాలు ఇవ్వాలని పడిపోయిన పాఠశాల భవనాలు వెంటనే పునర్నిర్మించాలని ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అలాగే జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ పి. సోమయ్య 21-11-77న జిల్లా కలెక్టర్‌గార్నికలిసి తుఫాన్ కారణంగా నిలవ నీడలేని ఉపాధ్యాయులను వెంటనే ఆదుకోవలసిందిగాను, చనిపోయిన టీచర్ల కుటుంబాలకు రక్షణ కల్పించవలసిందిగా మెమొరాండం ఇచ్చారు. అంతేగాక జడ్ పి. సి.యస్.గారిని జిల్లా సివిల్‌సప్లై ఆఫీసర్‌ను, అవనిగడ్డ ఏరియాకువచ్చిన ప్రతిమంత్రినీకలిసి మెమొరాండాలివ్వటం జరిగింది. దివితాలూకా ఏరియాలో దాదాపు ఏడుగురు టీచర్లు చనిపోయినట్లు తెలుస్తున్నది.

**ఉయ్యూరు సమితిశాఖ:** 3-11-77 న సమితి ఆఫీసులో ఉపాధ్యాయ ప్రతినిధులతో సమితి అధికారుల సంయుక్త సమావేశం జరిగింది. దానిలో జి.ఓ.కు అనుగుణంగా బదిలీలు జరపుటకు, సీనియారిటీ లిస్టు తయారు చేయుటకు డి.టి.ఎ. లు చెల్లించుటకు, 77 అక్టోబరు బిల్లులో మినహాయింపన సి.టి.డి మొత్తాన్ని తిరిగి ఇచ్చుటకు, డూప్లికేట్ యస్.ఆర్. లను ఓపెన్ చేసుకొను అవకాశం కల్పించుటకు యఫ్ బి. [illegible]క్రము డూప్లికేట్ కార్డులు సభ్యుల కిచ్చుటకు అధికారులు అంగీకరించారు. సి.డి. రెండవ వాయిదా ప్రపోజల్స్ హైద్రాబాద్ పంపినట్లు శ్రీ కె. పౌలస్‌గారి జీతం చెల్లించే విషయం కు కెనోవర్ పాఠశాలల టీచరబకాయిల విషయం డి.యి.ఓ.గార్కి వ్రాసినట్లు తెలిపారు యు.టి.యఫ్. తరపున సర్వశ్రీ . వెంకట్రామయ్య, కె. పాపారావు, కె. నాగేశ్వరరావు, జి. రంగరామానుజం, హుస్సేన్‌షరీఫ్, పి.బి.వి. రాజు చర్చల్లో పాల్గొన్నారు.

**విస్సన్నపేట సమితి :** సమితిలో గల యు.టి.యఫ్, టీచర్స్ ఫెడరేషన్ 5-10-77 న సమావేశమై సమితి అధికారుల నిరంకుశత్వాన్ని ఎదుర్కొటానికి ఐక్య కార్యాచరణ కమిటిగా ఏర్పడ్డారు. దానికి శ్రీ జి. జగన్నాధరావు కార్యదర్శిగా, సర్వశ్రీ పి. రామిరెడ్డి, కె. శౌరి, జి. సత్యంగార్లు సభ్యులుగా ఆందోళనా కార్యక్రమాన్ని కొనసాగించుటకు కమిటీగా ఎర్పడ్డారు.

**ముమ్మిడివరం సమితి :** సమితిశాఖ విస్తృత కార్యవర్గ సమావేశం 30-10-77న ముమ్మిడివరంలో శ్రీ గంగిశెట్టిగారి అధ్యక్షతను జరుపబడింది. ప్రధాన కార్యదర్శి జి. శ్రీరామమూర్తి కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టేరు. కార్యదర్శి నివేదికపై చర్చల్లో శ్రీయుతులు డి. మాణిక్యం, కె. నరసింహామూర్తి, జి. అంజనేయులు, డి. సింహాద్రి, యన్. యస్. డి. సత్యనారాయణ, ఐ. శ్రీరామమూర్తిగారలు పాల్గొనిరి. చర్చలు అనంతరం కార్యదర్శి నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. సమితిలో 400 సభ్యత్వం, 50 ఐక్య ఉపాధ్యాయ పత్రికలు చేర్పించుటకు, భవననిధి వసూలు చేయుటకు కార్యకర్తలు పనివిభజన చేసికొన్నారు. పిమ్మట దారుణమైన 1:50 నిష్పత్తి ఉత్తరువు వెంటనె రద్దుచేస్తూ, సగటు హాజరు 20గా నిర్ణయించాలని, నిర్బంధంగా రిటైరు చేసిన ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగాలివ్వాలని, 1968 పూర్వం ఎరియర్సు చెల్లించాలని, ఆదాయ పరిమితి 10వేలకు పెంచాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

**సామర్లకోట సమితి :** ది 31-10-77 తేదీన సామర్లకోట సమితి బి. డి. ఓ. శ్రీ యన్. వి. యస్. సూర్యనారాయణగారి అధ్యక్షతను ఉపాధ్యాయుల సమస్యలపై కోఆర్డినేషన్ మీటింగు జరిగినది. సమావేశములో కండక్టైన్‌లకు నూతన వేతనములు అమలుపరచుట, వారికి 1-4-70నుండి అక్టోబరు 73 వరకు జీతం వ్యత్యాసము, నవంబరు 73 నుండి డి.ఎ వ్యత్యాసము చెల్లించుట, మున్సిపల్ ఏరియాకు 8 కిలో మీటర్ల దూరములో పనిచేయు ఉపాధ్యాయులకు ఇంటి అద్దె, స్టయిపెండరీ బి యిడి లకు 1-1-76 నుండి ప్రొమోషన్ అమలు జరుపుట డ్యూటీ అనవెన్సుకు ఎ. డి. ఎ. చెల్లింపు, అదనపు ఇంక్రిమెంట్లు, 77 వేసవిలో వోటర్ల లిస్టులు వ్రాసిన వారికి ఎరండు లీవు రిజర్వు చేయుట, టి టి ఎలు, బదిలీలు, పండుగ అడ్వాన్సులు మొదలగు 25 అంశములపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగినవి. సమితి మేనేజరు, ఇ. ఓ. గార్లు యు.టి.యఫ్, తరపున జిల్లా అధ్యక్షులు శ్రీ పి బి. ముత్తారావు, సమితిశాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వి.వి. సూర్యనారాయణరాజు, శ్రీ జి. యు. భాస్కరరావు, శ్రీ ఎ. సూర్యారావు, శ్రీ యం. బలరామమూర్తి, శ్రీ జి. వెంకటరెడ్డి సెంటరు కార్యదర్శులు చర్చల్లో పాల్గొన్నారు.

## తునిలో వివిధసమితిశాఖల సంయుక్తసమావేశం

తూ. గో. జిల్లా తునిలో శ్రీ ఎం. వీరభద్రరావుగారి అధ్యక్షతన 30-10-77 న తుని, అన్నవరం, నక్కపల్లి సమితి శాఖల సంయుక్త సమావేశం జరిగింది. సుమారు 60 మంది ఆ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ ఎ. ప్రసాదరావు (తుని) శ్రీ ఎం.జె. సుందరరావు (అన్నవరం) శ్రీ కె. వి. సుబ్బారావు (నక్కపల్లి) తమ తమ శాఖల రిపోర్టులిచ్చిన పిదప చర్చల్లో పలువురు పాల్గొన్నారు. పిదప రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు రాష్ట్ర, జిల్లా రిపోర్టులిచ్చి వివిధ క్యాంపెయిన్లను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## నెల్లూరులో ధర్నా

నవంబరు 9న యు.టి.యఫ్. నెల్లూరు జిల్లాశాఖ అధ్వర్యాన అపరిష్కృతంగావున్న వదికోర్కెలు పరిష్కరించాలనికోరుతూ జిల్లాపరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా జరిపేరు. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్వశ్రీ తిరుపాలు, రఘురామయ్య, జి. సీతారామయ్య, ఎ. వి. శేషగిరిరావు, కె. నాగులు ప్రభృతులు ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు.

**ఉదయగిరి సమితిశాఖ:** సమితి శాఖ నూతన కౌన్సిల్ సమావేశం 11-9-77న శ్రీ కె. బక్కయ్యగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర్లు కృషి రిపోర్టు, ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టారు. చర్చానంతరం నివేదికల ఆమోదింప బడ్డాయి. పిదప జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ జి. వెంకటేశ్వర్లుగారి పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ వి. చెంచురామయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ ఆర్. సుబ్బారావు, కె. బక్కయ్య, యమ్. జార్జిగార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. నారాయణరెడ్డి, కార్యదర్శులుగా సర్వశ్రీ బి. నారాయణ, యమ్.వి. నారాయణరెడ్డి, యమ్. తిరుపతిగార్లు మరి 17 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. పిదప దీర్ఘకాలంగా అపరిష్కృతంగావున్న సమస్యలు పరిష్కరింపబడనిచో తను ప్రత్యక్ష కార్యక్రమాన్ని రూపొందించుటకు కార్యవర్గానిని అధికారమిస్తూ తీర్మానించారు.

**పెందుర్తి సమితిశాఖ:** 26-10-1977 న సమితి అధికారుల్తో సమన్వయ సమావేశం జరిగింది. యు. టి. యఫ్. తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ వై. అనందరావు, శ్రీ జి యమ్. రామకృష్ణారావుగార్లు దానిలో వివిధ సమస్యలపై చర్చించారు. (1) 1976 ఇంక్రిమెంటల్ ఎరియర్సు ఇవ్వని వారికి ఇవ్వాలని (2) సి. డి రెండో వాయిదా చెల్లించాలని (3) హెచ్.ఆర్.ఎ. ఇవ్వాలని (4) 1977 వేసవిలో ఓటర్లలిస్టు వ్రాసిన వారికి లీవు క్రెడిట్ చేయాలని, (5) శ్రీమతి యమ్. రమణమ్మ సస్పెన్షన్ పీరియడ్‌ను డ్యూటీ పీరియడ్ గాట్రీట్ చేసి ఆ కాలానికి జీతం ఇప్పించాలని వివిధ సమస్యల్ని అధికారులతో చర్చించి పరిష్కార కృషిచేశారు.

29-10-77న అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా ఉపాధ్యక్షులైన శ్రీ హెచ్. అచ్యుతరామయ్య రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ వై. పద్మనాభరావు, గోపాలపట్నం సెంటర్ కార్యదర్శి శ్రీ ఆర్ సాంబమూర్తి పట్నాయక్, శ్రీ యం. కామరాజుగార్లు గాజువాక్ సెంటర్, 30-10-77 న చంద్రమ్మ పాలెం సెంటర్లకు వెళ్ళి సభ్యత్వ, పత్రికాక్యాంపెయిన్లను కొనసాగించారు. గాజువాక సెంటర్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బి. వి. పార్వతీశం, శ్రీ వి. సంజీవరావు, శ్రీ కె. సత్యానందంగార్లు సభ్యత్వం చేర్పించే కృషిలో విశేషంగా తోడ్పడ్డారు.

**కొత్తపేట సమితిశాఖ:** తూ. గో. జిల్లా కొత్తపేట సమితి నూతనకౌన్సిల్‌లో అధ్యక్షులుగా అప్పారి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా, సర్వశ్రీ జి. డి. ప్రసాదరావు, టి. శామ్యూల్ యన్. రాజగోపాలరాజు, వి. నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. సత్యనారాయణమూర్తి కార్యదర్శులుగా సర్వశ్రీ వి. గోపాలరావు, వి. వి. యస్. శాస్త్రి, ఆర్.పుండరీకాక్షుడు, కె.సత్యనారాయణమూర్తి మరి 15 మంది కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడ్డారు.

## తూ. గో. జిల్లాలో రాష్ట్ర కార్యదర్శి పర్యటన

అక్టోబరు 3 నుండి 6 వ తేదీవరకు రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి తూ. గో. జిల్లాలో పర్యటించటం జరిగింది. ఈ సందర్భంలో రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, సామర్లకోట, పి. గన్నవరం. రాజోలు పర్యటించి జిల్లా కార్యకర్తలు, స్థానిక కార్యకర్తలతోకలిసి పత్రికా క్యాంపెయిన్‌ని ఉధృతం చేయటం, నిర్మాణాన్ని గట్టిపరచటం, అధికారాలతో రాయబారాలు జరపటం జరిగింది.

పై అన్ని సమావేశాలలో ఖమ్మం మహాసభల విశేషాలు' సమస్యలపై వివరణలతోపాటు విద్య ఎందుకు రాష్ట్రజాబితాలో కొనసాగాలో వివరించారు. దేశరక్షణ, విదేశ వ్యవహారాలు, కరెన్సీ తప్ప మిగతా అన్నీ రాష్ట్రపరిధిలోనే వుండాలనీ,ఏజాతి కాజాతి తన భాషను సంస్కృతిని అభివృద్ధి చేసకొంటూ పురోగమించేదానికి విద్య రాష్ట్ర జాబితాలోనే వుండాలనీ, ఉమ్మడి జాబితా అనగానే దానిలో కేంద్రాధిపత్యం ఎక్కువగా వుంటుందనీ, ఇప్పటికే వుమ్మడి జాబితాలోవున్న వ్యవసాయం, పరిశ్రమలు మొదలగు వానిలో సమాన న్యాయం కల్గించటం గాని నిష్పక్షపాతంగా వ్యవహరించటం గాని జరగలేదని, జీతాలు సర్వీస్ కండిషన్లు దేశమంతా ఒకేవిధంగా వుండాలనటానికి, విద్యాబోధన రాష్ట్రాంశంగా వుండాలనటానికి పరస్పర వైరుధ్యం వున్నదనే విమర్శ సరిగాదనీ, ఓ ప్రక్క కేంద్రం హిందీని రాష్ట్రాలపై రుద్ది మాతృ భాషలపై విచక్షణ చూపే ప్రయత్నం చేస్తుండగా రాష్ట్రాలకుండే హక్కును ధారాదత్తం చేయటం విజ్ఞతకాదనీ, సోషలిస్టు దేశాల్లోకూడా విద్య రాష్ట్రాధీనంలోనే కొనసాగుతున్నదనీ, కొందరు 'సోషలిజం వచ్చింతర్వాత చూద్దాంలే! అప్పుడే రాష్ట్ర హక్కుగా చేయవచ్చని' అవకాశవాద వ్యాఖ్యానాలు చేస్తున్నారనీ, మాతృభాషల్ని అభివృద్ధి చేసుకొనే ప్రజాస్వామికహక్కు విద్య రాష్ట్రాధీనంలో వుంటేనే సాధ్యపడుతుందని ఉద్ఘాటించారు.

**త్యాళ్ళూరు సమితి:** 5-11-77 శనివారం త్యాళ్ళూరు సమితి కార్యాలయంలో ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ప్రతినిధులతో బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరుగారు కోఆర్డినేషన్ మీటింగు ఏర్పాటు చేసిరి. సదరు మీటింగులో బి. డి. ఓ గారు యి.ఓ. గారు, స్పెషల్ ఆఫీసరుగారు, ఉపాధ్యాయ ప్రతినిధులుగా యు.టి.యఫ్., అధ్యక్షులైన యం. రాయప్ప పాల్గొనిరి. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగినవి.

బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు శ్రీ పకీరా రెడ్డిగారు ఉపాధ్యాయుల సమస్యలయెడ చాల సానుభూతిని ప్రదర్శించి, ఎప్పటికప్పుడు సత్వర పరిష్కారం చేస్తున్నారు. మిగిలిన సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ యిచ్చారు.

## సెమినార్ క్లాసులనుండి ఉపాధ్యాయుల వాకౌట్

నూతన మూల్యాంకన శిక్షణ గురించి నిర్వహింపబడుతున్న సెమినార్ క్లాసులకు హాజరైన టీచర్లకు ఎట్టి అలవెన్సులు ఇవ్వనందున, ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర యు.టి.యఫ్ తీర్మానం ప్రకారం పలుచోట్ల క్లాసుల్ని బహిష్కరించటం, పై అధికారులకు టెలిగ్రాములివ్వటం జరిగింది.

**TEXT OF TELEGRAM**

---

EDUCAP HYDERABAD
D.E.O........

SEMINAR-CLASSES-ALLOWANCES-NOT-PAID-LAST-TWO CLASSES-- RESENTING - NON PAYMENT-RESORTING - WALKOUT-PROTESTING.

Teachers.

---

**ఖమ్మంజిల్లా :** ఖమ్మం సమితి ఉపాధ్యాయులకు నిర్వహించిన ఖమ్మం గరల్స్ హైస్కూలు శిక్షణ శిబిరంనుండి 18-11-77న 50 మంది ఉపాధ్యాయులు క్లాసుల్ని బహిష్కరించి ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖా కార్యదర్శికి, ఉపాధ్యాయ సంఘాలకు టెలిగ్రాములిచ్చారు.

అదేవిధంగా ఖమ్మం, నయాబజార్ హైస్కూల్లో శిక్షణ పొందుతున్న తిరుమలాయపాలెం సమితి టీచర్లు క్లాసుల్ని బహిష్కరించి పై అధికారులకు టెలిగ్రాములిచ్చారు.

**గుంటూరుజిల్లా :** రేపల్లె జూనియర్ కాలేజీలో నిర్వహింపబడిన శిక్షణా శిబిరంనుండి 100 మంది టీచర్లు 15 నిముషాలపాటు వాకౌట్ చేసి అధికారులకు టెలిగ్రాములిచ్చారు. అలాగే తురుమెళ్ళ జడ్. పి. హైస్కూలులోని శిక్షణా శిబిరాన్ని 3-11-77న 125 మంది భట్టిప్రోలులో 14-11-77 న 90 మంది బహిష్కరించి అధికారులకు టెలిగ్రాం లిచ్చారు.

**ప. గో. జిల్లా :** తణుకు, పెనుగొండ, గణపవరం, కోపల్లె, కోరుకొల్లు లంకలకోడేరు, మొగల్తూరులలో పూర్తిగాను, చింతలపూడిలో పాక్షికంగాను శిక్షణా శిబిరాలనుండి వాకౌట్ చేసి టెలిగ్రాం లిచ్చారు.

**తూ. గో. జిల్లా :** అమలాపురం రంగంపేట మొదలగుచోట్ల తరగతుల్ని బహిష్కరించి టెలిగ్రాములివ్వటం జరిగింది.

**నల్గొండజిల్లా :** మునగాల హైస్కూలు శిక్షణా శిబిరానికి హాజరైన హుజూర్‌నగర్ సమితి టీచర్లు 49 మంది ప్రభుత్వ వైఖరికి నిరసన తెల్పారు.

**సన్మానాలు:** గుంటూరు జిల్లా, ఈమని జడ్. పి హైస్కూల్లో పదవీవిరమణ చేసిన శ్రీ నాగరాజు సుబ్బారావు గారికి విద్యాశాఖాధికారి శ్రీ ఇస్కా వసంతకుమార్ అధ్యక్షత తన గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు.

సామర్లకోట సమితి ఇంజనీరింగ్ కేంపస్ పాఠశాలకు చెందిన శ్రీమతి కె. రూపలతమ్మ రిటైరయిన సందర్భాన సదరు సెంటర్ ఉపాధ్యాయులు వీడ్కోలు సభ జరిపి సన్మానించారు.

పుస్తక సమీక్ష

## మారాజులొచ్చారు

**(జానపద నృత్య గేయ నాటికా సంపుటి)**
**మీ మా ప్రచురణలు - విజయవాడ-2**

దీనిలో సందేశం (నృత్య రూపకం) మారాజులొచ్చారు (జానపద నృత్యం) కార్మిక కర్షక మైత్రి (నృత్య రూపకం) కాళీ దర్శనం అనే నాలుగు నాటికలున్నాయి. రచయిత శ్రీ వడ్లమూడి నాగేశ్వరరావు. వారు ఆంధ్ర ప్రజా నాట్యమండలి కార్యవర్గ సభ్యులు, గేయ రచయితగా ప్రసిద్ధినొందిన వారు. వారి కలంలోనుండి వెలువడిన కళాఖండాలే ఈ రచనల సంపుటి. భావంలోనూ, భాషలోనూ, శైలిలోనూ ప్రజలందరికీ అందుబాటులోనున్న రచనఇది. గత సంవత్సరం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రజా నాట్యమండలి రాష్ట్ర సదస్సులో వీరి 'మారాజులొచ్చారు' నృత్యరూపకం వేలాది ప్రేక్షకుల్ని ఉత్తేజిత లూగించింది. మద్రాసు, హైదరాబాదుల్లో పై నృత్య రూపకంతోపాటు 'కార్మిక కర్షక మైత్రి' ప్రదర్శింపబడి కళాభిమానుల ప్రశంసలపొందింది అత్యవసర పరిస్థితిని, దానికి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనను చిత్రించిన వ్యంగ రచన కాళీదర్శనం. కళారూపాలద్వారా ప్రజా చైతన్యాన్ని పెంపొందింపదల్చిన వారందరికీ ఈ పుస్తకం ఓ సాధనంగా ఉండగలదు. ఖరీదు ఒక్కరూపాయి. ప్రతులు 'ప్రజాశక్తి బుక్ హౌస్, ఏలూరురోడ్, రామమందిరంవద్ద, విజయవాడ-2' చిరునామాలో దొరుకుతాయి.

## ప్రధానోపాధ్యాయుల ఆందోళన

8-10-77 న విజయవాడ, కాకాని గిల్డ్ హోమ్‌లో ఆంధ్రప్రదేశ్ సెకండరీ ప్రధానోపాధ్యాయుల సమావేశం శ్రీ యం. ఆదినారాయణగారి అధ్యక్షతన జరిగింది. సుమారు 200 మంది ప్రధానోపాధ్యాయులు దానిలో పాల్గొన్నారు. విపులమైన చర్చలు జరిగిన తర్వాత 'హెడ్మాష్టర్లకు కూడా కాలేజీ లెక్చరర్లకు ఇచ్చినట్లు 700-1600 స్కేలు 1974 ఏప్రిల్ నుండి అమలుపరచాలని, హెడ్మాష్టర్లను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా పరిగణించాలని, ప్రభుత్వం అంగీకరించకపోతే శాంతియుత ఆందోళనా కార్యక్రమం చేపట్టాలని ప్రత్యక్ష చర్యకు సిద్ధంగావాలని తీర్మానాలు చేశారు. తగు ఆందోళనా కార్యక్రమం చేపట్టటానికి కార్యాచరణ కమిటీని ఎన్నుకొన్నారు. యు.టి యఫ్. ప్రధాన సంఘాధ్యక్షులు శ్రీ కె నారాయణరావు ఆ సమావేశానికి హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించి, ప్రధానోపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను బలపరిచారు.

**రేపల్లె సమితిశాఖ:** 16-10-77 నూతన కార్యవర్గానికి శ్రీ మైనేని పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ యన్.వి. బసవయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ యం. పార్వతీశం, సి. హెచ్. యోహాన్, బి. రాజగోపాలరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి హెచ్. గోపాలరాజు, కార్యదర్శులుగా సర్వశ్రీ పి. జేసుపాదం, వై. వెంకటేశ్వరరావు, కె. కిష్టయ్య మరి 13 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

(ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక యింక్రిమెంట్లు)

GOVERNMENT OF ANDHRA PRADESH

Abstract

FAMILY PLANNING PROGRAMME— Adopt on of incentives – Extension of the orders to teaching and non-Government employees working in Aided Educational Institutions Orders-Issued.

EDUCATION (H) DEPARTMENT

G. O. Ms. No. 1074 Dated 16—11—1977

Read the following:

G. O. Ms No. 943 Medical & Health Department dt. 27—9—1976.

2. From the Director of School Education Letter No. 712-G4/77 dt. 8—2—77.

3. From the Secretary, Zilla Parishad Ongole letter Rc. No. D4/13204/76 dt. 18—2—77.

ORDER :

In the G. O. read above, orders were issued adopting incentives to the State Government employees as well as to tht general public to gear up the Family Planning Programme in the State. The question of adopting similar incentives to the teaching and non-Government employees working in Aided Educational Institutions in the State has been examined and the Government issue the following orders :

Teaching and non-teaching staff in Aided Educational Institutions :

INCENTIVES : Teaching and non-teaching staff in Aided Educational Institutions having 2 or less living children, who themselves or whose spouses undergo sterilisation operation will be given two advance increments from the date of sterilisation. Those having three or more living children, who themselves or their spouses under-go sterilisation operation will be given one advance increment, from the date of sterilisation.

3. Increments as envisaged under the above incentives, will be granted on production of a certificate from the Medical Officer not below the rank of Civil Assistant Surgeon.

4 If the certificate is subsequently proved false, the Medical Officer and the employee concerned will be severely dealt with.

(i) The increments sanctioned in para 1 above will not have any effect on one's normal increment as they are a sort of incentive;

(ii) In case, where the employee has reached the maximum of the scale, he/she will be given the increment or increments over and above the maximum and it will be treated as personal pay to be reckoned as basic pay for purposes of pension etc.

(iii) The advance increment or increments will be allowed from the date of sterilisation only, but it would not affect the date of normal increment.

5. All the Drawing Officers are requested to follow the above instructions while sanctioning the advance increment or increments to the concerned staff members and make necessary entries in the service registers of the employees. They are requested to bring the contents of this G. O., to all the concerned.

6. The above orders will take effect from the date of issue only.

7. The expenditure to be incurred towards grant of incentives detailed in para 2 above shall be met from the grant-in-aid being released by Government towards salaries of the teaching staff.

8. This order issues with the concurrence of Finance & Planning Department vide U. O. No. 4015/2327/Exp-edn/77-1 dt. 15—11—77.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

D. M. De. R EBELLO,
Joint Secretary to Government.

---

(పే రివిజన్ కమీషనరు నియామకం)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Pay Revision Commissioner–Appointment of Sri A. Krishnaswamy, I A S as Pay Revision Commissioner-Terms of reference-Orders-Issued.

General Administration (Special A) Department.

G. O. Ms. No. 745, Dated 3—11—1977.

ORDER :

In May, 1974 the Government had appointed a Pay Revision Commissioner to advise on a new D. A.—merged Pay structure taking into account the D. A. prior to 1—1—1974 as also examine any anomalies arising out of earlier pay revisions. The Pay Revision Commisioner submitted his report towards the end of April 1975, the recommendations of which in regard to pay scales were accepted in to by the Government and orders were issued in July 1975 revising the scales of pay from 1—1—1974. However, subsequent to the introduction of these D. A. merged pay scales, The Government have on several representations from various categories of employees in regard to the recommendations of the Pay Revision Commissioner stating either that certain anomalies had not been fully taken into account by the Pay Revision Commissioner or the recommendations had themselves created further anomalies, particularly in regard to inter so relationship of the

scales of pay of different categories. The work-charged establishments have also been representing about their scales of pay.

2. Taking into account these various considerations, the Government are of the view that there is need to review the existing pay structure and have therefore decided to appoint a pay Revision of the present structure of pay and allowances of the employees of the State Government, Local Bodies, Aided Institutions and workcharged establishments, Government accordingly hereby appoint Sri A. Krishnaswamy, IAS, as Pay Revision Commissioner, He shall discharge the function of the Pay Revision Commissioner in addition to his duties as Chief Secretary to Commissioner in addition to his duties as Chief Secretary to Government till the date of his retirement and thereafter shall continue as full-time Pay Revision Commissioner Orders governing the terms and conditions of his appointment as full-time Pay Revision Commissioner consequent on his retirement will be issued separately.

3. The terms of reference of the Pay Revision Commissioner will be as follows:

i) To review the present structure of the different scales of pay D. A. and other compensatory allowances of all categories of employees of the State Govrrnment, Local Bodies and Aided Institutions and workcharged establishments, and in particular the feasibillity of further merger of the percentage D. A. sanctioned from 1-1-74 with pay and make suitable recommedations in this regard.

The Commissioner shall however not deal with the teaching and other staff in the Universities, Government Colleges and Government Aided private Colleges, who have been given the benifit of the 1976 revised scales of pay on the basis of the recommendations of the 3-man Committee.

ii) To examine any anomalies arsing out of the earlier pay revisions including the pay revision of 1974 and make suitable recommendations for removing such anomalies;

iii) To recommend a suitable method for fitting personnel into the new scales from the corresponding old scales;

iv) To review the need for and the rates of the existing special pays and make suitable recommendations in this regard;

v) To give his recommendations on any other matter referred to him by the State Government during his tenure of office.

4. In making his recommendations, the pay Revision Commissioner will take into account the economic conditions in the State, the financial implications of his recommendations and the impact there of on the resources available for the plan and other essential non-plan expenditure.

5. The Pay Revision Commissioner will lay down his own procedures for receving representations, examining of witnesses and calling for information. The Department of Secretariat and Heads of Departments shall furnish all necessary information as and when required by the Pay Revision Commissioner and shall extend such co-operation and assistance as may be required by him.

6. The Pay Revision Commissioner will ordinarily sit at Hyderabad but may tour within the state as well as-outside the State to the extent necessary

7. The Government request the Pay Revisio Commissioner to make his recommendations with in one year of his taking charge.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

S. R. RAMA MURTHY,
Ex-Officio Secretary to Government.

---

(ఉద్యోగులకు తుపాను అడ్వాన్సు)

Copy of Radio Message No: 97456/A/979/A&L/7ˮ Dt. 23-11-77 from Secretary Finance and Planning Department Hyderabad Addressed to the Collector & Dist. Treasury Officers, Guntur, Krishna & Prakasam.

---

Government have authorised a special advance of one month's pay to Non-Gazetted Government Employees and similar employees of Local bodies in the Cyclone Affected Areas of Krishna Guntur & Prakasam Districts subject to th same rules and conditions as F. A. recovery have also authorised premature repayment of compulsory deposit of employees. Affected by cyclone in these three districts Orders Issued seperately.

---

(తుపానుబాధిత ఉపాధ్యాయులకు సి.డి మొత్తం చెల్లింపు గురించి)

GOVERNMENT OF ANDHRA PRADESH
FINANCE & PIG (PIN WING ACCOUNTS-II) DEPARTMENT
Memorandum No 89076A/199/Accts II/771, dated 23—11—1977.

---

Sub: Additional Emoluments (Compulsory deposit) Act, 1974 Delegation of Authority to Sanction permature repayment on grounds of extreme hardship.

Ref: Govt. Memo No. 58858/112/Accts.II/77 dt. 13—7—1977.

---

Through the Government memorandum cited the orders of the Government of India have been communicated delegating powers to the Heads of Departments to sanction premature repayment on grounds of extreme hardship under the first proviso to sanction 9 (1) of the Additional Emoluments (Compulsory Deposit) Act, 1974 vide Ministry of Finance Office Memorandum No. F.1 (6) CD/77(IV dated 1—7—1977.

2. It has been represented that employees in the

cyclone affected areas of Guntur, Krishna and Prakasom Districts have been put to extreme hardship as a result of the cyclone. It is hereby clarified that in all such cases in these three districts, premature repayment of deposits on grounds of extreme hardship may be sanctioned forthwith.

Sd. B.P.R. VITHAL,
Secretary to Government.

---

(1975 తరువాత పోస్టులకు నల్గొండజిల్లాకు గ్రాంట్సు రిలీజు)

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION, ANDHRA PRADESH - HYDERABAD

Re. No 5989/B1-3/74. Date 23—9- 1977

COPY OF :

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT:

ELE. EDN : Certain primary and Upper Primary Schools in Nalgonda District not admitted to grant-in aid of 1976-1977-Released orders issued.

EDUCATION (I) DEPARTMENT :

G. O. Rr. No 1498 Dt. 21—9—1977.

(1) G. D. Rt No. 417, Edn. Dt. 29—3—1975.
(2) From the Director of School Education, Lr. Rc. No. 5989/B†-3/74, Dt. 17-3-77
(3) Govt. Memo No 619-11/77.†, Edn. Dt. 22—4—1977.
(4) From the Director of School Education Lr. Rc. No. 5989/B1-3/74, Dt. 8—8—1977.

ORDER :

In the circumstances reported by the Director of School Education in his letter 2nd cited and 4th read above Government as a special case permit the Director of School Education to release grants for the year 1976-77 in respect of the posts as detailed in the ANNEXURE TO THIS ORDERS

2. The Director of School Education is requested to investigate in to the grave irregulority committed by the District Educatioual Officer, Nalgonda and take necessary action as directed in Government Memorandum 3 cited.

3. The Director of School Education is also requested to take necessary steps for including the provision to meet the Expenditure in the Revised estimates of 1977-78 to the extent of number of posts admitted to grant in-aid by the Government.

4. This order issued with the concurance of Finance and Planning EE) Department vide their U. O No. 2757/2073/EE/77-1, dated 20—9—'77.

(By order and in the name of the Governor of Andhra Pradesh)
D. M do. REBELLO,
Jt. Secretary to Government,

Copy : communicated for immediate necessary action. Sd. B. KONDAREDDY,
For Director of of School Education,

To
The istrict Educational Officer, Nalgonda.
Copy to A5 section with a request to take furtl action on para of the G. O. cited at the appr riate time.
Copy C1 section of this office for information

Sc. 3/mdt/23-9-
Forwarded by order
Superintende

---

(వరంగలుజిల్లాయిందలి కొన్నిఎయిడెడ్‌స్కూళ్ళకు గ్రాంటు రి

GOVERNMENT OF ANDHRA PRADESI

ABSTRACT

ELEMENTARY EDUCATION- Certain Prim and Upper Primary Schools in Warangal Dist not admitted to grant-in-aid for 1976-77-Relea Orders-Issued.

EDUCATION (I) DEPARTMENT

G. O. Rt. No. 1655. Dtted 3—11—1

Read the followi

(1) From the Director of School Educat Lr. Rc. No. 1551/B1-2/69, dated 28-3-19
(2) Government Memo No. 1127-11/69-23, I Dt. 15—4—1977.
(3) From the Director of School Educati Lr. Rc. No. 1557/B1-3/69 dated 8-3-19 and 4-10-1977.

ORDER :

In the circumstances reported by the Direc of School Education in his letters 1st and read above, Government as a special case per the Director of School Education to release gra for the year 1976-77 in respect of the posts detailed in the annexure to this order.

2. The Director of School Education is reque to investigate into the irregularity committe the District Educational Officer, Warangal take necessary action as directed in Governn Memorandum 2nd cited.

3. The expenditure shall be debited to " Education—A Primary Education M. H. Assistance to Non-Government Primary Scho S. H. (01) teaching grants-090 Grant-in-aid."

4. This order issues with the concurrence Finance and Planning (EE) Department vide t G. O. No. 2960/2225/EE/77-1, dated 22-10-197

(By order and in the name of the Governo Andhra Pradesh),
C SRINIVASA SASTRY,
Secretary to Government.

To
The Director of School Education, A. P. Hyd.
The Accountant General, A. P. Hyd.
Copy to the Finance and Planning (FE) Dep
Copy to S. F./

Clean copy to file.
FORWARDED BY ORDER
Sd. Section Officer.

(పెన్షనుకు అసాధారణ సెలవు గురించి)

## GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

Expeditious disposal of pension cases-Automatic condonation of interruptions and ceiling on limit of extra-ordinary leave – Orders – Issued.

Finance & Planning (Fin-Wing-Pension-1) Dept.
G. O. Ms. No. 347 dt. 7—8—1976.

Read the following :

1. G.O. Ms. No. 312, Finance & Planning (Fin-Wing-Pen-1) Department' dt. 19—11—1974

ORDER :

Orders were issued in the G O. Read above egarding counting of extra-ordinary leave and condonation of interruptions between two or more pells of service for purpose of pension.

. Doubts have been expressed by some of the Departments about the application of automatic condonation of interruptions and extraordinary leave and clarifications sought for on the above.

. Government after careful consideration hereby clarified that.

(i) **Interruptions between two or more spells of service between non-Government service (as service under Municipalities, District Boards etc.,)** and Government service or between two spells of non-Government Service shall be treated as automatically condoned without any formal orders of the sanctioning authority without reservations regards period of interruption excluding however the periods of interruption themselves i. e., the conditions (1), (2) and laid down in note 3 below Art. 422. C. S. and conditions (1), (2) and (3) laid down in Note (3) below rule 271 H. C. Rs. need not be fulfilled for automatic condition of interruptions.

(ii) Extraordinary leave granted on grounds other than those mentioned in Art 408&414 C. S. Rs. and rule 265, H. C. will count as qualifing service up to a maximum extent of 36 months in the entire service but in the case of Government servants taking employment elsewhere extraordinary leave will count for qualifying service subject to payment of pension contribution and leave contribution.

The orders referred to in the G. O. first read bove and the clarification now issued will not pply to interruptions between Military and civil rvice which are Governed by seperate set of les contained in Art. 357-C of pension Code.

' Clarificatio now issued in the G. O. will be emed to have come into force from 19-11-1974.

y order and in the name of the governor of A.P)

R. RAJAMANI,
Joint Secretary to Government.

---

(తుపాను ప్రాంతమంతటికి సి. డి. చెల్లింపు)

## GOVERNMENT OF ANDHRA PRADESH
NANCE & PLG. (Fin-Wing. Accounts II)Dept.
Memorandum No 99368/A/203/Accts. II/77.1
Dt 1—12—1977.

f: i) Govt. Memo No. 58858/112/Accts. II/77-1 dt 13-7-1977.

ii) Govt. Memo No. 88076-A/199/Accts. II/77.1 Dt. 23-11-1977.

In the representation 3rd cited the Andhra Pradesh Non-Gazetted Officers' Association, Hyderabad has pointed out that the entire costal belt ie., from Nellore to Srikakulam including Khammam District is affected due to recent cyclone and floods and has requested for extention of the orders issued in the Memo 2nd cited to employees working in the Districts of Nellore, Khammam, West Godavari, East Godavari visakhapatnam and Srikakulam and to authorise the concerned D. D. Os to sanction the refund and draw and disburse amount to all the employees under their control.

The representation has been considered and the Government hereby extend the orders in the Memo 2nd cited to the Government Employees working in the Districts of Nellore, Khammam, West Godavari, East Godavari, Visakhapatnam and Srikakulam and authorisethe Gazetted D. D. Os to sanction the refunds and draw and disburse the amounts deposited under Addl. emoluments (compulsory Deposits) Act, 1974 to all the employees under their control in the Districts mentioned above on obtaining applications. Where the D. D. O is a Non-Gazetted Officer, sanction should be obtained from a Gazetted Officer in the office. The District Treasury Officers concerned should furnish a consolidated report of the payments made to the Finance and Plg (Fin. Wing) Dept. through Director of Treasuries & Accounts, Hyderabad.

Ratification of Government of India is being obtained separately. In the meanwhile the District Treasury Officers should submit the claims made by the D. D. Os.

S. MALLESWARA RAO,
Dy. Secy., to Government.

---

(ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కూడా ఒకనెల అడ్వాన్సు)

## GOVERNMENT OF ANDHRA PRADESH
Education (E) Department

Memo No. 5133-H1/77.2. Dated 2-12-1977

Sub: Loans and Advances-Teaching and non-teaching staff of Aided Schools and Colleges-Special Advance of one month pay to the employees effected by cyclone in the Districts of Krishna, Guntur and Prakasam-Orders-issued.

Ref: 1. G. Ms. No. 405, Fin & Plg. (A&L) Department, dt. 23-11-1977

2. From Sri K. Koteswara Rao, M L.C. letter dated 28-11-1977

Government hereby extend the facility of Special advance of one month's pay ordered in the G. O. read above to the teaching and non-teaching staff of Aided Schools and Colleges which are affected by the recent cyclone and which are located in the three Districts of Krishna, Guntur and Prakasam.

2. The amount of advance, now given shall be reimbursed from the grant in aid to be released to the Institutions for the year 1978-79.

3. This issues with the concurrence of Finance and Planning Department – Vide U. O. No. 4231-2488/Exp. Edn./77-1, Dated 30-11-77

C. SRINIVASA SASTRY,
Secretary to Government.

# ఉబ్బసపు వ్యాధికి ఉత్తమ చికిత్స




## డా॥ సుంకు బలరామ్, L.A.M & S.

(మదనపల్లె డాక్టర)

### గౌతమి ప్రజా వైద్యశాల

సుంకుభవన్, డాక్టరు జయసూర్య మార్గము,

రామకోటి, హైద్రాబాదు. ఫోన్: 53737


అనేకమంది ప్రముఖులు, వ్యాధిగ్రస్తుల కోరికపై

### మా సరికొత్త క్యాంపు

ప్రతినెల 4వ తేదీ ఖమ్మం: ఉదయం 9 గం॥నుండి 12 గం॥వరకు   స్థలం : మయూరా లాడ్జి

### ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలో డాక్టరుగారి క్యాంపులు

1వ తేదీ గుంటూరు: ఉదయం 8 గం॥నుండి మ॥ 2 గం॥వరకు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో

1వ తేదీ విజయవాడ: సాయంత్రం 6 గం॥నుండి రా॥ 9 గం॥ వరకు

శ్రీ బృందావన్ లాడ్జిలో కాంగ్రెస్ ఆఫీస్‌రోడ్

2వ తేదీ గుడివాడ: ఉదయం 8 గం॥నుండి 12 గం॥వరకు జిల్లా పరిషత్ బంగళా

2వ తేదీ రాజమండ్రి: సాయంత్రం 6 గం॥నుండి రా॥ 9 గం॥వరకు హోటల్ అప్సరా

3వ తేదీ విశాఖపట్నం: ఉదయం 10 గం॥నుండి మ॥ 2 గం॥వరకు

హోటల్ మనోరమా (డాబా గార్డెన్స్-4)

| | |
|---|---|
| 10వ తేదీ | ఒంగోలు: ఉదయం 10 గం॥నుండి 12 గం॥వరకు |
| మరియు | గౌతమీ ప్రజా వైద్యశాల (పొట్టిశ్రీరాములు విగ్రహంవద్ద) |
| | నర్సరావుపేట: మ॥ 3 గం॥నుండి 6 గం॥వరకు శ్రీనివాసా లాడ్జి |
| 25వ తేదీ | చిలకలూరిపేట: రా॥ 7 గం॥నుండి 9 గం॥వరకు గంగాభవన్ లాడ్జి |

14వ తేదీ అనంతపురం: ఉదయం 10 గం॥నుండి 2 గం॥వరకు

15వ తేదీ పలమనేరు: మ॥ 3 గం॥నుండి 5 గం॥వరకు ఆర్. అండ్ బి. బంగళా

మనవి :- ఆస్త్మా వ్యాధి చాలా మొండివ్యాధి. దీని నిర్మూలనకు యింతవరకు ఏవైద్య
కూడా మందు కనుగొనబడలేదు. కొన్ని వైద్యపద్దతుల వలన తాత్కాలికముగా తగ్గి, తిరిగి
చున్నది. దీనిని పూర్తిగా నిర్మూలించగలమని యింతవరకు ఏవైద్య పద్ధతి చెప్పలేదు.
ముగా చెప్పిన అది కేవలము అసత్యము. మేము కొన్ని వైద్యపద్ధతుల కలయికతో
రోగి శరీరములోని రక్తములో మార్పు తెచ్చి వ్యాధినిరోధక శక్తిని కలిగించి మంచి
ఈ అవుషధమును జాగ్రత్తగా మీ శరీరతత్వమునుబట్టి వాడిన యెడల 'చాల గొప
సుమారు కొద్దిరోజులు మందును విడవకుండా వాడిన కనీసము కొన్ని సంవత్సరమ
పొందుచున్నారు. అవుషధము పుచ్చుకొన్న 24 గంటలలోనే మంచి ఫలితముని
చేయుచున్నది. ఈ అవుషధమును పెద్ద పెద్ద అల్లోపతి డాక్టర్లు కూడా వాడి
మనదేశంలోని వివిధ రాష్ట్రముల నుండియే కాకుండా మలేషియానుండి
వచ్చుచున్నారు.

BELIEVE IT OR NOT

*A True Guide & Service to your Children*

# TAGORE CONVENT SCHOOL

**GANDHINAGAR, KAKINADA**

(NURSERY Ist CLASS TO 10th CLASS)

*(Recognised by the govt)*




TRUE EDUCATION

TRUE DISCIPLINE

TRUE RESULTS

TRUE TEACHER

TRUE HONESTY

TRUE AFFECTION

TRUE LIFE

TRUE SCHOOL

TRUE HUMANITY

*MAKE YOUR CHILD A TRUE CITIZEN OF OUR COUNTRY*

**TAGORE EDUCATIONAL SOCIETY** (REGD)

ESTD. 1960 Ho. MYSORE Bo. KAKINADA-A. P.

...Y YEAR TAGORE CONVENT IS SPENDING MORE ...THOUSAND ON POOR STUDENTS SCHOLARSHIPS

...S BEST AND MOST DISCIPLIINED SCHOOL

30

...behalf of A. P. United Teachers Federation From U. T. F. o...
...Printed by him at Prajasakti Press, Vijayawada-2